


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com




visit us @ http://epaper.suryaa.com

మంగళవారం | 23 ఏప్రిల్ 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 178

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


ఆనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, చైత్ర మాసం శుద్ధ పౌర్ణమి తె.4.25, చిత్ర రా.9.55 వ్యర్థం ఉ.6.08 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు, దుర్ముహూర్తం ఉ.8.16 నుంచి 9.06 వరకు తిరిగి రా.10.49 నుంచి 11.35 వరకు






## కాంగ్రెస్ పార్టీది
# మావో రాజకీయాలు

● కాంగ్రెస్‌పై మరోసారి విరుచుకు పడ్డ ప్రధాని మోడీ
● అలీఘర్‌లో సభలో కాంగ్రెస్, ఇండియా కూటమిపై విసుర్లు
● ముస్లింలతో కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయాలు
● గతంలో బాంబు పేలుళ్లు సాధారణమైపోయేవి

లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ దూకుడు పెంచారు. రాజస్థాన్ ప్రచారంలో ఆదివారం(ఏప్రిల్ 21) చేసిన వ్యాఖ్యలపై ఒక పక్క దుమారం కొనసాగుతుండగానే ఉత్తరప్రదేశ్‌లోని అలీఘర్‌లో సోమవారం మోదీ మళ్లీ అదే తరహాలో ప్రసంగించి కాంగ్రెస్, ఇండియా కూటమిపై విరుచుకుపడ్డారు.కాంగ్రెస్ మావోయిస్టుల తరహాలో ఆలోచిస్తోందని మండిపడ్డారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే ప్రజల సంపదనంతా లాక్కుంటారని మోదీ హెచ్చరించారు. ప్రజల సంపద లాక్కునే విషయాన్ని కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలోనే పెట్టిందని చెప్పారు.



6 లో

## లోక్‌సభ ఎన్నికలలో
# బిజేపి బోణీ

● సూరత్ సీటు బీజేపీ అభ్యర్థి ఏకగ్రీవం ● కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్ తిరస్కరణ ● నామినేషన్లు ఉపసంహరించుకున్న స్వతంత్ర అభ్యర్థులు ● ముఖేష్ దలాల్‌ను విజేతగా ప్రకటించిన ఎన్నికల అధికారులు

ఎన్నికల ముందే బీజేపీ తొలి లోక్ సభ సీటు గెలుచుకొని సంచలనం సృష్టించింది.. ఇప్పటికే అరుణాచల్ ప్రదేశ్‌లోని ఐదు అసెంబ్లీ స్థానాలను ఏకగ్రీవంగా కైవసం చేసుకున్న కాషాయ పార్టీ.. తాజాగా.. లోక్ సభ ఎన్నికలు ముంగట ఒక స్థానాన్ని ఏకగ్రీవంగా గెలుచుకొని బోణి కొట్టింది. లోక్ సభ ఎన్నికల ఫలితాలకు ముందే.. సూరత్ లోక్‌సభ స్థానం చరిత్ర సృష్టించింది..




6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## కూటమి ప్రభుత్వంతోనే
# రాష్ట్రానికి భవిష్యత్తు

● జగన్ అంటే అహంకారం విధ్వంసం, దోపిడీ ● మెగాస్టార్ చిరంజీవిని విమర్శించే స్థాయి బ్రోకర్ సజ్జలకు లేదు ● జగన్ లాంటి బందిపోటును తరికొట్టేందుకు జనం ఏకమవ్వాలి? ● వ్యక్తిగత విమర్శలు చేస్తూ నీచానికి పాల్పడున్నారు ● జగ్గంపేట ప్రజాగళం సభలో టీడీపీ అధినేత



2 లో

### పులివెందులలో జగన్ తరపున
## సెట్ నామినేషన్ దాఖలు



2 లో

● జగన్ తరపున నామినేషన్ వేసిన పులివెందుల మున్సిపల్ వైస్ చైర్మన్ ● ఈ నెల 25న జగన్ స్వయంగా మరో సెట్ నామినేషన్ వేస్తారన్న మనోహర్ రెడ్డి
● అనంతరం బహిరంగ సభకు హాజరవుతారని వివరణ

## కేసీఆర్, మోడీ
# దొందూ దొందే

● కాంగ్రెస్ సర్కార్‌పై విషం చిమ్ముతారా ● రుణమాఫీని నిర్దిష్ట గడువులోగా పక్కాగా అమలు చేస్తాం ● నిజామాబాద్ అభివృద్ధే లక్ష్యం ● కుప్టి ప్రాజెక్టును పూర్తి చేసి ఆదిలాబాద్‌ను సస్యశ్యామలం చేస్తాం ● జన జాతర సభలో సీఎం రేవంత్ రెడ్డి

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టాలని మోదీ, కేసీఆర్ విషం కక్కుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీల్లో ఇప్పటికే 5 అమలు చేశామని తెలిపారు.



6 లో

## అంతా ఇంతే!




బయటకు రాకుంటే కారుకు కలిసొస్తుందేమో

## దేశంలో ఎవరికీ లేని బ్రాండ్ ఇమేజ్
# ఏపీకి సొంతం

● పెట్టుబడుల రాబడిపై ఇప్పటికే సిఐఐ ప్రతినిధులతో చర్చిస్తున్నాం
● ప్రభుత్వాలు మారినపుడల్లా పాలసీలు మారకుండా చట్టం తెస్తాం
● పరిశ్రమల ఏర్పాటుతో స్థానికంగానే యువతకు ఉద్యోగాలు
● మంగళగిరి ఎన్నికల ప్రచారంలో యువనేత నారా లోకేష్



3 లో

దేశంలో మరెవరికీ లేని చంద్రబాబు బ్రాండ్ ఇమేజ్ ఎపికి మాత్రమే సొంతం, రాబోయే ఎన్నికల్లో కూటమి ఘనవిజయం సాధించాక బాబు ఇమేజ్ తో రాష్ట్రానికి పరిశ్రమలు వెల్లువలా తరలివస్తాయని టిడిపి యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి నియోజకవర్గం కాజ గ్రామంలో ఎఆర్ హోమ్స్ అపార్ట్ మెంట్ వాసులతో యువనేత సమావేశమయ్యారు.

## తెలంగాణలో బిజేపీ
# క్లీన్ స్వీప్



6 లో

● హైదరాబాద్ సహా మెజార్టీ స్థానాల్లో పాగా వేస్తాం
● మోడీ పాలనలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు
● కేరళలో సీపీఐతో కాంగ్రెస్ పార్టీ కుస్తీ.. ఢిల్లీలో దోస్తీ
● కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ విమర్శలు

## ఏపీలో అంతా
# మాఫియా మయమే

● హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తున్న సీఎం జగన్
● సొంత బాబాయినే హత్య చేసిన వారికి వైసిపి టిక్కెట్లు
● చక్కెర నుంచి పెట్రోల్ వరకు సామన్య ప్రజలపై బాదుడు
● ఏపీ పీసీసీ అధ్యక్షురాలు షర్మిల ఆరోపించారు

సిఎం జగన్ హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు షర్మిల ఆరోపించారు. అలాంటి వారు అధికారంలో ఉంటే రాష్ట్ర భవిష్యత్ ప్రమాదంలో పడుతుందన్నారు. సొంత బాబాయినే హత్య చేసిన వారిని జగన్.. తన పక్కనే పెట్టుకుంటున్నారని, పిలిచి మరీ టికెట్లు ఇస్తున్నారని విమర్శించారు. ఎక్కడ చూసినా మాఫియా మయమే అయ్యిందని విమర్శించారు.



2 లో



# సీఎం జగన్ తరఫున ఒక సెట్ నామినేషన్ దాఖలు చేసిన చిన్నాన్న వైఎస్ మనోహర్ రెడ్డి

● జగన్ తరఫున నామినేషన్ వేసిన పులివెందుల మున్సిపల్ వైస్ చైర్మన్ ● ఈ నెల 25న జగన్ స్వయంగా మరో సెట్ నామినేషన్ వేస్తారన్న మనోహర్ రెడ్డి ● అనంతరం బహిరంగ సభకు హాజరవుతారని వివరణ

ఏపీ సీఎం జగన్ తరఫున ఆయన సొంత నియోజకవర్గం పులివెందులలో ఇవాళ నామినేషన్ దాఖలైంది. సీఎం జగన్ తరఫున ఆయన చిన్నాన్న, పులివెందుల మున్సిపల్ వైస్ చైర్మన్ వైఎస్ మనోహర్ రెడ్డి ఒక సెట్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. అనంతరం వైఎస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, సీఎం జగన్ తరఫున ఇవాళ ఒక సెట్ నామినేషన్ పత్రాలు దాఖలు చేశామని, ఈ నెల 25న సీఎం జగన్ స్వయంగా వచ్చి మరో సెట్ నామినేషన్ వేస్తారని వివరించారు. 25వ తేదీ మధ్యాహ్నం తర్వాత ఆయన నామినేషన్ దాఖలు చేస్తారని, అనంతరం భారీ బహిరంగ సభ ఉంటుందని వెల్లడించారు.

సీఎం జగన్ ప్రస్తుతం మేమంతా సిద్ధం బస్సు యాత్ర కొనసాగిస్తున్నారు. తొలివిడత బస్సు యాత్ర ముగిసిన అనంతరం నేరుగా పులివెందుల చేరుకుంటారు. ఏపీలో ఈ నెల 25 వరకు నామినేషన్ల దాఖలుకు అవకాశం ఉంటుంది.

# కూటమి ప్రభుత్వంతోనే

# రాష్ట్రానికి భవిష్యత్తు

● జగన్ అంటే అహంకారం..విధ్వంసం..దోపిడీ ● మెగాస్టార్ చిరంజీవిని విమర్శించే స్థాయి బ్రోకర్ సజ్జలకు లేదు ● విధ్వంసం, దోపిడీనే తన జీవితాశయంగా జగన్ పెట్టుకున్నారు ● జగన్ లాంటి బందిపోటును తరికొట్టేందుకు జనం ఏకమవ్వాలి? ● వ్యక్తిగత విమర్శలు చేస్తూ నీచానికి పాల్పడున్నారు ● సాగు నీటి ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం ● రాష్ట్రంలో అరాచకాలను నిరసిస్తూ లక్ష్మీ అనే మహిళ ఢిల్లీలో బొటనవేలు నరుక్కుంది ● జగ్గంపేట ప్రజాగళం సభలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు



జగ్గంపేట నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రానికి భవిష్యత్తు అని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సోమవారం జగ్గంపేట ప్రజాగళం సభలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. ఆడబిడ్డలు యుద్ధానికి సిద్ధమా? 4,500 టీ టైం పాయింట్లతో 20వేల ఉద్యోగాలు కల్పించిన అభ్యర్థి ఉదయ్ శ్రీనివాస్. 40 ఏళ్లుగా మిమ్మల్ని కాపలాకాసి ఆధరించిన నాయకుడు నెహ్రూ. జగ్గం పేట ప్రజల ఉత్సాహంతో ఉన్నారు. ఎండను సైతం లెక్కచేయకుండా ప్రజలు సభలకు వస్తున్నారు. 41 సభలు పూర్తి చేసి నేడు ఇక్కడికి వచ్చాను. ఎన్నికలు నామమాత్రమే గెలవబోయేది కూటమి అభ్యర్థులే. ప్రజల్లో మార్పు చాలా స్పష్టంగా కనపడుతుంది. మార్పు వేవ్ గా మారి వైసీపీ కొట్టుకొని పోవడం ఖాయం. గుంటూరుకు చెందిన కోపూరి లక్ష్మి అనే మహిళ రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాన్ని పీఎం, రాష్ట్రపతి, ప్రధాన న్యాయమూర్తులకు తెలియజేయడానికి ఢిల్లీలో నిరసన తెలియజేసింది. గంజాయిని చిన్న పిల్లలతో అమ్మించి నేరాలకు పాల్పడేలా చేస్తున్నారు. భూ కబ్జాలతో దోచుకున్నారని ఎంత మందిని చెప్పినా పట్టించుకోక పోవడంతో ఢిల్లీకి వెళ్లి బొటన వేలు కోసుకుంది. అదే విధంగా రాక్షసులతో ఆమె ఎంత ఇబ్బంది పడ్డారో. రేవు మళ్లీ ఇలాంటి ప్రభుత్వం వస్తే ఏం జరుగుతుందో ప్రజలు ఆలోచించుకోవాలని చంద్రబాబు నాయుడు అన్నారు.

**మెగాస్టార్ చిరంజీవిని విమర్శించే స్థాయి బ్రోకర్ స్టార్ సజ్జలకు లేదు**

జగన్ రెడ్డి ఏనాడైనా సేవాభావంతో పని చేశారా? ఒక అహంకారం, విధ్వంసం, దోపిడీ విధానాలే జీవిత ఆశయంగా పని చేశారు. దేవుడి కంటే గొప్పవాడు అనే విధంగా జగన్ ఉన్నారు. ప్రజలు భానిసలు అనుకుంటున్నారు. అసలే కోతి కల్లి తాగి ముళ్లు కొట్టిన విధంగా జగన్ ఉన్నారు. సొంత పార్టీ ఎమ్మెల్యేలను 5 ఏళ్లుగా కలవలేదు. అహంకారానికి తోడు ఉన్న సైకో జగన్. ఆయన చేతిలో రాయితో తల్లిని, చెల్లిని, మనల్ని కొట్టి ఆఖరికి తనకు తానే కొట్టుకునే పరిస్థితి. సినీ నటుడు చిరంజీవి ప్రజారాజ్యం పెట్టిన వ్యక్తి. ఆయనకు సమాజంలో ఎంతో గౌరవం ఉంది. కేంద్ర ప్రభుత్వం పద్మ విభూషణ్ అవార్డుతో సత్కరించారు. రాజమౌళి బాహుబలి సినిమా తీసి ప్రపంచానికి చాటిన వ్యక్తి. పక్కనే ప్రభాస్ కూడా ఉన్నారు. ఇలాంటి పెద్దలను ఇంటికి పిలిచి అవమానించిన నీచుడు జగన్. సాక్షి ఆఫీస్ లో గుమస్తాగా పని చేసిన వ్యక్తి బ్రోకర్ సజ్జల కూడా చిరంజీవిని విమర్శిస్తున్నారు.

**పవన్ కాలిగోటికి కూడా జగన్ సరిపోడు**

వైసీపీ నాయకులు అహంకారంతో కొట్టుకుంటున్నారు. వారి అహంకారాన్ని దించే ఆయుధం ప్రజల దగ్గర ఉంది. దళితుడిని చంపి డోర్ డెలివరి చేస్తున్నారు. సభ్యసమాజం తలదించుకునేలా పవన్ కళ్యాణ్ ని బూతులు తిట్టారు. చివరికి ఆయన తట్టుకోలేక నా పెళ్లాలా గురించి మాట్లాడతావా.. నువ్వు కూడా వచ్చి నాతో కావురం చేయమని జగన్ కి బుద్ధి చెప్పారు. మేమెప్పుడైనా మీ భార్య విషయం మాట్లాడామా? మీ కుటుంబ సభ్యుల గురించి మాట్లాడామా? కాని మీరు మాత్రం అసెంబ్లీలో మా కుటుంబ సభ్యులపై మాట్లాడతారా? పవన్ కళ్యాణ్ ఎక్కడ? సైకో జగన్ ఎక్కడ? పవన్ కళ్యాణ్ కి రాజకీయాలు అవసరం లేదు. ఆయన పవర్ స్టార్ ఏ సినిమాలో నటించినా డబ్బులు వస్తాయి. అలాంటి వ్యక్తి కాలి గోటికి కూడా సరిపోడు జగన్.



**మద్యం షాపుల్లో ఆన్ లైన్ పేమెంట్ ఎందుకు లేదు?**

జగన్ చేతిలో నేను బాధితుడునే. 40 ఏళ్లుగా నేనెంటే చాలా మంది భయపడతారు. కాని జగన్ సైకో కాబట్టి భయపడలేదు. రఘురామకృష్ణం రాజును పోలీసులతో దాడి చేయించారు. రాష్ట్రంలో ఏ వ్యవస్థ పని చేయడం లేదు. వ్యవసాయం, విద్య, ఆరోగ్యం ఏ వ్యవస్థ పని చేయడం లేదు. పోలవరం, అమరావతిని నాశనం చేశారు. న్యాయమూర్తులను తిట్టే వాళ్లను, సిబిఐ కేసుల్లో ఉన్న వారిని పక్కన పెట్టుకొని ఊరేగుతున్న వ్యక్తి ప్రవర్తన గురించి ప్రజలు ఆలోచించుకోవాలి. రాష్ట్రాన్ని మొత్తం దోచేసుకున్నారు. పెరుగు, మీగడ మింగేసి ప్రజలకు నీళ్ల మజ్జిగ పంచుతున్నారు. నాశిరకం జే బ్రాండ్ తో ప్రజల ప్రాణాలు హరిస్తున్నారు. గతంలో రూ.60 క్వార్టర్ బాటిల్ ఇప్పుడు రూ.200 అంటే రూ.140 ప్రజల డబ్బులు జలగలా మింగేస్తున్నారు. ఏ బ్రాంది షాపుల్లో ఆన్ లైన్ పేమెంట్లు ఉన్నాయా? టీ కొట్లో, తోవుడు బండ్లకు సైతం ఆన్ లైన్ ఉంటే మద్యం షాపుల్లో మాత్రం ఎందుకు పెట్టలేదు.

**జగన్ లాంటి బందిపోటు దొంగను తరికొట్టేందుకు ఏకమవ్వాలి**

మద్యపాన నిషేదం చేసిన తరువాతే ఓట్లు అడుగుతానని హామీనిచ్చాడు చేశాడా? ప్రత్యేకహోదా వచ్చిందా? సీపీఎస్ రద్దు చేశాడా? కరెంట్ చార్జీలు తగ్గించాడా? 9 సార్లు విద్యుల్ చార్జీలు పెంచారు. టిడిపి హయాంలో ఏనాడు కరెంట్ చార్జీలు పెరగలేదు. జాబ్ క్యాలెండర్ పెట్టాడా? డీఎస్సీ ఇచ్చాడా? కూటమి వచ్చిన వెంటనే డిస్సీపై తొలి సంతకం పెడతాను. ఒక దొంగ, దోపిడీదారుడు మీ ఇంటి మీదకు వస్తే ఏం చేస్తారు? ఊరంతా ఒకటై దొంగను తరుముతారు. బందిపోటు దొంగ వచ్చి రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు అతని చేతుల నుంచి రాష్ట్రాన్ని కాపడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. బీజేపీ, టిడిపి, జనసేన పార్టీలు ప్రజలు గెలవటం కోసమే. మళ్లీ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో నడిపి నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతాను. అన్ని వర్గాలకు మ్యానిఫెస్టో ఇస్తాం. సూపర్ సిక్స్ లో ఆడబిడ్డలకు మహా శక్తి కింద నాలుగు కార్యక్రమాలు ఇస్తున్నారు. ఆడబిడ్డలకు ఒక్కొక్కరికి ఐదేళ్లల్లో రూ.90వేలు ఇస్తాం. తల్లికి వందనం కింద ఎంత మంది విద్యార్థులంటే అందరికి రూ.15వేలు ఇస్తాం. ఆంక్షలు లేకుండా పూర్తిగా ఇస్తాం. ఏడాదికి 3 గ్యాస్ సిలెండర్లు ఉచితంగా ఇస్తాం. ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తాం.

**సాగు నీటికి, వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం**

యువగళంతో రూ.3వేల నిరుద్యోగ భృతి, 5 ఏళ్లల్లో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాం. టిడిపి, జనసేన పార్టీలకు సంపద సృష్టించడం తెలుసు, దోపిడీ తెలిసిన పార్టీ వైసీపీ. అన్నదాతను ఆదుకుంటాం. రూ.20 వేలు ఏడాదికి ఇస్తాం. సాగు నీరుకు, వ్యవసాయానికి ప్రాధాన్యం ఇస్తాం. మొదటి తారీఖున వాలంటీర్లు కాకుండా సచివాలయం ఉద్యోగులతో ఇంటింటికి ఫించన్ ఇవ్వాలి. ఏప్రిల్ నుంచి ఇంటి దగ్గరే రూ.4వేలు ఫించన్ ఇస్తాం. రూ.200 నుంచి రూ.2000 ఫింఛన్ పెంచిన పార్టీ టిడిపి. జగన్ రెడ్డి ఇళ్ల పేరుతో గూడు కట్టారు. ప్రతి ఒక్క పేదవాడికి ఇంటిని అందిస్తాం.

**జాబు రావాలంటే కూటమి రావాలి**

పారిశ్రామిక వేత్తగా సత్తాను చాటిన వ్యక్తి. అనుభవం ఉన్న వ్యక్తి నెహ్రూ...పోరాట యోధుడు. మంచి వ్యక్తిని ఆదరించకపోతే ఉపయోగం లేదు. త్యాగల నాడు రావడానికి కారణం నెహ్రూ. పుష్కర, పురుషోత్తమ పట్నం ప్రాజెక్టులను తెచ్చింది నెహ్రూ. అన్ని ఎత్తిపోతల పథకాలకు మరమ్మత్తులు పూర్తి చేస్తాం. విద్యకు ప్రాధాన్యం ఇస్తాం. మెరుగైన ఆరోగ్యం కోసం వైద్య సేవలు అందిస్తాం. జాబు కావాలంటే కూటమి రావాలి, గంజాయి కావాలంటే వైసీపీ రావాలి. పరిశ్రమలు తెచ్చి ఉద్యోగాలు కల్పిస్తాం. మీ ఫోన్ లో క్యాలిక్యులేటర్ తీసుకొని మేము చెప్పిన పథకాలతో బాగుపడతారా? జగన్ మాయ మాటలతో బాగుపడతారో లెక్క వేసి చూసుకోండని చంద్రబాబు అన్నారు.

## మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నా



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : ముస్లిం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నానని సుజనా చౌదరి అన్నారు. ప్రచారంలో భాగంగా సోమవారం 53 వ డివిజన్ కొత్తపేట హనుమంతరాయ చేపల మార్కెట్ ను సుజనా సందర్శించారు. మార్కెట్ అసోసియేషన్ పెద్దలు సయ్యద్ సలీం అహ్మద్ సుజనాకు స్వాగతం పలికారు. చేపల మార్కెట్ లోని సమస్యలను పరిస్థితులను సుజనా అవగాహన చేసుకున్నారు. కూటమి అధికారంలోకి రాగానే హనుమంతరాయ మార్కెట్ అభివృద్ధి కోసం త్వరితగతిన నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ముస్లిం మైనారిటీ కార్పొరేషన్ ద్వారా బ్యాంకుల నుంచి రుణాలు ఇప్పించి యువతకు ఆర్థికంగా చేయూత అందిస్తామని తెలిపారు. వైసీపీ పాలనలో ముస్లిం మైనారిటీల సంక్షేమానికి ప్రత్యే కంగా ఎలాంటి పథకాలు అమలు చేయలేదన్నారు. ముస్లిం మైనారిటీలందరూ కూటమికి అండగా నిలబడి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్మెస్ బేగ్ 53వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు రావుల సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ ఉమ్మడి చంటి ఈగల సాంబ బీజేపీ,టీడీపీ, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరిశ్రమల కోసం మెరుగైన పాలసీ తీసుకువస్తాం!



దుగ్గిరాల నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఉద్యోగాలు, ఉపాధి కోసం ఇంకెన్నాళ్లు పక్క రాష్ట్రాలకు వెళ్లి బతుకుతాం, మన రాష్ట్రంలోనే పరిశ్రమలు ఏర్పాటుచేసి మనబిడ్డలకు స్థానికంగా పెద్ద ఎత్తున ఉద్యోగాలు, ఉపాధి కల్పిస్తామని నారా లోకేష్ పేర్కొన్నారు. దుగ్గిరాల మండలం మంచికలపూడిలోని కాంటినెంటల్ కాఫీ పరిశ్రమ ప్రతినిధులతో యువనేత మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. అనంతరం అక్కడి కార్మికులను ఉద్దేశించి లోకేష్ మాట్లాడుతూ... పరిశ్రమల ఏర్పాటు విషయంలో మెరుగైన పాలసీ తీసుకువస్తాం. ఒక్క పరిశ్రమ వస్తే అనుబంధంగా అనేక పరిశ్రమలు వస్తాయి. అనంతపురం జిల్లాకు కియా పరిశ్రమను తీసుకువస్తే.. దానికి అనుబంధంగా వందలాది పరిశ్రమలు వచ్చాయి. దీంతో పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించాయి. నేడు ఒక్క కియా పరిశ్రమ వల్లే అనంతపురం ప్రజల తలసరి ఆదాయం రూ.30వేలు పెరిగింది. పరిశ్రమల ఏర్పాటుకు కావాల్సిన ఎకో సిస్టమ్ ఏర్పాటుచేస్తాం. మంగళగిరిలో లక్ష మందికి ఉద్యోగాలు కల్పించాలన్నదే మా లక్ష్యం. అందుకు అనుగుణంగా పనిచేస్తాం. పరిశ్రమల ఏర్పాటు ద్వారానే పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయి. ఇందుకోసం రెడ్ కార్పెట్ వేసి ఆయా పరిశ్రమలను ఆహ్వానించాలి. దుగ్గిరాలకు కాంటినెంటల్ కాఫీ పరిశ్రమ వచ్చి 30 సంవత్సరాలు దాటింది. ఆ తర్వాత ఈ ప్రాంతానికి ఒక్క పరిశ్రమ రాలేదు. ఇప్పుడు మన పిల్లల భవిష్యత్ కోసం రాష్ట్రానికి పరిశ్రమలు రావాల్సిన అవసరం ఉంది. మంగళగిరి రూపురేఖలు మార్చడానికే నేను వచ్చా. జగన్ అమరావతి పనులు కొనసాగించి ఉంటే.. యువతకు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించి ఉండేవి. ఆనాడు హైదరాబాద్ లో చంద్రబాబునాయుడు హైటెక్ సిటీ నిర్మించినప్పుడు కంప్యూటర్లు అన్నం పెడతాయా అని హేళన చేశారు. నేడు 15 లక్షల మంది ఆ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు.

## ఏపీలో అంతా మాఫియా మయమే



సంతనూతలపాడు: సీఎం జగన్ హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు షర్మిల ఆరోపించారు. అలాంటి వారు అధికారంలో ఉంటే రాష్ట్ర భవిష్యత్ ప్రమాదంలో పడుతుందన్నారు. సొంత బాబాయినే హత్య చేసిన వారిని జగన్.. తన పక్కనే పెట్టుకుంటున్నారని, పిలిచి మరీ టికెట్లు ఇస్తున్నారని విమర్శించారు. ఎక్కడ చూసినా మాఫియా మయమే అయ్యిందని విమర్శించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా రావాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని, అప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. ప్రకాశం జిల్లా సంతనూతలపాడులో నిర్వహించిన ఎన్నికల ప్రచారసభలో షర్మిల మాట్లాడారు.

# పది ఫలితాల్లో బాలికలు టాప్

● ఈ ఏడాది రికార్డు స్థాయిలో 86.69 మంది ఉత్తీర్ణత ● పది పరీక్షలకు 6,16,615 మంది హాజరు ● బాలికలు 3,02,005, బాలురు 3,14,610 ● బాలికలు 89.17శాతం, బాలురు 84.32 శాతం ఉత్తీర్ణత ● నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన 2803 పాఠశాలలు ● 96.37% ఉత్తీర్ణతతో పార్వతీపురం మన్యం మొదటి స్థానం, 62.47% ఉత్తీర్ణతతో చివరి స్థానంలో కర్నూల్ జిల్లా ● 98.43% అత్యధిక ఉత్తీర్ణత శాతాన్ని సాధించిన ఏపీ రెసిడెన్షియల్ , ఏపీ బీసీ సంక్షేమ పాఠశాలలు




విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : పది ఫలితాల్లో మరోసారి బాలికలు టాప్ లో నిలిచారు. పదవ తరగతి పరీక్షా ఫలితాలను పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సురేష్ కుమార్ విజయవాడ లో సోమవారం విడుదల చేశారు. ఈ ఏడాది మార్చి 18 నుండి 30వ తేది వరకు నిర్వహించిన పది పరీక్షల్లో అత్యధికంగా 86.69 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. పది పరీక్షలకు 6,23,128 మంది నమోదు చేసుకోగా, 6,16,615(98.95 శాతం) మంది పరీక్షలకు హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా 11,646 పాఠశాలల నుండి బాలురు 3,14,610 కాగా బాలికలు 3,02,005 మంది పది పరీక్షలకు హజరయ్యారు. బాలురు 2,65,267(84.32 శాతం) ఉత్తీర్ణత కాగా బాలికలు 2,69,307(89.17 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు. 2803 పాఠశాలలు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాయి. రాష్ట్రవ్యాప్తంగా కనీసం ఒక్క విద్యార్థి కూడా ఉత్తీర్ణత సాధించలేక సున్నా శాతం ఉత్తీర్ణత సాధించినవిగా 17 స్కూల్స్ నిలిచాయి. పార్వతీపురం మన్యం జిల్లా రాష్ట్రంలో అత్యధిక శాతం 96.37 శాతం ఉత్తీర్ణతతో మొదటి స్థానంలో నిలవగా, కర్నూలు జిల్లా 62.47శాతంతో అత్యల్ప ఉత్తీర్ణత సాధించి చిట్టచివరన నిలిచింది. రాష్ట్రంలోని వివిధ యాజమాన్య పాఠశాలల వారీగా చూస్తే ఏపీ రెసిడెన్షియల్ పాఠశాలలు, ఏపీ బీసీ సంక్షేమ పాఠశాలలు 98.43 శాతం ఉత్తీర్ణత సాధించి మొదటి స్థానంలో నిలిచాయి. ఈ ఏడాది విద్యాసంవత్సరం ముగియకముందు అంటే ఒక రోజు ముందే పది పరీక్షా ఫలితాలు విడుదల చేసి ప్రభుత్వం రికార్డు సృష్టించింది. గత ఏడాది ఉత్తీర్ణత శాతం 72.74 శాతం కాగా ఈ ఏడాది 86.69 శాతం ఉత్తీర్ణత సాధించటంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఒక్క కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు కాకుండా పది పరీక్షలను అత్యంత పకడ్బందీగా నిర్వహించటంలో ప్రభుత్వం సూపర్ సక్సెస్ అయింది. అలాగే గతేడాది నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలు 933 కాగా ఈ ఏడాది మూడింతలు పెరిగి 2803 పాఠశాలలు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాయి. ఇక గతేడాది ఒక్క విద్యార్థి కూడా ఉత్తీర్ణత సాధించలేని పాఠశాలలు 38 కాగా వాటి సంఖ్య గణనీయంగా తగ్గి కేవలం 17 పాఠశాలలు మాత్రమే జీరో పాస్ పర్సంటేజ్ ను నమోదు చేసుకున్నాయి. సున్నా శాతం గా నిలిచిన పాఠశాలల్లో ప్రభుత్వ పాఠశాల ఒకటి కాగా, ఎయిడెడ్ పాఠశాలలు 3, ప్రైవేట్ పాఠశాలలు 13 ఉన్నాయి. ఈ ఏడాది పది పరీక్షల్లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైన వారు 4,27,067 (69.26 శాతం) కాగా ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణులైన వారు 73,200 (11.87 శాతం), ఇక తృతీయ శ్రేణిలో ఉత్తీర్ణులైన వారు కేవలం 34,307(5.56 శాతం). అంటే ఈ ఏడాది ఉత్తీర్ణతలో రికార్డు నెలకొల్పడంతో పాటు ఉత్తీర్ణతలో మెరుగైన ఫలితాలు సాధించి పదవ తరగతి విద్యార్థులు టాప్ లో నిలిచారు. పది ఫలితాలను విడుదల చేసిన అనంతరం పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో పరీక్షలు ఒక భాగం మాత్రమేనని ఇదే జీవితంలో సక్సెస్ పై ప్రభావం చూపదని, పది ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించలేని విద్యార్థులు అధైర్యపడవద్దని, క్రుంగిపోవద్దని సూచించారు. తల్లితండ్రులు సైతం ఆ విద్యార్థుల్లో స్థైర్యం నింపాలని కోరారు.

## జగన్ 25న నామినేషన్ వేస్తున్నారట ఆ రోజున నేను నామినేషన్ వేయకూడదంటున్నారు

వెలగపూడి, ప్రధాన ప్రతినిధి : వివేకా హత్య కేసులో అప్రూవర్‌గా మారిన మాజీ డ్రైవర్ దస్తగిరి... జై భీమ్ భారత్ పార్టీలో చేరిన సంగతి తెలిసిందే. ఇప్పుడా పార్టీ తరఫున దస్తగిరి పులివెందుల అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తున్నాడు. ఇవాళ మీడియా సమావేశం నిర్వహించిన దస్తగిరి తన నామినేషన్ అంశంపై స్పందించాడు. జగన్ మోహన్ రెడ్డి ఈ నెల 24, 25 తేదీల్లో ఇక్కడికి వస్తున్నాడని, జగన్ నివాసం పక్కన జై భీమ్ భారత్ ఆఫీస్ బోర్డులు కనిపించకూడదంటూ సచివాలయం నుంచి ఇద్దరు వ్యక్తులు వచ్చి చెప్పారని దస్తగిరి వెల్లడించాడు. అయితే, జై భీమ్ భారత్ పార్టీ ఆఫీసు తొలగించే ప్రశ్నే లేదని, బోర్డులు కూడా తీసేయబోమని, మీరేం చేసుకుంటారో చేసుకోండి అని వారికి స్పష్టం చేశామని వివరించాడు. ఇక తాను 25వ తేదీ నామినేషన్ వేయాలనుకుంటుంటే, అదే రోజున జగన్ నామినేషన్ వేస్తున్నాడని తనను అడ్డుకుంటున్నారని దస్తగిరి ఆరోపించాడు. 25వ తేదీ జగన్ కోసం ప్రత్యేకంగా కేటాయించారా, అలాగని ఈసీ ఏమైనా నిబంధనలు పెట్టిందా... లేదు కదా... పోలీసులను కీలుబొమ్మ చేసి ఆడుకుంటున్నారు అంటూ మండిపడ్డాడు. తనను 23 కానీ, 24వ తేదీ కానీ నామినేషన్ వేసుకోమంటున్నారని దస్తగిరి వెల్లడించాడు.

## ముస్లింలపై విషం కక్కుతున్న మోడీతో చంద్రబాబు-పవన్ స్నేహం చేస్తారా?

విజ్యాడ్, సూర్య బ్యూరో ప్రతినిధి : ఈమేర్కు సోమ్వారం ఆయ్న ఒక్ ప్రస్కు విడుద్ల చేశారు. చంద్రబాబు పవన్ ఎక్కువ మంది పిల్లలున్న వారికి (ముస్లింలకు) దేశ సంపద పంచడంపై మీ వైఖరేంటి అని ఆయ్న సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రంలో జ్రుగుతున్న అసెంబ్లీ ఎన్నిక్లో బీజేపీ, టీడీపీ జ్నేన మూడు పార్టీల కూట్మికి కాంగ్రెస్ మద్దతు ఇస్తున్న్ అనుమానంగా ఉంద్నారు. రాష్ట్రంలోని ముస్లింల్కు అని విధాలుగా మేలు చేసేది కేవ్లం వైసీపీ మాత్రే అని ద్నిరి వున్రుద్ఘాటించారు. అసలు బిజెపి టీడీపీ పొత్తు పెట్టుకున్న లోపాయికారి ఒప్పందాలు బ్రిర్గం చేయాల్ని ఆయ్న డిమాండ్ చేశారు. బిజెపి,టిడిపి,జనసేన్ కూటమి దేశం లో ముస్లిం సమాజాన్ని నాశనం చెయ్యడమే లక్ష్యం ముందుకు వెళ్తున్నాయ్ని విమ్ర్శించారు. బిజెపి, టిడిపి, జనసేన ఉమ్మడి పొత్తు లక్ష్యం ఏంటో ముస్లిం ప్రజలకు చెప్పాలని, వైసిపి 2024 ఎన్నికల్లో 7 గురు ముస్లిం అభ్యర్థులకు అవకాశం ఇచ్చింద్ని, కానీ టిడిపి ముగ్గురు కి మాత్రమే టిక్కెట్లు ఇచ్చింద్ని గుర్తు చేశారు. ముస్లిం లను అణిచివేసేందుకు బిజెపికి,టిడిపి ,జనసేన మద్దతు ఇస్తుందని, మీ స్వార్థం కోసం ముస్లిం సమాజాన్ని బలి చెయ్యొద్దని ద్నిరి అన్నారు. వాస్వాలు తెలుసుకొని ఇప్పటికైనా ఎన్డీఏ కూటమి నీ వీడిచిపెట్టి వైఎస్సార్‌సీపీతో ముస్లిం మైనార్టీలు చేతులు క్లాల్ని ఆయ్న పిలుపునిచ్చారు.

## వైసిపి నాయకులకు చట్టం వర్తించదా?



వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో శాంతి భద్రతలు సరిగా లేవని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య అన్నారు. సీనియర్ న్యాయవాది టీడీపీ లీగల్ సెల్ మెంబర్ పోసాని వెంకటేశ్వర్లుతో కలిసి వర్ల రామయ్య సీఈఓ ముఖేష్ కుమార్ మీనాను కలసి పలు అంశాలపై ఫిర్యాదు చేశారు. అనంతరం వర్ల రామయ్య మాట్లాడుతూ....కుప్పం రిటర్నిగ్ అధికారి అధికార పార్టీ అభ్యర్థుల పట్ల ఒకలా ప్రతిపక్ష పార్టీల అభ్యర్థుల పట్ల మరోలా వ్యవహరిస్తున్నారు.కుప్పం నియోజకవర్గంలో సోమవారం నాడు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భరత్ నామినేషన్ వేసే ప్రక్రియలో ఆయన భార్య వాహనాన్ని నేరుగా లోపలికి ఎలా అనుమతిస్తారు? వైసిపి నాయకులు చట్టాన్ని ఉల్లంఘించి వాహనాలతో సరాసరి లోపలికి ఎలా వస్తారు? దీనిపై విచారణ జరిపి ఎన్నికల నియమావలని ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ సరిలేదని ప్రతిపక్ష పార్టీలను హింసించిన వారిపై చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. పల్నాడు జిల్లాలో టీడీపీ నేత జంగా కృష్ణమూర్తి లింగాల అనే గ్రామంలో ప్రచారానికి వెళ్లారు. అక్కడ శ్రీనివాస్ యాదవ్ అనే వ్యక్తి జంగా కృష్ణమూర్తిని కలసి మద్దతు తెలిపాడన్న కారణంతో వైసీపీ కార్యకర్తలు అతని వరిగడ్డితో ఉన్న ట్రాక్టర్ ని తగులబెట్టారు. ఇది హేయమైన చర్య ఈ ఘటన లో ఉదాసీనంగా వ్యహరించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలన్నారు. మరో వైపు సీఎం సొంత జిల్లాలో శాంతి భద్రతలు సరిగా లేవు. పులివెందులలో తెలుగుదేశం పార్టీకి ఓటేస్తామన్న పాపానికి వృద్ధ దంపతులపై వైసిపి గుండాలు దాడి చేశారని వారిపై చర్యలు ఎందుకు తీసుకోలేదని వర్ల రామయ్య పోలీసుల తీరుపై ఆగ్రహించారు. ఎంత మంది సీనియర్ అధికారులున్నా వారందరిని కాదని ముఖ్యమంత్రి రాష్ట్ర డీజీపీగా రాజేందర్నాథ్ రెడ్డి నియమించారు. అందుకే ఆయన ముఖ్యమంత్రిపై స్వామి భక్తి ప్రదర్శిస్తూ అధికార పార్టీకి అనుకూలంగా పనిచేస్తూన్నారు. ఈయనపై ఇప్పటికే పలు మార్లు ఈసీకి పిర్యాదు చేశాం. కానీ చర్యలు తీసుకోవడానికి ఈసీ మీనమేశాలు లెక్కేస్తోంది. జగన్ ఎక్కడ పర్యటనకు వెళ్లినా అక్కడి ఎస్పీలు, కమిషనర్లు జగన్ వచ్చే సమయానికి ఆ బస్సు డోర్ దగ్గర ఉండాలని సర్క్యులర్ ఇవ్వడం సిగ్గుచేటు. ఇది సరికాదు. దీన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలి.రాజేంద్రనాథ్ రెడ్డి కంటే సీనియర్లు ఉన్న జగన్మోహన్ రెడ్డి రాజేందర్నాథ్ రెడ్డి నే డీజీపీగా నియమించడంతోనే రాజేందర్నాథ్ రెడ్డి స్వామి భక్తిని ప్రదర్శిస్తున్నారన్నారు.

## ఉద్యోగుల ఓటు హక్కు వినియోగానికి అవకాశమివ్వాలి

వెలగపూడి, ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో ఉద్యోగులు అందరూ తమ ఓటు హక్కు వినియోగానికి అవకాశం కల్పించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేశ్ కుమార్ మీనాకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భూపతిరాజు రవీంద్రరాజు, ఎం.అప్పల నాయుడు సోమవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి ఈమెయిల్ ద్వారా లేఖను పంపారు. వాటి వివరాలను భూపతిరాజు రవీంద్రరాజు వివరించారు. రాష్ట్రంలో ఉన్న 15వేల మంది గ్రామ రెవెన్యూ అధికారులకు మరియు రాష్ట్రంలో పనిచేస్తున్న ఇతర ఉద్యోగులకు ఓటు హక్కు వినియోగించుకోవాలంటే, ప్రస్తుతం పనిచేస్తున్న ప్రాంతం నుంచి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవాలని చెబుతున్నారన్నారు. చాలా జిల్లాల్లో ఆ రకమైన పరిస్థితి కనిపించడం లేదని, ఎందుకంటే చాలామంది గ్రామ రెవెన్యూ అధికారులు బీఎల్వోలుగా, ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నారని తెలిపారు. దానివల్ల వారి సొంత గ్రామంలో ఉన్న ఓటు హక్కును వినియోగించుటకు చాలా జిల్లాల్లో పోస్టల్ బ్యాలెట్ తీసుకోవడానికి నిరాకరిస్తున్నారని, దానివల్ల చాలామంది ఓటు హక్కు వినియోగించుకోవడానికి చాలా మంది ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం పనిచేస్తున్న ఉద్యోగులందరికీ ఆయా నియోజకవర్గ స్థాయిలో రిటర్నింగ్ అధికారి వారి పరిధిలో అందరూ ఓటు హక్కు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని, ఆ దిశగా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులకు నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని కోరారు. అప్పుడే ఉద్యోగస్తులు అందరూ స్వేచ్ఛగా వారి యొక్క ఓటు హక్కు వినియోగించుకోవడానికి అవకాశముంటుందని సూచించారు.




## దళిత గిరిజన కుటుంబాలకు ఆపన్న హస్తం అందించే ఏకైక నాయకుడు చంద్రబాబు

మంగళగిరి , సూర్య బ్యూరో ప్రతినిధి : నంద్యాల జిల్లా ఆత్మకూరు ప్రాంతానికి చెందిన గిరిజన కుటుంబాలు 500 మంది తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయానికి వారి నాయకుడు ఓంకార్ నాయకత్వంలో వచ్చి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య నాయకత్వంలో బేషరతుగా చంద్రబాబు కి, తెలుగుదేశం పార్టీకి మద్దతు పలుకుతామని తెలియజేశారు. వారే కాకుండా వారి జిల్లాల్లో ఉన్న వేలాది మంది గిరిజనులు చంద్రబాబు నాయకత్వం పట్ల విశ్వాసాన్ని తెలిపారు. ఈ సందర్భంగా వారందరిని ఉద్దేశించి వర్ల రామయ్య మాట్లాడుతూ వారి నిర్ణయానికి మద్దతు తెలిపి హర్షాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని దళిత గిరిజన, మైనార్టీ, వెనుకబడిన తదితర వర్గాలన్నీ చంద్రబాబు గారి నాయత్వాన్ని బలపరుస్తూ తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. తెలుగుదేశం పార్టీ ఒక్కటే ఈ వర్గాల అభ్యున్నతికి చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలియజేశారు. ఆనాడు స్వర్గీయ నందమూరి తారక రామారావు, ఈనాడు నారా చంద్రబాబునాయుడు ఈ వర్గాల పక్షపాతులుగా నిలిచి, ఈ వర్గాల అభ్యున్నతికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నారన్నారు. మన వర్గాలకు ఆత్మీయ, ఆపన్న హస్తాన్ని అందించే ఏకైక వ్యక్తి చంద్రబాబు అన్నారు. ఇంతమంది గిరిజనులను ఒక్కసారిగా పార్టీ కార్యాలయంలో చూడటం తనకెంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఈ సందర్భంగా వర్ల రామయ్య మనసు విప్పి మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు గడిచినా దళిత–గిరిజనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగానే ఉన్నారని, దళిత గిరిజనులకు బ్యాంకులు లోన్లు కూడా ఇవ్వడం లేదని వర్ల రామయ్య ఆవేదన వ్యక్తం చేశారు. దళిత–గిరిజనుల స్థితిగతులు మారాలంటే తెలుగుదేశం పార్టీకి ఓట్లేసి చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు భైరి ఓంకార్ నేతృత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి ఇటీవల టిడిపిలో చేరిన దాదాపు 600 మంది గిరిజనులతో గిరిజన సమైఖ్య సమ్మేళనం పేరుతో మంగళగిరి కేంద్ర కార్యాలయంలో సోమవారం సమావేశం నిర్వహించారు.

### దేశంలో ఎవరికీ లేని

# బ్రాండ్ ఇమేజ్ ఏపీకి మాత్రమే సొంతం!



- పెట్టుబడుల రాబడిపై ఇప్పటికే సిఐఐ ప్రతినిధులతో చర్చిస్తున్నాం ● ప్రభుత్వాలు మారినపుడల్లా పాలసీలు మారకుండా చట్టం తెస్తాం ● మంగళగిరి ఎన్నికల ప్రచారంలో యువనేత నారా లోకేష్
- మంగళగిరి సమగ్రాభివృద్ధికి ప్రత్యేకమైన విజన్ ● పరిశ్రమల ఏర్పాటుతో స్థానికంగానే యువతకు ఉద్యోగాలు ● ఫీజు రీఎంబర్స్ మెంట్, విదేశీ విద్య పథకాలు మళ్లీ తెస్తాం
- మంగళగిరి ఎన్నికల ప్రచారంలో యువనేత నారా లోకేష్

గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : దేశంలో మరెవరికీ లేని చంద్రబాబు బ్రాండ్ ఇమేజ్ ఎపికి మాత్రమే సొంతం, రాబోయే ఎన్నికల్లో కూటమి ఘనవిజయం సాధించాక బాబు ఇమేజ్ తో రాష్ట్రానికి పరిశ్రమలు వెల్లువలా
తరలివస్తాయని టిడిపి యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి నియోజకవర్గం కాజ గ్రామంలో ఎఆర్ హోమ్స్ అపార్ట్ మెంట్ వాసులతో యువనేత సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రదీప్ అనే ఒక యువకుడు మాట్లాడుతూ గత అయిదేళ్లుగా రాష్ట్రానికి చెందిన కంపెనీలన్నీ ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్నాయి, అలా వెళ్లిపోయిన కంపెనీలను తిరిగి రప్పించడానికి మీ వద్ద ఉన్న వ్యూహం ఏమిటి అని ప్రశ్నించారు. దీనికి నారా లోకేష్ సమాధానమిస్తూ... గత ప్రభుత్వ హయాంలో తాము పెట్టుబడుల కోసం దావోస్ వెళ్లినపుడు ఇతర దేశాల ప్రధానులు సైతం చంద్రబాబును గుర్తించి ఆయనతోపాటు మమ్మల్ని కూడా ఎంతో గౌరవించారు. సింగపూర్ లో చంద్రబాబు పెట్టుబడుల కోసం వెళితే అక్కడి ప్రభుత్వ సహకారంతో ప్రత్యేక సెషన్ ఏర్పాటుచేసింది. అది చంద్రబాబుకు మాత్రమే దక్కిన అరుదైన గౌరవం. చంద్రబాబు సిఎం అవుతారన్న సంకేతాల నేపథ్యంలో రాష్ట్రానికి రావడానికి ఆసక్తి కనబరుస్తున్న పరిశ్రమల లిస్టు సిద్ధం చేయాల్సిందిగా సిఐఐ ప్రతినిధులకు చెప్పాం. ఇప్పటికే వారు ఆ పనిలో ఉన్నారు. అయితే ప్రభుత్వాలు మారినపుడల్లా పాలసీలు మారడం వల్ల పారిశ్రామికవేత్తలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్రంలో చౌకగా నిరంతర విద్యుత్ అందించాలన్న ఉద్దేశంతో యూనిట్ 2.45 కు సౌరవిద్యుత్ సంస్థలతో గత ప్రభుత్వం పిపిఎలు కుదుర్చుకున్నాం. వైసిపి ప్రభుత్వం వచ్చాక తెలివితక్కువ ముఖ్యమంత్రి జగన్ ఆ ఒప్పందాలను రద్దుచేసి ఓపెన్ మార్కెట్ లో యూనిట్ రూ.10కి కొనుగోలు చేస్తున్నారు. ఆ భారమంతా ప్రజలపై నెట్టడంతో గతంలో వందల్లో వచ్చే కరెంటుబిల్లు ఇప్పుడు వేలల్లో వస్తోంది. పరిశ్రమల ప్రోత్సాహానికి ఒకసారి తెచ్చిన ఇన్సెంటివ్ పాలసీని తర్వాత ప్రభుత్వాలు మార్చకుండా చట్టం తేవాల్సి ఉంది. రాష్ట్ర ఖజానాకు ట్యాక్సుల రూపంలో అత్యధిక ఆదాయాన్నిచ్చే అమర్ రాజా బ్యాటరీస్ పై కక్షగట్టి వివిధ ప్రభుత్వసంస్థలతో దాడులు చేయించారు. దీంతో 20వేల ఉద్యోగాలు కల్పించే లిథియం బ్యాటరీ యూనిట్ ను ఆ సంస్థ తెలంగాణాలో ఏర్పాటుచేసింది. జగన్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో పారిశ్రామికవేత్తలు, షాపుల యజమానులు, ఉద్యోగులను సైతం వేధించారు. దీంతో పెట్టుబడులు పెట్టడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. ప్రస్తుతం ట్రెండింగ్ లో ఉన్న ఐటి ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, బిగ్ డేటాను 2016లోనే గుర్తించి అదానీ డాటా సెంటర్ కు విశాఖలో భూములు కేటాయించాం. తర్వాత ఆ సెంటర్ పొరుగు రాష్ట్రానికి తరలిపోయింది. చంద్రబాబునాయుడు సంపద సృష్టికర్త. హైదరాబాద్ ను ఏవిధంగా అభివృద్ధి చేశారో అందరం కళ్లారా చూశాం. ఈసారి రాష్ట్రంలో పెట్టుబడుల రాబడికి పకడ్బందీ విధానాలతో సమగ్ర పాలసీ తెస్తామని లోకేష్ చెప్పారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలోని కోట్లాది యువత భవిష్యత్తును నిర్దేశించబోతున్నాయి, ప్రజలంతా ఆలోచించి ఓటువేయాల్సి ఉందని అన్నారు.
మంగళగిరి నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి నాకు ప్రత్యేకమైన విజన్ ఉంది, పరిశ్రమలను రప్పించడం ద్వారా యువతకు స్థానికంగానే ఉద్యోగాలు కల్పిస్తా, దేశం మొత్తమ్మీద అభివృద్ధికి కేరాఫ్ గా మంగళగిరిని తయారు చేస్తానని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎన్నికల ప్రచారంలో భాగంగా కాజ సమీపంలోని ఏఆర్ హోమ్స్, జాస్మిన్ అపార్ట్ మెంట్ వాసులతో యువనేత సమావేశమయ్యారు. కాజకు చెందిన దానబోయిన రామరాజు నివాసానికి వెళ్లి వారి కుటుంబసభ్యులను లోకేష్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఇటీవల రామరాజు కుటుంబంలో వివాహ కార్యక్రమంతోపాటు గృహప్రవేశం జరిగింది. అపార్ట్ మెంట్ వాసులతో లోకేష్ మాట్లాడుతూ... 25 ఏళ్లుగా మురుగుడు హనుమంతరావు కుటుంబం, ఆళ్ల రామకృష్ణారెడ్డి మంగళగిరి నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. ప్రజల జీవితాల్లో ఎటువంటి మార్పులేదు. మంగళగిరికి ఒక్క పరిశ్రమ తేలేదు, ఒక్క ఇంటిపట్టా ఇవ్వలేదు. గత ఎన్నికల్లో నేను ఓడిపోయినా సొంత నిధులతో మంగళగిరి ప్రజల కోసం 29 అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. ప్రతిపక్షంలో ఉన్నా బీపీవో కంపెనీ తీసుకువచ్చి 150 మందికి ఉద్యోగాలు కల్పించాం. మంగళగిరిని అభివృద్ధి చేయాలనే ఏకైక లక్ష్యంతో ముందుకు వెళ్తున్నా. మీ అందరి ఆశీస్సులతో రాబోయే ఎన్నికల్లో మంగళగిరి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక మంగళగిరిలో భూగర్భ డ్రైనేజీ నిర్మాణం చేపడతాం. కృష్ణా జలాలను శుద్ధిచేసి ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందిస్తాం. బ్లాక్ డెవలప్ మెంట్ మోడల్ లో మౌలిక సౌకర్యాలు కల్పిస్తాం. పార్క్ లు, ఆరోగ్య కేంద్రాలు, ఆట స్థలాలు నిర్మిస్తాం. అనంతరం జోన్ మోడల్ లో పెద్దపెద్ద పార్క్ లు ఏర్పాటుచేస్తామన్నారు.

**మంగళగిరిని గోల్డ్ హబ్ గా మారుస్తాం**

మంగళగిరి నియోజకవర్గంలో స్వర్ణకార వృత్తిపై ఆధారపడి ఎక్కువమంది జీవనం సాగిస్తున్నారు. వారిని ఆదుకోవాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం 50 నుంచి 100 ఎకరాల్లో గోల్డ్ హబ్ ఏర్పాటుచేస్తాం. దీంతో 30 నుంచి 40వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. తనిష్క్, జాయ్ అలుక్కాస్ వంటి జ్యూయెలరీ సంస్థలతో ఒప్పందం చేసుకుని ఇక్కడే ఆభరణాలు, ల్యాబ్ డైమండ్స్ తయారీకి ప్రోత్సహిస్తాం. ఆభరణాల తయారీ అంటే మంగళగిరి గుర్తుకువచ్చేలా అభివృద్ధి చేస్తాం. స్వర్ణకారుల నైపుణ్యాలను పెంచుతాం. గత టీడీపీ ప్రభుత్వంలో మంగళగిరికి అనేక ఐటీ పరిశ్రమలు రప్పించాం. రాబోయే కూటమి ప్రభుత్వంలోనూ ఐటీ పరిశ్రమలు తీసుకువస్తాం. మంగళగిరిని నెం.1గా తీర్చిదిద్దాలన్నాసంకల్పానికి ప్రజలంతా అండగా నిలవాలి, రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో తనను గెలిపించాలని లోకేష్ కోరారు.

**లోకేష్ దృష్టికి అపార్ట్ మెంట్ వాసుల సమస్యలు**

కాజ ఎఆర్, జాస్మిన్ అపార్ట్ మెంట్ వాసులు పలు సమస్యలను యువనేత లోకేష్ దృష్టికి తెచ్చారు. వర్షం వచ్చినవుడు తమ ప్రాంతంలో రోడ్లు పిల్లకాల్వలను తలపిస్తున్నాయి. సిమెంటు రోడ్లు, మౌలిక సదుపాయాలు కల్పించాలి. అండర్ గ్రౌండ్ డ్రైనేజి, ప్రధాన రహదారి వరకు కరెంటు పోల్స్ ఏర్పాటుచేయాలి. మున్సిపల్ వాటర్ సౌకర్యం కల్పించాలి. స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లను ఏర్పాటుచేసి యువతకు నైపుణ్య శిక్షణ ఇప్పించాలి. కాలేజీల్లో విద్యాదీవెన కింద ఫీజులు చెల్లించకపోవడంతో 3నెలల కోసారి విద్యార్థులకు హాల్ టిక్కెట్లు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు. ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇవ్వడం లేదు. పిఆర్సీ, అలవెన్సులు, మెడికల్ బిల్లులు దీర్ఘకాలంగా పెండింగ్ లో పెట్టారని చెప్పారు. లోకేష్ స్పందిస్తూ అధికారంలోకి వచ్చాక ఆరునెలల్లో అపార్ట్ మెంట్ వాసులు చెప్పిన రోడ్లు, కరెంటు పోల్స్ ఏర్పాటుచేస్తాం. ఆ తర్వాత అండర్ గ్రౌండ్ డ్రైనేజి, ఇంటింటికీ కుళాయి అందజేసి తాగునీరు అందిస్తాం. విద్యాదీవెన పథకాన్ని రద్దుచేసి పాత ఫీజు రీఎంబర్స్ మెంట్ విధానం తెస్తాం. వన్ టైమ్ సెటిల్ మెంట్ తో కళాశాలల్లో ఉన్న సర్టిఫికెట్లను విద్యార్థులకు ఇప్పించేలా చర్యలు తీసుకుంటాం. అంబేద్కర్ విదేశీ విద్య, బెస్ట్ ఎవైలబుల్ స్కూల్స్ పథకాలను పునరుద్దరిస్తాం. రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములుగా ఉన్న ఉద్యోగులకు ప్రతినెలా 1వతేదీనే జీతాలు అందించేలా చర్యలు తీసుకుంటాం. ఉద్యోగులకు రావాల్సిన బకాయిలన్నీ దశలవారీగా చెల్లిస్తామని లోకేష్ చెప్పారు.

### ఉండి ఎమ్మార్వో ఆఫీసులో నామినేషన్

## దాఖలు చేసిన రఘురామకృష్ణరాజు



చివరి నిమిషంలో ఉండి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి టీడీపీ టికెట్ దక్కించుకున్న నరసాపురం ఎంపీ రఘురామకృష్ణరాజు ఇవాళ నామినేషన్ దాఖలు చేశారు. ఉండి ఎమ్మార్వో ఆఫీసులో రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాలను అందించారు. ఈ ఉదయం 10 గంటలకు పెద అమిరం గ్రామంలోని తన నివాసం నుంచి భారీ ర్యాలీతో బయల్దేరిన రఘురామకృష్ణరాజు ఉండి ఎమ్మార్వో ఆఫీసుకు చేరుకున్నారు. ఈ ర్యాలీలో టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో కోలాహలం నెలకొంది. మెడలో టీడీపీ కండువా, తలకు గుడ్డ, కళ్లకు పోలరైజ్డ్ సన్ గ్లాసులు ధరించిన రఘురామ ర్యాలీలో ఉత్సాహంగా కనిపించారు. ఈ ర్యాలీలో పశ్చిమ గోదావరి జిల్లా టీడీపీ అధ్యక్షుడు మంతెన రామరాజు కూడా పాల్గొన్నారు. వీరిద్దరినీ అభిమానులు భారీ గజమాలతో సత్కరించారు.

### అలాంటి వాళ్ల గురించి చిరంజీవి

## మాట్లాడడం ఆశ్చర్యం కలిగించింది



వెలగపూడి, ప్రధాన ప్రతినిధి :ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఇవాళ తాడేపల్లిలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మెగాస్టార్ చిరంజీవి అంశంపై స్పందించారు. చిరంజీవిని ఎవరూ అవమానించలేదని స్పష్టం చేశారు. ఆయన రాజకీయాల్లోకి రావాలనుకుంటే ఎవరూ అభ్యంతర పెట్టరని స్పష్టం చేశారు. చిరంజీవి గొప్ప సినిమా స్టార్ అని, కానీ ఆయన బ్యాంకులను మోసం చేసిన వారిని పక్కన కూర్చోబెట్టుకుని మాట్లాడుతున్నారని సజ్జల పేర్కొన్నారు. చెడు ఆలోచనలు చేసే వారి గురించి చిరంజీవి మాట్లాడడం ఆశ్చర్యం కలిగించిందని అన్నారు. ఇక, పవన్ కల్యాణ్ కు రెండేళ్ల పాటు సీఎం పదవి ఇవ్వాలని జనసైనికులు కోరుకుంటున్నారని, కానీ చంద్రబాబు పవన్ ను 21 అసెంబ్లీ సీట్లకే పరిమితం చేశారని సజ్జల వివరించారు. ఆ 21 మందిలో కూడా ఇతర పార్టీల నుంచి వచ్చిన వాళ్లు 12 మంది వరకు ఉన్నారని, ఆ లెక్కన పవన్ తన సొంత మనుషులకు 10 మందికే టికెట్లు ఇప్పించుకోలిగారని వ్యాఖ్యానించారు. వీటిలోనూ ఇంకా కోత పడే అవకాశం ఉందని, చివరికి పవన్ కల్యాణ్ కూడా పిఠాపురం బరి నుంచి తప్పుకునే పరిస్థితులు ఏర్పడవచ్చని సజ్జల అభిప్రాయపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం చేయాలన్న వంకతో పవన్ పిఠాపురానికి వీడ్కోలు పలికే అవకాశం ఉందని అన్నారు.

# పవన్ కళ్యాణ్, షర్మిలపై ఈసీకి వైసీపీ బృందం ఫిర్యాదు



- 4 అంశాలను లేఖలో ప్రస్తావించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ
- ప్రతిపక్షాలకు ఎన్నికల నియమావళి పట్టదా..?

వెలగపూడి, సూర్య బ్యూరో ప్రతినిధి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కించపరిచేలా మాట్లాడుతున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై తక్షణ చర్యలు తీసుకోవలసిందిగా రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు కోరారు. ఈమేరకు సోమవారం వెలగపూడి సచివాలయం నందు సీఈవో ముఖేష్ కుమార్ మీనాను కలిసి ఫిర్యాదునందించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. రాజకీయాలలో విమర్శలు, ప్రతి విమర్శలనేవి హుందాగా ఉండాలని మల్లాది విష్ణు అన్నారు. అంతేగానీ ఎదుటి వారిని కించపరిచేలా ఉండకూడదని అభిప్రాయపడ్డారు. ఈనెల 21న నర్సాపురం, భీమవరం సభలలో జనసేన అధినేత మాట్లాడిన మాటలు తీవ్ర అభ్యంతరకరమని మల్లాది విష్ణు అన్నారు. ఒక ముఖ్యమంత్రిని పట్టుకుని ఒళ్లు దగ్గర పెట్టుకోమని, నాలుక కత్తిరిస్తామంటూ పవన్ చేసిన వ్యాఖ్యలను ప్రజలందరూ అసహ్యించుకుంటున్నారన్నారు. లక్షలాది పుస్తకాలు చదివానని చెప్పుకునే పవన్ కళ్యాణ్.. ఈరకంగా అసభ్యకరంగా మాట్లాడటాన్ని ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. ఒక అజెండా, సిద్ధాంతాలు లేని వ్యక్తులే ఇటువంటి దిగజారుడు విమర్శలు చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థాయిని తెలుసుకుని పవన్ మాట్లాడాలని.. పవిత్రమైన వివాహ బంధాన్ని అపహాస్యం చేస్తున్న జనసేన అధినేత కూడా ముఖ్యమంత్రిని విమర్శించడం బాధాకరమన్నారు. తక్షణమే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యమంత్రికి ఆయన బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భీమవరం సభలో వైసీపీ అభ్యర్థి గ్రంధి శ్రీనివాస్ ను బెదరించేలా పవన్ మాట్లాడటాన్ని మల్లాది విష్ణు తప్పుబట్టారు. అలాగే నర్సాపురం సభలో సజ్జల రామకృష్ణారెడ్డి గూర్చి పవన్ మాట్లాడిన అభ్యంతర వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకోవాలన్నారు.

**ప్రతిపక్షాలకు ఎన్నికల నియమావళి పట్టదా..?**

రాష్ట్రంలోని ప్రతిపక్షాలు ఎన్నికల నియమావళిని ఎన్నిసార్లు ఉల్లంఘిస్తాయని మల్లాది విష్ణు మండిపడ్డారు. వివేకానందరెడ్డి హత్య కేసు గూర్చి మాట్లాడవద్దని కోర్టు చెబుతున్నా.. వైఎస్ షర్మిల మాత్రం పదేపదే ప్రస్తావిస్తున్నారన్నారు. ఈ అంశాన్ని మరోసారి ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకువెళ్లినట్లు చెప్పారు. అలాగే జాబ్ లు, కొండలు, రోడ్లు ఉండవని ప్రజలను తప్పుదోవ పట్టించేలా తెలుగుదేశం సోషల్ మీడియాలో ప్రదర్శిస్తున్న పాటపై కూడా ఎన్నికల సంఘానికి ఫిర్యాదును అందించడం జరిగిందన్నారు. ఈ పాటను పోస్టు చేసిన వారితో పాటు రాసిన వారు, కంపోజ్ చేసిన వారు, పాడిన వారిపైనా క్రిమినల్ కేసులను నమోదు చేయవలసిందిగా కోరినట్లు తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాలలోని పోలింగ్ స్టేషన్ల వద్ద శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా చూడాలని ఈసీని కోరినట్లు మల్లాది విష్ణు చెప్పారు. ముఖ్యమంత్రి సభకు లక్షలాది మంది ప్రజలు తరలివస్తుండటం, విజయవాడ రాయి దాడి ఘటన నేపథ్యంలో.. సీఎం జగన్ భద్రత పట్ల పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైందని, దానిని కూడా తెలుగుదేశం తప్పుబట్టడం సరికాదన్నారు. ఎస్పీ స్థాయి అధికారులు ఉండేలా చర్యలు చేపడుతుంటే.. కనీస భద్రత లేకుండా చేయాలని తెలుగుదేశం కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. అధికారులను బెదరించే ధోరణిని మానుకోవాలని తెలుగుదేశం నేతలకు సూచించారు. ఎన్ని కూటములు ఏకమైన రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి మ్రోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

### జగన్‌కు, పవన్, చిరంజీవికి

## ఉన్న తేడా అదే! : పోసాని



వెలగపూడి, ప్రధాన ప్రతినిధి : వైసీపీ నేతలు, ఏపీ ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పోసాని కృష్ణ మురళి జనసేనాని పవన్ కల్యాణ్, మెగాస్టార్ చిరంజీవిపై ధ్వజమెత్తారు. జగన్ ప్రజల కోసం పార్టీ స్థాపించారని, కానీ మెగా కుటుంబం పైసల కోసం పార్టీ పెట్టిందని విమర్శించారు. జగన్ కు... పవన్, చిరంజీవిలకు ఉన్న తేడా అదేనని అన్నారు. పవన్ కల్యాణ్ సభలకు వచ్చే జనం ఎవరూ ఓట్లెయ్యరని, జగన్ ను నోటికొచ్చినట్టు తిట్టడం తప్ప ప్రజలకు ఏం చేస్తాడో పవన్ చెబుతున్నాడా? అని పోసాని ప్రశ్నించారు. జగన్ ను మీరు గమనించండి... ఆయన ఎప్పుడు ప్రజల్లోకి వెళ్లినా ఎంతో మర్యాదగా మాట్లాడతారు. జగన్ జన నాయకుడు... ప్రజల వ్యక్తి. ఆయన వన్ మేన్ ఆర్మీ... అంకితభావానికి పర్యాయపదం జగన్. పవన్, చిరంజీవి ఈ విషయం గమనించాలి. గతంలో చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ పెడితే కావులంతా సంతోషించారు. కొందరు కావు నేతలు తమ ఆస్తులను కూడా కాదనుకుని పార్టీ కోసం కృషి చేశారు. 18 మంది ఎమ్మెల్యేలను గెలిపించారు. కానీ ప్రజారాజ్యం పార్టీ బుడగలా పేలిపోయింది. చిరంజీవి తన పార్టీని కాంగ్రెస్ కు అమ్మేశారు. చిరంజీవి కొట్టిన ఆ దెబ్బకు కావులంతా ఆస్తులు పోగొట్టుకుని రోడ్డున పడ్డారు. చిరంజీవి మాత్రం రాజ్యసభ సీటు, కేంద్రమంత్రి పదవి తీసుకున్నారు.

### అంగరంగ వైభవంగా

## శ్రీ సీతారాముల కల్యాణం



ఒంటిమిట్ట, సూర్య బ్యూరో ప్రతినిధి : వైఎస్ఆర్ జిల్లా ఒంటిమిట్ట శ్రీ కోదండ రాముడి బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం రాత్రి శ్రీ సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. వేలాదిగా హాజరైన భక్తులు స్వామివారి క్ల్యాణోత్స్వాన్ని తన్మయత్వంతో తిల్కించారు రాములవారి కల్యాణానికి సంబంధించి సీతమ్మవారి కోరికను శాస్త్రరీత్యా తెలిపే కాంతకోరిక కార్యక్రమాన్ని 5.30 గంటలకు వేదిక మీద అర్చకులు నిర్వహించారు. రాత్రి 6 గంటలకు ఎదుర్కోలు ఉత్సవం నిర్వహించారు. సాయంత్రం 6.30 గంటలకు కంకణబట్టర్ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కల్యాణం ప్రారంభమైంది. ముందుగా భగవత్ విజ్ఞాపనం, సభ అనుజ్ఞ, లోకకల్యాణం కోసం సంకల్పం చేయించారు. కల్యాణంలోని పదార్థాలన్నీ భగవంతుని మయం చేసేందుకు పుణ్యాహవచనం నిర్వహించారు. ఆ తరువాత రక్షాబంధనం, యజ్ఞోపవీతధారణ, వరప్రేషనం(కన్యావరణం), మధుపర్కార్చనం చేశారు. మహాసంకల్పం అనంతరం కన్యాదానం చేసి సీతారామచంద్రుల ప్రవరలను చదివారు. రాములవారి వంశస్వరూపాన్ని స్తుతించారు. అగ్నిప్రతిష్టాపన తరువాత సీతా రాముల తల మీద జీలకర్ర, బెల్లం ఉంచి శాస్త్రోక్తంగా కల్యాణ వేడుక నిర్వహించారు. తరువాత మంగళాష్టకం, చూర్ణిక పఠించి, మాంగళ్యసూత్ర పూజ, మంగళసూత్రధారణ, అక్షతారోపణం చేస్తారు. స్వామి నివేదన, వేదస్వస్తి, మహదాశీర్వచనంతో కల్యాణఘట్టం పూర్తైంది.
స్వామివారి కల్యాణోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం సాయంత్రం శ్రీ సీతారాముల ఉత్సవమూర్తుల శోభాయాత్ర ఆలయం నుండి కల్యాణవేదిక వరకు వైభవంగా జరిగింది. మంగళవాయిద్యాలు, భజనలు, కోలాటాల నడుమ శోభాయాత్ర వేడుకగా సాగింది. శ్రీవేంకటేశ్వర భక్తి ఛానల్‌లో శ్రీ సీతారాముల కల్యాణాన్ని ప్రత్యక్ష ప్రసారం చేశారు.కల్యాణవేదిక ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గ్యాలరీల్లో కూర్చుని శ్రీ సీతారాముల క్ల్యాణాన్ని తిలకించేందుకు విచ్చేసిన భ్క్తులందరికి శ్రీవారి సేమ్యలు తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదం, ముత్యంతో కూడిన తలంబ్రాల్లు పంపిణీ చేశారు. శ్రీ సీతారాముల కల్యాణం అనంతరం వేలాది మంది భక్తుల కోసం వేదికకు ఇరువైవులా ఏర్పాటుచేసిన 150 కౌంటర్లలో సెక్టార్ అధికారుల పర్యవేక్షణలో శ్రీవారి సేవకులు పులిహోర, చక్కెర పొంగలి అందించారు.

## వచ్చే మన ప్రభుత్వంలో కార్యకర్తలను రాజులుగా చేస్తాం

నంద్యాల జిల్లా, సూర్య బ్యూరో ప్రతినిధి,: ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ డోన్ పట్టణంలో చేపట్టిన నామినేషన్ ర్యాలీ ఎన్నికల అనంతర విజయోత్సవ ర్యాలీని తలపించింది. వేలాది మంది ప్రజలు తరలివచ్చి మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ను రోడ్డు పొడవునా మనసారా చిరునవ్వులతో ఆశీర్వదించారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ పత్రాలను దాఖలు చేసిన అనంతరం మంత్రి స్వగృహం నుంచి పూలవర్షంలో భారీ ర్యాలీ జరిగింది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కండువాలు, టోపీలు ధరించి పార్టీ జెండాలను సూచించే బెలూన్లను పట్టుకుని మంత్రి వాహనం వెంట నడుస్తూ మంత్రి బుగ్గనను నడిపించారు. నారాయణ ఇంగ్లీష్ మీడియం హై స్కూలు చిన్నారులు సైతం మంత్రికి అభివాదం చేశారు. జై జగన్..జై బుగ్గన నినాదాలతో పాత బస్టాండ్ సర్కిల్ మార్మోగింది. ఇందిరా నగర్ లో దుకాణాలు, హోటళ్ల వ్యాపారులు, అపార్టుమెంటుల్లో కుటుంబాలు మంత్రి బుగ్గనకు చేతులెత్తి దండం పెడుతూ తమ మద్దతు తెలిపారు. మళ్లీ గెలిచేది రాజారెడ్డే..వచ్చేది జగన్ ప్రభుత్వమే అంటూ నినాదాలు చేశారు. మహిళలు, చిన్నారులు, వృద్ధులు సైతం మంత్రి నామినేషన్ ర్యాలీకి మండుటెండను సైతం లెక్కచేయకుండా పెద్దఎత్తున తరలివచ్చారు. ప్రత్యేక డ్రోన్ సాయంతో పూలవర్షం కురిపించడంతో పార్టీ శ్రేణులు మరింత ఉత్సాహంగా ముందుకు కదిలారు. కంబాలపాడు సర్కిల్ దాటాకా ప్రభుత్వ బాలికల పాఠశాలలో చదివే ఓ చిన్నారి జై జగన్ అంటూ జేజేలు పలికింది. అనంతరం తరగతులు ముగించుకుని ఇంటికి వెళ్తోన్న ప్రభుత్వ పాఠశాల చిన్నారులంతా ప్రహరీ గోడ దగ్గరకు పరిగెత్తుకుంటూ వచ్చి ముక్తకంఠంతో జై జగన్ మామయ్యా అంటూ కేరింతలు కొట్టారు. ఆ తర్వాత మంత్రి బుగ్గన ర్యాలీ పై ఓవర్ కింద నుంచి పాత బస్టాండ్ సర్కిల్ వద్దకు చేరగానే భారీ గజమాలతో అభివృద్ధికి కృతజ్ఞతగా పార్టీ కార్యకర్తలు ఘనంగా సత్కరించారు. మంత్రి బుగ్గన కోసం వచ్చిన అభిమానులతో ఇంటిగ్రేటెడ్ వెజిటేబుల్ మార్కెట్ నిండిపోయింది. పార్టీ రంగులతో తయారు చేసిన బెలూన్లను పార్టీ నాయకులు గాల్లోకి వదిలారు. రంగురంగుల పేపర్లు, పువ్వులను ఆకాశం నుంచి కురిపిస్తూ మంత్రి బుగ్గన కోసం ఏర్పాటు చేసిన డ్రోన్ తో గాంధీ సర్కిల్ లో సందడి వాతావరణం నెలకొంది.

**ఎవరికి ష్యూరిటీ? దేనికి గ్యారంటీ? చంద్రబాబూ?**

డోన్ పట్టణంలోని స్థానిక ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ వేసిన అనంతరం మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ తన క్యాంప్ ఆఫీస్ నుంచి భారీ ర్యాలీగా బయలుదేరారు. తారకరామనగర్, ఇందిరానగర్, కంబాలపాడు సర్కిల్, పోలీస్ స్టేషన్ , పాత బస్టాండ్ ప్రాంతాల మీదుగా గాంధీ సర్కిల్ చేరుకున్నారు. అనంతరం నిర్వహించిన భారీ బహిరంగ సభలో టీడీపీ అధినేత చంద్రబాబుపై మండిపడ్డారు. డోన్ లో టీడీపీ అభ్యర్థిని ప్రకటించి రెండు సార్లు మాట తప్పి మరొకరికి అవకాశమిచ్చిన చంద్రబాబు ఏ విధంగా గ్యారంటీ, దేనికి ష్యూరిటీయో చెప్పాలని మంత్రి బుగ్గన వెల్లడించారు.మాట తప్పిన వారికి, ఇచ్చిన మాటకు కట్టుబడే వారికి మధ్యన ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. ఆడపిల్లలకు పుట్టగానే రూ.25వేలు, మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు, విద్యార్థులకు బస్ పాసులిస్తామని చంద్రబాబు మోసం చేశారన్నారు. 75 ఏళ్ల వయసున్న చంద్రబాబు 25 ఏళ్ల యువతీయువకుల భవిష్యత్ ను ఎలా నిర్మిస్తారో చెప్పాలన్నారు. కానీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మాట కోసం నిలబడే మనిషన్నారు. 2014 లో వైఎస్ జగన్ తనను నమ్మి మొట్ట మొదటి అభ్యర్థిగా డోన్ లో ప్రకటించిన విషయాన్ని ప్రస్తావించారు. ఎంత మంది వచ్చి ముఖ్యమంత్రిపై ఒత్తిడి తెచ్చి మార్చమన్నా మాట మీద నిలబడిన వ్యక్తి వైఎస్ జగన్ అన్నారు.

**'కోట్ల'ఆత్మ క్షోభించేలా కుటుంబ సభ్యుల చేష్టలు**

స్వర్గీయ కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఆత్మ క్షోభించేలా డోన్ టీడీపీ అభ్యర్థి సూర్యప్రకాశ్ రెడ్డి మాటలు, చేతలు ఉంటున్నాయని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ విమర్శించారు. డోన్ విపక్షాలకు అభివృద్ధి చూపిస్తాం రమ్మని తాను కోట్లకు సవాల్ విసిరి వారమైనా కనీస స్పందన లేదని మంత్రి బుగ్గన మరోసారి వెల్లడించారు. గోరుకల్లు రిజర్వాయర్



నుంచి డోన్ నియోజకవర్గానికి భవిష్యత్ లో తాగునీటి కొరత లేకుండా వాటర్ గ్రిడ్ ఏర్పాటు చేయడం అభివృద్ధి కాదా అని ఆయన ప్రశ్నించారు. 36 చెరువులకు నీరు నింపడం, 100 పడకల ఆస్పత్రి నిర్మాణం, బీసీ, ఎస్సీలకు ప్రత్యేక పాఠశాలల ఏర్పాటు, కేంద్రీయ విద్యాలయం, ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ మార్కెట్, మున్సిపల్ ఆఫీస్, ఐటీడీఆర్ ప్రాజెక్టులు అభివృద్ధి కాదా? అన్నారు. చంపినవారిని పక్కన పెట్టుకుని తిరిగే మీకు అభివృద్ధి గురించి ఏం తెలుస్తుంది? అన్నారు. నాడు మీరు ప్రజల కోసం కలిసుంటే 100కు పైగా మహిళలు తమ భర్తలను కోల్పోయేవారా? అన్నారు. అభివృద్ధి గురించి తెలిసిన వారైతే కోట్ల స్వగ్రామానికి రోడ్డెందుకు వేయలేకపోయారు? ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. రైల్వే కేంద్ర మంత్రిగా కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి చేసిన పని చెప్పుకోవడానికి ఒక్కటైనా ఉందా? చెప్పాలన్నారు. కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి నిజంగా భోగీల ఫ్యాక్టరీ తెచ్చి ఉంటే రాజకీయాల నుంచి వైదొలుగుతా అని నాడు కేఈ ప్రకటించిన మాట వాస్తవం కాదా అన్నారు. సబ్ కోర్టును డోన్ లో ఎందుకు కట్టలేకపోయారో చెప్పాలన్నారు. రూ.23 కోట్లతో మా ప్రభుత్వ హయాంలో సబ్ కోర్టును నిర్మిస్తున్నామన్నారు. రూ.50 లక్షలతో కట్టించాలనుకున్న పాఠశాల భవనాన్ని నాడు ఇద్దరు 'కేకేలు' అనుమతుల పేరుతో ఆపింది నిజం కాదా అంటూ మండిపడ్డారు. గత టీడీపీ హయాంలో నాయీ బ్రాహ్మణుల స్థలాలను ఆక్రమించుకున్నారు, ప్రతి పనికి కప్పం వసూలు చేసిన జ్ఞాపకాలను డోన్ ప్రజలు నేటికీ మరవలేదన్నారు.

### విజయవాడ వైసీపీ నేత

## ఎంవీఆర్ చౌదరి టీడీపీలో చేరిక

అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : విజయవాడకు చెందిన వైసీపీ నేత మండవ వెంకట్రామ్ చౌదరి(ఎంవీఆర్ చౌదరి) తెలుగుదేశం పార్టీలో చేరారు. ఎంవీఆర్ చౌదరితో పాటు విజయవాడ తూర్పు, పెనమలూరు నియోజకవర్గానికి చెందిన 50 మంది టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికీ ఉండవల్లి నివాసంలో యువనేత నారా లోకేష్ పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ వైసీపీ పాలనలో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి వెళ్లిందని, ఏ వర్గం సంతోషంగా లేదన్నారు. తెలుగుదేశం–జనసేన–బీజేపీ ఉమ్మడి ప్రభుత్వం ద్వారానే అభివృద్ధి–సంక్షేమం సాధ్యం అని నమ్మి టీడీపీలో చేరుతున్నారన్నారు. రాష్ట్ర భవిష్యత్ కోసం కలిసివచ్చే వారందరికీ ఆహ్వానం పలుకుతున్నట్లు చెప్పారు. కొత్తగా చేరిన వారు రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయం కోసం పనిచేయాలని, అధికారంలోకి వచ్చాక తగిన గుర్తింపునిస్తామని లోకేష్ చెప్పారు.

## నారీ శక్తి కలవపూడి శివకు మద్దతు



పశ్చిమగోదావరి: ఉండి నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే వేటుకు శివరామరాజు (కలవపూడి శివ) కు మహిళాలోకం పూర్తి మద్దతు ప్రకటిస్తుంది. గత నెల రోజులుగా కలవపూడి శివ ఉండి నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంత పల్లెటూరు నుండి మొదలు పెడితే మున్సిపాలిటీ స్థాయి వరకు మహిళలు పెద్ద ఎత్తున స్వాగతం పలుకుతూ హారతులు పడుతున్నారు. మరికొందరు మహిళలు కలవూడి శివ గెలిచేంతవరకు నిరంతరం స్వచ్ఛందంగా ముందుకు వచ్చే ప్రచారాన్ని చేస్తున్నారు. ఇంటింటికి వెళుతూ మహిళలందరూ మన కలవపూడి శివ వైపే అన్న విధంగా ప్రచారానికి పూనుకున్నారు. దీంతో ఉండి నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలు స్వతంత్ర అభ్యర్థి కలవపూడి శివ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. దీంతో ఉండి నియోజకవర్గంలో ప్రధాన రాజకీయ పార్టీల కు ఓటమి భయం పట్టుకుందని చెప్పక తప్పదు. కలవపూడి శివకు మహిళలు పూర్తిగా మద్దతు ఇవ్వడంతో ఇప్పటికైనా గెలువు తధ్యం అన్న విధంగా ప్రచారం కొనసాగుతోంది. ఈ సందర్భంగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న కలవపూడి శివ మాట్లాడుతూ తనకు ఉండి నియోజకవర్గంలో మహిళల నుండి పెద్ద ఎత్తున ఆదరణ లభించడంతో తాను గెలుపొందిన తర్వాత ప్రధానంగా మహిళా సమస్యలపై దృష్టి పెట్టి వాటిని పరిష్కరించి మహిళాభిన్నతికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

సూర్య
విజయవాడ
మంగళవారం
23 ఏప్రిల్ 2024



# సంపాదకీయం

editpage@suryaa.com

ఎక్కడో చైనా దేశం లోని ఊహన్ లో పుట్టిన కరోనా నేడు ప్రపంచ మానవాళి పాలిట పెను శాపంగా మారింది. జాతి, కుల, మత, పెద్ద, చిన్న అనే భేదభావం లేదు, ప్రతివారి వెన్నులో వణుకు పుట్టిస్తూ మారణహోమం సృష్టిస్తున్నది ఈ పైశాచిక మాయదారి కరోనా. ఓక విధంగా మానవీయ మేధస్సుకు సైతం ఛాలెంజ్ ను విసురుతున్నది ఈ రాకాసి కరోనా. ఓక వైపు కరోనా మహమ్మారి నుంచి మానవాళిని రక్షించేందుకు ప్రపంచ వ్యాప్తంగా వున్న నిష్ణాతులు అయిన శాస్త్రవేత్తలు విశేష కృషి సల్పి వ్యాక్సిన్ ను మానవాళికి అందుబాటులోకి తెచ్చినప్పటికి కూడా అవేవి మన విలువైన ప్రాణాలను నిలబెట్టలేక పోతున్నాయి. తత్ఫలితంగా ఉన్న ఫలంగా పిట్టల్లా రాలిపోతున్నారు ప్రపంచ మానవాళి. ముఖ్యంగా వయో వృద్ధులను, 60 సంవత్సరాలు పై బడిన వారిని నిర్దాక్షిణ్యంగా కబలించి వేస్తున్నది ఈ మాయదారి కరోనా. మరణం అన్నది ఇంత సునాయసమా అన్నట్లుగా మానవాళి మీద పగబట్టి మరీ స్వర్గప్రాప్తి కలిగిస్తున్నది ఈ కరోనా అనే విషనాగు. పరిస్థితి చూస్తుంటే ఇప్పట్లో మిమ్మల్ని వదలను బొమ్మాలి అంటూ మానవాళిని పట్టి పీడిస్తున్నది, మన నుదిటి పై మరణ శాసనాన్ని లిఖిస్తూ వికట్టహాసం చేస్తున్నది ఈ సైతాన్ కరోనా. ఇప్పటికే లక్షలాది మందిని పొట్టనపెట్టుకున్న ఈ పెనుభూతం కరోనా ముమ్ముందు ఇంకెంతమంది ప్రాణాలను పొట్టన పెట్టుకుంటుందో, హరించివేస్తుందో తెలియని గందరగోళ పరిస్థితుల్లో ప్రపంచ మానవాళి కొట్టుమిటాడుతున్నది

## కరోనా విశ్వరూపానికి అంతమెప్పుడు!

అనే మాట అక్షర సత్య.

ఏదిఏమైనా యావత్తు మానవాళి ఈ కరోనా దెబ్బకు తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని తమకు చావు బజంత్రిలు ఎప్పుడు మ్రోగుతాయో అని ఆందోళన చెందడం ప్రపంచ మానవాళి వంతు అయ్యింది. ఇక మనమంతా ఎవరికీ అంతుబట్టని ఈ కరోనా అనే మహమ్మారి నుంచి సురక్షితంగా బయటపడి ప్రాణాలు నిలబెట్టుకోవాలంటే మాత్రం మాస్కు ను, సామాజిక దూరాన్ని మన నిత్య జీవితం లో ఓక భాగంగా చేసుకోవాల్సిన గత్యంతరం లేని పరిస్థితి. అన్నింటికి మించి మనం చేయవలసిందల్లా మన నిండు, విలువైన జీవితాలతో ఆటలాడుకుంటూ మన యావత్తు ప్రపంచ మానవాళికి నరకం చూపిస్తున్న ఈ కరోనా మహమ్మారి నుంచి వీలయినంత త్వరగా మనమంతా సురక్షితంగా, క్షేమంగా బయటపడాలని, గట్టెక్కాలని ఆ సర్వేశ్వరుణ్ణి, ఆ దేవదేవుణ్ణి మనసా, వాచ, కర్మణా హృదయపూర్వకంగా ముకుమ్మడిగా ప్రార్థిద్దాం

# కాంగ్రెస్‌కి రివర్స్ అవుతున్న వైసిపి ఓటు బ్యాంక్

బి.వెంకటరమణ
94407 40015

■ తెరవెనుక వ్యూహాలు రచిస్తున్న పార్టీ సీనియర్లు ■ వైసీపీలో అసంతృప్తి నేతలను పార్టీలోకి రప్పిస్తున్న తీరు ■ బలమైన నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి పెట్టి షర్మిలతో ప్రచారం ■ ఇప్పటికే రాయలసీమలో కలియదిరుగుతున్న అక్క చెల్లెళ్లు ■ వివేకా హత్యకేసు పై ఎవరూ మాట్లాడకుండా కోర్టు ఆర్డర్స్ తెచ్చుకున్న వైసిపి ■ అయినా ఆ విషయంపై రాష్ట్ర వ్యాప్తంగా జనంలో చర్చోప చర్చలు

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ.... ఏపి పార్టీ అధ్యక్షురాలిగా షర్మిల నియామకం మొదలు ఎన్నికల బరిలో చేస్తున్న పోరాటంలో అండగా నిలచేలా నేతలను కూడా సమాయుత్తం చేస్తోంది. ఈ క్రమంలోనే ఏపీ కాంగ్రెస్ వ్యవహారాలపై తెర వెనుక కొంత మంది సీనియర్లు పని చేస్తున్నారన్నది కూడా వాస్తవం. ముఖ్యంగా కేవీపీ రామచంద్రరావు, రఘువీరారెడ్డి లాంటి సీనియర్లు అడపాదడపా ప్రెస్ మీట్లలోనో, అగ్రనేతల సభలలో మినహా బయట పెద్దగా కనిపించడం లేదు. కానీ తెర వెనుక మాత్రం చురు గ్గా వ్యవహరిస్తున్నారని ఆ పార్టీ వర్గాల మాట. ప్రధానంగా వీరు వైసీపీలో అసంతృప్తికి గురైన నేతలతో సంప్రదింపులు జరపడం, వారిని పార్టీలోకి వచ్చేలా చూస్తూ, ఆయా స్థానాలలో వారికే కాంగ్రెస్ టిక్కెట్లు ఇచ్చి పోటీలో నిలచేలా ఒప్పిస్తున్నారు. రాయలసీమతో పాటు కోస్తాలో బలమైన నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రచారం చేస్తున్నారు. అయితే వీరి వ్యూహాలన్నీ గెలవడానికి కాదు.. ఓడించ గలిగే శక్తి ఉందని నిరూపించడానికి అన్నట్లుగా రాజకీయం నడుస్తోంది. ఎందుకంటే నిన్నమొన్నటి వరకు వైసిపిలో ఉన్న నేత ఇప్పుడు బరిలో ఉంటే కచ్చితంగా అది రెబల్‌గానే ప్రజలకు కనిపి స్తుంది. తద్వారా వైసిపి ఓట్లపై ప్రభావం చూపిస్తుంది.

మరోవైపకాంగ్రెస్ పార్టీ బలాన్ని రాయలసీమలో బలంగా చూపించే లా షర్మిల ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఆమె విస్తృత పర్యటనలు చేస్తున్నారు. ఇప్పటికే కడప పార్లమెంట్ నియోజవకర్గం మొత్తం ఓ సారి కలియదిరిగి సంచలనం రేపారు. అలాగే వైఎస్ వివేకా హత్య కేసును చర్చనీయాంశం చేశారు. కొంగు చాపి అడుగు తున్నా న్యాయం చేయాలని ప్రజల్ని కోరుతూ సెంటిమెంట్ రగిలించే ప్రయత్నం చేసారు. ఆమె ప్రకటనతో ఒక్క సారిగా వైసీపీలో ప్రకం పన లు రేగటంతో ఆ పార్టీలో ఆందోళన మొదలైందన్నది వాస్తవం. గత ఎన్నికలలో వివేకా హత్యపై ఎవరూ మాట్లాకుండా గేగ్ ఆర్డర్ తెచ్చిన వైసీపి ఇప్పుడు కూడా వివేకా హత్య కేసుఓ అన్ని వేళ్లు తమనే చూపిస్తుండటం, అది రాష్ట్ర వ్యాప్తంగా ఓటింగ్‌పై తీవ్ర ప్రభావం చూపడం ఖాయమని నిర్ధారణకు వచ్చారన్నది నిస్సందేహం. ఈ క్రమంలోనే కోర్టుకెళ్లి వివేకా హత్యకేసు విషయంపై ఎవరూ మాట్లాడకుండా ఆర్డర్స్ తెచ్చుకున్నారు వైసీపీ నేతలు. కానీ ప్రజల్లో చర్చ మాత్రం ఆగే అవకాశం కనిపించడం లేదన్నది మాత్రం చేదు నిజం. అంతలా వివేకా హత్య ప్రభావం గత ఎన్నికకు మించి ఉంటుందన్నది కూడా యదార్థం.

కడప నుంచి ప్రచారం ప్రారంభించిన షర్మిల కర్నూలులోనూ ప్రచా రం చేశారు. షర్మిల సభలకు జనం ఉరకలెత్తకపోయినా కాంగ్రెస్ పార్టీకి కూడా ఆదరణ ఉంది అనిపించేలా వస్తున్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీకి కనీసం సభలు పెట్టేంత వెసులుబాటు ఉండేది కాదు. కానీ ఇప్పుడు షర్మిలసభ అంటే.. జన సమీకరణ చూపించగలుగుతు న్నారంటే రాయలసీమ జిల్లాల్లో షర్మిల పర్యటనకు మంచి స్పందన వచ్చిందనే చెప్పాలి. షర్మిల ప్రచారానికి పెద్ద ఎత్తున స్పందన వచ్చిం ద ని కాంగ్రెస్ వర్గాలు



సంతృప్తిగా ఉన్నాయి. అటు వైఎస్ వివేకా కుమార్తె డా. సునీత కూడా షర్మిలతో పాటుగా రంగ లోకి దిగి నాన్న హంతకుల్ని కాపాడుతున్న జగనన్నకు, ఆ పార్టీకి ఓటేయద్దంటూ చేస్తున్న ప్రచారంపై కూడా జనం నుంచి మంచి స్పందన కనిపిస్తోంది. నామినేషన్ల దాఖలు తర్వాత కూడా రాయలసీమలోనే షర్మిల ఎక్కు వగా ప్రచారం చేసే అవకాశం ఉంది. కొన్ని కీలక నియోజకవర్గాలపై గురి పెట్టి.. ప్రచారం చేయనున్నారని పరిశీలకులు భావిస్తున్నారు. గత ఎన్నికలలో వైఎస్ వారసుడు, ఒక్క చాన్స్, వివేకా హత్య, కోడికత్తి ఇలా పలు అంశాలను తెరపైకి తీసుకువచ్చి మెజారిటీ కాంగ్రెస్ ఓటు బ్యాంకు కొల్లగొట్టింది వైసిపి అనటంలో సందేహం అవసరం లేదు. అయితే షర్మిల రాకతో సీన్ రివర్స్ అయ్యేలా ఉంది. ఇప్పుడు కాంగ్రెస్‌కు వచ్చే ప్రతి ఓటు వైసీపీదేనన్న అభిప్రాయం ఉంది. ముస్లిం, దళిత ఓటర్లు ఈ సారి కాంగ్రెస్ వైపు మొగ్గే అవకాశాలు ఉన్నాయి. వైఎస్ వివేకా హత్య కేసు వ్యవహారంతో మహిళా ఓటర్లూ వైసీపీకి దూరమవుతారని.. తమకు దగ్గరవుతారని కాంగ్రెస్ అనుకుంటోంది. షర్మిల రాయలసీమలో సీట్లు గెలవలేకపో వచ్చు కానీ.. వైసీపీ ఓటమిని శాసించే స్థాయిలో ఉంటుంది. అదే జరిగితే ఈ ప్రాంతం ఆమె రాజకీయ భవిష్యత్ కు బాసటగా నిలచే అవకాశం ఉంది. గతంలో వైసిపికి ఓట్లేసిన జనం కూడా షర్మిలనే వైఎస్ వారసురాలిగా గుర్తిస్తున్నరన్న అభిప్రాయం పెరుగుతుంది. ఇది కచ్చితంగా వైసీపీ ఉనికి పి ప్రమాదంలో నెట్టివేయడమే. దీంతో కాంగ్రెస్ గత వైభవానికి నాంది వాచకం కావాలన్న వ్యూహంతోనే పార్టీ సీనియర్ల సూచనలతో షర్మిల అడుగులు వేస్తున్నట్లుగా కనిపిస్తోందని చెబుతున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ ఓ ప్రత్యేక వ్యూహంతోనే రాజకీయం చేస్తున్నట్లుగా కనిపిస్తోంది. షర్మిల ప్రత్యేకంగా ఓ బ్యాకప్ టీముని ఏర్పాటు చేసుకుని కీలకమైన నియోజకవర్గాల్లో అవకాశం ఉన్న చోట ప్రభావం చూపే నాయకుల్ని ఆకర్షించి మరీ టిక్కెట్లు ఇచ్చేందు కు వెనుకాడటం లేదు. ఇప్పటికి నలుగురు ఎమ్మెల్యేలు, ఓ కేంద్ర మాజీ మంత్రి వైసీపీలోనుంచి కాంగ్రెస్‌లో చేరి అసెంబ్లీకి పోటీ చేస్తు న్నారు. ఎమ్మెల్యేలంతా దళితులే కావటం గమనార్హం. అంతే కాదు నియోజకవర్గాల్లో అభ్యర్థులుగా ఖరారు చేసిన వారిలో చాలా మంది తమ తమ సామాజికవర్గాల్లో అంతో ఇంతో పట్టున్నవారే. పైగా ఆర్థికంగానూ బలంగా ఉండే వారిని ఎంపిక చేసుకున్నారు. నంది కొట్కూరు నుంచి ఆర్థర్, చింతలపూడి నుంచి ఎలీజా, పూతలపట్టు నుంచి ఎంఎస్ బాబు, పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు కాంగ్రెస్ లో చేరారు. వీరంతా ఒకప్పుడు వైసీపీకి వీర విధేయులు. జగనన్న చెప్పిందే వేదంగా ఉండే నేతలు. వైసిపిలో మీకు మార్కులు తక్కువ వచ్చాయి, మీకు టిక్కెట్ లేదంటూ జగన్ చాలా రోజులక్రితం చెప్పినా చాలా రోజులు పార్టీని వీడలేదు. టిక్కెట్ ఇవ్వకపోయినా చాలా రోజులుగా సైలెంట్‌గా ఉన్న తర్వాత షర్మిల టీం చర్చలు జరిపి వీరిని పోటీకి అంగీకరింప చేసింది. ఇక కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి ..జగన్ పై తీవ్ర ఆరోపణలు చేసి కాంగ్రెస్ లో చేరి.. టెక్కలి నుంచి పోటీ చేయడానికి సిద్ధమయ్యారు.

ఇలా కనీసం 30 నుంచి 40 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ బలమైన అభ్యర్థుల్ని నిలబెడుతోంది. అయితే వీరి బలం గెలవడానికి సరిపోదు. కానీ వైసిపిని ఓడించడానికి ఉపయోగపడుతుంది. కాంగ్రెస్ పార్టీకి గత ఎన్నికల్లో ఏ స్థానంలోనూ నోటాను మించి ఓట్లు రాలేదు. కానీ ఈ సారి షర్మిల ప్రభావం గట్టిగా కనిపించనుం దన్నది యదార్థం. కీలకమైన స్థానాల్లో పది నుంచి పదిహేను వేల ఓట్లు చీలిస్తే పోటీలో ఉన్న కొంత మంది అభ్యర్థుల జాతకాలు తారుమారు అవుతాయి. అంత బలం చూపించే వారినే అభ్యర్థులుగా ఖరారు చేశారన్నది వాస్తవం.

ఇక ఏపికి పొరుగున కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలలో కాంగ్రెస్ ప్రభు త్వాలు ఉన్నాయి. అక్కడ్నుంచి ఏపీ కాంగ్రెస్ పార్టీకి కచ్చితమైన సాయం అందుతోంది. కర్ణాటక నుంచి కూడా సహకారం అందు తోం దని చెబుతున్నారు. అన్నీ కలసి వస్తే షర్మిల కాంగ్రెస్ పార్టీ ఉనికిని ఏపీలో బలంగా చాటే అవకాశాలు కనిపిస్తున్నాయి. రేవంత్ రెడ్డి.. ఏపిలో కాంగ్రెస్ పార్టీ జవసత్వాలు పుంజుకునేలా ప్రయత్నాలు ఆరంభించారు. పీసీసీ చీఫ్ గా షర్మిల బాధ్యతుల తీసుకుంటే తాను పూర్తి స్థాయిలో సహకరిస్తానని గతంలో రేవంత్ ప్రకటించారు. ఆ ప్రకారం ఆపరేషన్ నిర్వహిస్తునే విశాఖ బహిరంగసభలో రేవంత్ మాటల తూటాలకు జనం నుంచి మంచి స్పందన వచ్చింది. ఆయన ప్రసంగం అనేక చర్చలకూ దారి తీసింది. దీంతో కాంగ్రెస్ పార్టీ చీల్చే ప్రతి ఓటు వైసీపీకి లాసే అన్న భావన ఇప్పుడు పంకా పార్టీ లోనూ కనిపిస్తోంది. అయితే కాంగ్రెస్ టీడీపీకి ఎలా మేలు చేసిన ట్ల న్న దౌటానుమానాలు వ్యక్తమవుతున్నాయి. అదే రాజకీయం... కాంగ్రెస్ ఎన్ని ఓట్లు చీలిస్తే.. వైసీపీకి అంత డ్యామేజ్. ప్రజల సానుభూతి లభించి.. కడపలో సంచలనం సృష్టిస్తే.. ఇక తిరుగు ఉం దదని అనుకోవచ్చు.

# విజ్ఞాన వెలుగులో సాహిత్య ప్రయాణం



పుస్తకం అక్షరాల వెలుగు లోకాన్ని చైతన్యం చేస్తుంది. ఒక్కో పుస్తకం ఒక మహాసముద్ర, మనుషులలో జ్ఞాన రత్నాలను నింపి, మనుషులకు విజ్ఞాన ఆహారమవుతుంది పుస్తకం. కథలు కవితలు నవలలు నాటకాలు చరిత్ర శాస్త్రం తత్వం అన్ని రకాలు పుస్తకాలు ప్రతి ఒక్కరికి ఏదో ఒక రకమైన విజ్ఞానాన్ని వినయాన్ని విధేయతను నేర్పిస్తుంది జీవితాన్ని నడిపిస్తుంది పుస్తకం. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 23న ప్రపంచ పుస్తక దినోత్సవాన్ని జరుపుకుంటాము. ఈ రోజున పుస్తకాల ప్రాముఖ్యతను గుర్తుచేసుకోవడమే కాకుండా, వాటిని చదవడం, వాటి గురించి మాట్లాడటం, వాటిని ఇతరులతో పంచుకోవడం కూడా జరుపుకుంటాము. పురాతన కాలం నుండి మానవులు జ్ఞానాన్ని భద్రపరచడానికి, పంచుకోవడానికి పుస్తకాలను ఉపయోగిస్తున్నారు. మట్టి పలక, రాతి శాసనాలు, కాగితం వంటి వివిధ రూపాలలో పుస్తకాలు వికసించాయి. ముద్రాణ యంత్రం ఆవిష్కరణతో పుస్తకాలు మరింత అందుబాటులోకి వచ్చాయి. జ్ఞానాన్ని విస్తృతంగా వ్యాప్తి చేయడానికి దోహదపడుతున్నాయి.

ఈ పుస్తక దినోత్సవం 1995లో యునెస్కో ద్వారా ప్రారంభించబడింది. ముగ్గురు గొప్ప సాహిత్యకారుల జన్మదినాలను ఒకే రోజు జరుపుకోవడం దీనికి ప్రేరణ. వారు,విలియం షేక్స్పియర్, (ఇంగ్లాండ్)మిగ్యుల్ డి సెర్వాన్టెస్ (స్పెయిన్),ఇంకా గార్సిలాసో డి లా వేగా (పెరూ) ప్రపంచవ్యాప్తంగా వందకి పైగా దేశాలు ఈ పుస్తక దినోత్సవం జరుపుకుంటున్నాయి. పుస్తకాలు జ్ఞాన భాండారాలు. అవి మనల్ని వివిధ ప్రపంచాలకు తీసుకెళ్లి, కొత్త ఆలోచనలను పరిచయం చేస్తాయి, మనల్ని వినోదింపజేస్తాయి. మరియు మనల్ని మెరుగైన వ్యక్తులుగా మార్చడంలో సహాయపడతాయి. అవి చరిత్ర, సాహిత్యం, శాస్త్రం, కళలు మరియు మరెన్నో అంశాలపై సమాచారాన్ని అందిస్తాయి.

ఈ డిజిటల్ యుగంలో కూడా, పుస్తకాలు తమ ప్రాముఖ్యతను కోల్పోలేదు. అవి ఇప్పటికీ మన జీవితాలలో ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. పుస్తకాలు చదవడం వల్ల మనకు లభించే అనేక ప్రయోజనాలు ఉన్నాయి. జ్ఞానం పెరుగుతుంది పుస్తకాలు చదవడం వల్ల మనకు వివిధ అంశాలపై జ్ఞానం పెరుగుతుంది. అభిజ్ఞా నైపుణ్యాలు మెరుగుపడతాయి పుస్తకాలు చదవడం వల్ల మన జ్ఞాపకశక్తి, ఏకాగ్రత మరియు సమస్య పరిష్కార నైపుణ్యాలు మెరుగుపడతాయి. ఊహాశక్తి పెరుగుతుంది పుస్తకాలు చదవడం వల్ల మన ఊహాశక్తి పెరుగుతుంది మరియు మనం కొత్త ఆలోచనలను అభివృద్ధి చేయడానికి సహాయపడుతుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది పుస్తకాలు చదవడం వల్ల మనకు ఒత్తిడి తగ్గుతుంది మరియు విశ్రాంతి తీసుకోవడానికి సహాయపడుతుంది. మనో వికాసం పెరుగుతుంది. పుస్తకాలు చదవడం వల్ల మనం మరింత సానుభూతి, అవగాహన మరియు సహనంతో ఉండటానికి సహాయపడుతుంది.

పుస్తకాలు వివిధ రంగాలలో జ్ఞానాన్ని సమాచారాన్ని అందిస్తాయి. చరిత్ర, శాస్త్రం, సాహిత్యం, కళలు, తత్తశాస్త్రం, ఇంకా ఎన్నో రకాల అంశాలపై పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. పుస్తకాలు కల్పనా శక్తిని పెంపొందిస్తాయి. మనల్ని కొత్త ప్రపంచాలకు తీసుకెళ్లి మన కల్పనా శక్తిని విస్తృతం చేస్తాయి. కథలు, నవలలు, కవితలు, మనల్ని ఊహా లోకంలోకి తీసుకెళ్లి మన జీవితాన్ని మరింత సూసంపన్నం చేస్తాయి. పుస్తకాలు మనకు వివిధ దృక్కోణాలను, ఆలోచనలను అందిస్తాయి. దీని ద్వారా మనకు విమర్శనాత్మక ఆలోచన నైపుణ్యాలు పెరుగుతాయి. ఒత్తిడితో కూడిన జీవితంలో పుస్తకాలు మనకు ఒక విశ్రాంతిని అందిస్తాయి. ఒక మంచి పుస్తకం చదువుతున్నప్పుడు మనం మన బాధలను మరిచిపోయి ఒక కొత్త ప్రపంచంలో మునిగిపోతాము. పుస్తకాలు మనకు సమాజం, సంస్కృతి, ప్రపంచం గురించి మరింత అవగాహన కల్పిస్తాయి. ఇతరుల జీవితాలను అనుభవాలను తెలుసుకోవడా నికి పుస్తకాలు ఒక మార్గాన్ని అందిస్తాయి. భారతదేశంలో పుస్తక దినోత్సవం వివిధ రకాలుగా జరుపుకుంటాము. పుస్తక ప్రదర్శనలు,సదస్సులు, రచయితలతో, పాఠకులతో సంభాషణలు, పుస్తక పఠన పోటీలు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. పాఠశాలలు, కళాశాలలో ,గ్రంథాలయాలు పుస్తకాలపై అవగాహన పెంపొందించడానికి ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తుంటాయి. పుస్తకాలను కొని చదవడం ప్రారంభించండి. మీ స్నేహితులకు, కుటుంబ సభ్యులకు, బంధువులకు, పుస్తకాలను బహుమతిగా ఇవ్వండి. స్థానిక గ్రంథాలయాలకు వెళ్లి పుస్తకాలను చదవండి. పుస్తకాలు పట్ల నీకున్న ప్రేమని అభిమా నాన్ని సోషల్ మీడియాలో పంచుకోండి. పుస్తకాల రచయితలకు ప్రచురణార్థులకు మద్దతుగా ఉండండి. పుస్తకాలు మన జీవితంలో ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. అవి మన ఈ విద్యావంతులుగా మార్చడా నికి మన జీవితాలను మెరుగుపరచుకోవడానికి ఉపయోగ పడతాయి. కాబట్టి పుస్తకాలు చదవడానికి కొంత సమయాన్నికేటాయించుకుందాం. మన జీవితాలతో మన సమాజాన్ని మెరుగుపరుచుకుందాం.

**(ఏప్రిల్ 23 ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా)**

**పూసపాటి వేదాద్రి , 9912197694**

# అజ్ఞానాన్ని ప్రోది చేస్తున్న ప్రభుత్వం

■ అశాస్త్రీయమైన భావజాలం పదేపదే ప్రసారం ■ అవిద్య , అజ్ఞానం దేశ పురోగతికి ప్రతిబంధకం ■ మూఢనమ్మకాలు పెంచి పోషిస్తున్న పాలకులు ■ ఆధిపత్య ఎజెండా తో చారిత్రక మరియు శాస్త్రీయ వాస్తవాల తొలగింపు ■ డార్విన్ సిద్ధాంతం సిలబస్ నుండి తొలగించడం శోచనీయం



డా. ముచ్చుకోట. సురేష్ బాబు
99899 88912

కొవొత్తులు వెలిగించండి కరోనా పారద్రోలండి, చప్పట్లు కొట్టండి, ప్లేట్లు స్పూన్లు గెరిటలతో గెట్టిగా శబ్దాలు చేయండి వైరస్ ను పారద్రోలండి. కషాయాలు త్రాగండి, పూజలు చేయండి పౌష్టికాహార లోపాన్ని పారద్రోలండి. భవ్య రామమందిరం సూర్య తిలకం దర్శించండి పునీతులవ్వండి అశాస్త్రీయమైన భావజాలాన్ని ప్రసార మాధ్యమాలు పుంఖాను పుంఖాలుగా ప్రచారం చేస్తూ శాస్త్రీయ స్పృహ లేని, నైపుణ్యం లేని సమాజాన్ని తయారు చేస్తున్నారు. దేశ పురోగతికి ప్రతిబంధకాలైన అవిద్య అజ్ఞానం మూఢనమ్మకాలు పెంచి పోషిస్తున్నారు మోడీ అతని సైద్ధాంతిక గురువు, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్, రాజ్యాంగపరంగా లౌకిక భారతదేశాన్ని హిందూ రాజ్యంతో భర్తీ చేయాలని వారి రాజకీయ లక్ష్యంతో సరి పోయే భారతదేశ పాఠ్యపుస్తకాలను సవరించాలని చాలా కాలంగా ప్రచారం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం హిందూ ఆధిపత్య ఎజెండా ను అనుసరిస్తున్నందుకు పాఠ్యపుస్తకాల నుండి ముఖ్యమైన చారిత్రక మరియు శాస్త్రీయ వాస్తవాలను తొలగిస్తుంది.

రెండవసారి అధికారంలోకి రావడానికి ఒక సంవత్సరం ముందు, అప్పటి విద్యా మంత్రి భారతీయులు హిందూ "ఋషుల" (ఋషుల) వారసు లని, కోతులు కాదని తాను నమ్ముతున్నానని చెప్పారు. 2021-2022 విద్యా సంవత్సరానికి, 9 మరియు 10వ తరగతి విద్యార్థులకు పరీక్షల సిలబస్ నుంచి డార్విన్ సిద్ధాంతం సిలబస్ నుండి తొలగించబడింది. 2022-2023 నాటికి, పాఠశాల పాఠ్యపుస్తకాల నుండి పరిణామం యొక్క అంశం పూర్తిగా తొలగించబడింది .ఇప్పుడు, లక్షలాది మంది పాఠశాల విద్యార్థులకు డార్విన్ ఎవరో అతని సిద్ధాంతం ఏమి చెబుతుందో తెలియదు - వారు 11వ తరగతి మరియు 12వ తరగతిలో జీవశాస్త్రాన్ని ఎంచుకుంటే తప్ప. ప్రస్తుత ప్రభుత్వం పాఠశాల పాఠ్యాంశాల విషపూరితం చేయడం ద్వారా భారతదేశం యొక్క నైతికత పై దాడి చేస్తోంది. పాఠ్యపుస్తకాల్లో మార్పులు ఫెడరల్ ఎడ్యుకేషన్ మినిస్ట్రీ ఆధ్వర్యంలోని స్టేట్-రన్ బాడీ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ సూచించింది. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ పాఠ్యపుస్తకాలు పది లక్షల మంది విద్యార్థులు భారతదేశ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ కు అనుబంధంగా ఉన్న 24,000 పాఠశాలలచే సూచించబడ్డాయి. సిబిఎస్సి ప్రపంచవ్యాప్తంగా 26 దేశాల్లో దాదాపు 240 అనుబంధ పాఠశాలలను కలిగి ఉంది. అంతే కాకుండా, భారత దేశంలో 14 రాష్ట్రాలలో కనీసం 19 పాఠశాల బోర్డులు తరగతి గదులలో ఎన్సీఈఆర్టీ పుస్తకాలను ఉపయోగి స్తాయి. డార్విన్ పరిణామ సిద్ధాంతాన్ని పుస్తకాల నుండి తొలగించ డానికి ఎన్సీఆర్టీ యొక్క చర్యను సైన్స్ కమ్యూనిటీ తీవ్రంగా వ్యతిరేకిం చింది 'ట్రావెస్టీ ఆఫ్ ఎడ్యుకేషన్' శాస్త్రవేత్తలు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు సంతకం చేసిన బహిరంగ లేఖలో, ఈ ప్రాథమిక ఆవిష్కరణకు గురికాకుండా ఉంటే విద్యార్థుల ఆలోచనా విధానం 'తీవ్రమైన వైకల్యానికి గురవుతుంది' అని పేర్కొంది. సైన్స్ పాఠ్యపుస్తకాల నుండి ముఖ్యమైన అధ్యాయాన్ని తొలగించడం "విద్యకు అపహాస్యం" అని పేర్కొంటూ, దేశవ్యాప్తంగా1,800 మంది శాస్త్రవేత్తలు, ఉపా ధ్యాయులు, అధ్యాపకులు మరియు సైన్స్ ప్రముఖులు బహిరంగ లేఖ రాశారు. శాస్త్రీయ నిగ్రహాన్ని హేతుబద్ధమైన ప్రపంచ దృక్పథాన్ని నిర్మించడంలో పరిణామ ప్రక్రియపై అవగాహన కీలకం. డార్విన్ యొక్క శ్రమతో కూడిన పరిశీలనలు అలాగే అతని నిశితమైన అంతర్దృష్టి అతనిని సహజ ఎంపిక సిద్ధాంతానికి దారితీసింది, సైన్స్ ప్రక్రియ విమర్శనాత్మక ఆలోచన యొక్క ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తుంది. బిజెపి మరియు ఇతర ఆర్ఎస్ఎస్ అనుబంధ హిందూ గ్రూపులు భారతదేశంలోని 14 శాతం జనాభా కలిగిన 200 మిలియన్ల ముస్లింలను అట్టడుగున ఉంచే ప్రచారాన్ని నిర్వహిస్తున్నాయి.

భారత ఉపఖండానికి శతాబ్దాలుగా ముస్లింలు పరిపాలించారనే చారిత్రక వాస్తవాన్ని తిరస్కరించడం, హిందూ పీడన యొక్క ప్రత్యామ్నాయ చరిత్ర సృష్టించడం ద్వారా ఆనాటి ముస్లిం పాలకులను రాక్షసులను చేయడం - ఆ ప్రచారం లోని ప్రధాన అంశాలు. అదే ప్రచారంలో భాగంగా, 16వ మరియు 19వ శతాబ్దాల మధ్య ఉపఖండాన్ని పాలించిన మొఘలుల ప్రస్తావనలు కూడా చరిత్ర పాఠ్యపుస్తకాల నుండి తొలగించబడ్డాయి. ఎన్సీఆర్టీ పాఠ్యపుస్తకాలను హేతుబద్ధీకరణ పేరుతో 7వ తరగతి చరిత్ర పాఠ్యపుస్తకం నుండి మాములుకులు, తుగ్లక్లు, ఖిల్జీలు వంటి ఢిల్లీ సుల్తానేట్ పాలకులను సూచించే అనేక పేజీలను తొలగించింది. ఇది మొఘల్ చక్రవర్తుల మైలురాళ్ళు మరియు విజయాలను వివరంగా వివరించే రెండు పేజీల పట్టికను కూడా తొలగించింది. ఇదే తరహాలో, ఢిల్లీ సుల్తానేట్ విస్తరణ గురించి మాట్లాడే మూడు పేజీలు మరియు "మసీదు" (మసీదు) గురించి వివరంగా వివరించే విభాగం కూడా తొలగించబడ్డాయి. కింగ్స్ అండ్ క్రానికల్స్, ది మొఘల్ కోర్ట్స్ అనే అధ్యాయం, అక్బర్ నామా మరియు బాద్షా నామాతో సహా మొఘల్-యుగం మాన్యుస్క్రిప్ట్‌ల గురించి 12వ తరగతి చరిత్ర పాఠ్యపుస్తకం నుండి తొలగించబడింది. అయోధ్యలో రామ నవమి సందర్భంగా 'సూర్య తిలకం' అని పిలువబడే సూర్యకాంతి కిరణంతో రామ్ లల్లా విగ్రహం నుదుటిపై అభిషేకం చేయడంతో ఒక విశిష్ట ఘట్టాన్ని శాస్త్రజ్ఞులు ఏర్పాటు చేశారు. అత్యాధునిక శాస్త్రీయ నైపుణ్యాన్ని ఉపయోగించి, 5.8 సెంటీమీటర్ల కాంతి పుంజం రాముడి నుదిటిపై తాకింది. ఈ అద్భుతమైన దృగ్విషయాన్ని సాధించడానికి, ఒక ప్రత్యేక పరికరం రూపొందించబడింది.

రామ మందిరంలో ఉన్న పది మంది భారతీయ శాస్త్రవేత్తల బృందం రామనవమి నాడు ఈ పవిత్రమైన కార్యక్రమాన్ని విజయవంతం చేసింది. మధ్యాహ్నం 12 గంటల నుండి దాదాపు 3 నుండి 3.5 నిమిషాల వరకు, అద్దాలు మరియు లెన్స్‌ల కలయికను ఉపయోగించి సూర్యకాంతి ఖచ్చితంగా విగ్రహం నుదుటిపైకి మళ్లించబడింది. బలరాముని పై 'సూర్య తిలకం ' అంటూ బ్రాహ్మణ వాద శక్తులు సైన్సు ను దైవ మహత్తుగా అబద్ధపు కథలకు తెర లేపగా , మత రాజకీయం ఆధారంగా పని చేసే బీజేపీ ఎన్నికల కోసం వాడుకోవడం సిగ్గు చేటైన విషయం. విగ్రహాల పైన సూర్యకాంతి ప్రసరింప చేయడం దేశంలో కొత్త ఏమి కాదు ఎల్లోరా గుహల్లోని 10వగుహలో ధర్మచక్రముద్రలో వున్న బుద్ధుడి మొహమ్మీద కాంతి ప్రసరించే ఏర్పాటు 7వశతాబ్దంలో ఏర్పాటు చేశారు. ఇతర మతాలు సైతం ఎల్లోరా లో వున్న విధంగా వివిధ రాష్ట్రంలో సూర్యకిరణాలు పడే ఏర్పాట్లు చేశారు .వీరంతా సైన్స్ ను ఉపయోగించుకొని రాతి విగ్రహాలకు అద్భుత మహత్తులుగా ప్రచారం చేస్తున్నారు. గుడి కట్టింది విగ్రహం చేసిందీ విగ్రహానికి పూజలు అభిషేకాలు చేసేది మనిషి. గుడి నిర్మాణానికి అవసరమైన సైన్స్ అండ్ టెక్నాలజీ నీ మనుషులు సృష్టించిందే. ఆ గుడి మీద వచ్చే ప్రత్యక్ష పరోక్ష ఆర్థిక లాభం పొందేది మాత్రం పురోహితులు వ్యాపారులు .గుడి పేరుతో రాజకీయ వ్యాపారం చేసేది మాత్రం మత పార్టీ అయిన బీజేపీ పార్టీ. గుడి పేరుతో ఆర్థిక రాజకీయ సాంస్కృతిక దోపిడికి గురయ్యేది మాత్రం శ్రామిక ప్రజలు. మత బోధనలన్నీ శాస్త్ర, సాంకేతిక విజ్ఞానానికి వ్యతిరేకమైనవే. వారి మొదటి అవసరం శ్రామిక ప్రజలను మతం అనే మత్తు మందుతో దోపిడీ వర్గం దోపిడీని ప్రశ్నించకుండా ,ఐక్యం కాకుండా చేయడం అనే లక్ష్యము దాగి ఉన్నది.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## 25న అమిత్ షా రాష్ట్రానికి రాక



తెలంగాణ బ్యూరో ప్రతినిధి ఈనెల 25వ తేదీన కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాష్ట్రానికి రానున్నట్లు బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ప్రకటనలో తెలిపారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం సిద్దిపేట లో బహిరంగ సభ లో పాల్గొంటారని తెలిపారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పర్యటన ఈనెల 25న ఉదయం 11 గంటలకు మెదక్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో సిద్దిపేట లో బహిరంగ సభ జరగనుంది. ఈ బహిరంగ సభలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర పర్యాటక సాంస్కృతిక ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి, బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, బిజెపి పార్లమెంటరీ బోర్డు సభ్యులు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కే లక్ష్మణ్, బిజెపి తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ఇంచార్జ్ అభయ్ పాటిల్, మెదక్ పార్లమెంట్ అభ్యర్థి శ్రీ ఎం రఘునందన్ రావు తదితరులు పాల్గొంటారని పేర్కొన్నారు.

## ఈ నెల 24న తెలంగాణ ఇంటర్ ఫలితాలు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ ఇంటర్ ఫలితాల విడుదలపై ఇంటర్మీడియట్ బోర్డు కీలక ప్రకటన చేసింది. ఈ నెల 24వ తేదీన ఉదయం 11 గంటలకు హైదరాబాద్లో ఫలితాలను విద్యాశాఖ సెక్రటరీ విడుదల చేస్తారని ప్రకటించింది. ఒకేసారి ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ ఫలితాలు విడుదల చేస్తామని బోర్డు అధికారులు తెలిపారు. ఇక ఈ ఏడాది దాదాపు 9.80 లక్షల మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాశారు. ఇందులో 4.78 లక్షల మంది ప్రథమ సంవత్సరం విద్యార్థులు ఉంటే.. 4 లక్షలకు పైగా ద్వితీయ సంవత్సరం స్టూడెంట్స్ ఉన్నారు. వీరందరూ పరీక్ష ఫలితాల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# హస్తం పార్టీది మావో తరహా రాజకీయాలు

- కాంగ్రెస్పై మరోసారి విరుచుకు పడ్డ ప్రధాని మోడీ
- అలీఘర్ సభలో కాంగ్రెస్, ఇండియా కూటమిపై విసుర్లు
- ముస్లింలతో కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయాలు
- గతంలో బాంబు పేలుళ్లు సాధారణమైపోయేవి



లక్నో:లోక్సభ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ దూకుడు పెంచారు. రాజస్థాన్ ప్రచారంలో ఆదివారం(ఏప్రిల్ 21) చేసిన వ్యాఖ్యలపై ఒక పక్క దుమారం కొనసాగుతుండగానే ఉత్తరప్రదేశ్లోని అలీఘర్లో సోమవారం మోదీ మళ్లీ అదే తరహాలో ప్రసంగించి కాంగ్రెస్, ఇండియా కూటమిపై విరుచుకుపడ్డారు.కాంగ్రెస్ మావోయిస్టుల తరహాలో ఆలోచిస్తోందని మండిపడ్డారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే ప్రజల సంపదనంతా లాక్కుంటారని మోదీ హెచ్చరించారు. ప్రజల సంపద లాక్కునే విషయాన్ని కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలోనే పెట్టిందని చెప్పారు. ముస్లింలతో కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయాలు చేసింది తప్ప వారి ఆర్థిక స్థితిగతులను ఏ మాత్రం మార్చలేదని విమర్శించారు. గతంహెచ్చరిక ప్రకటనలు జారీ చేసేవారని గుర్తు చేశారు.ప్రస్తుతం అలాంటివేవీ లేవన్నారు. దీనికి మోదీ,యోగి మ్యాజిక్కే కారణమన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మేనిఫెస్టోపై మరోసారి తీవ్ర విమర్శలు చేశారు.

మహిళల దగ్గర ఉన్న బంగారాన్ని లాక్కుంటామని కాంగ్రెస్ ఎన్నికల హామీ ఇచ్చిందని మోదీ ఆరోపించారు. కాంగ్రెస్కు గెలిస్తే దేశ ప్రజల సంపదను లాక్కుంటారని హెచ్చరించారు. అలీఘడ్ అంటే ఒకప్పుడు సీరియల్ పేలుళ్లకు మారుపేరుగా ఉండేదన్నారు ఇప్పుడు. యోగి పాలనలో ఇప్పుడు యూపీ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ.. కాంగ్రెస్, సమాజ్వాదీ (ఎస్పీ) పార్టీలపై విరుకుపడ్డారు. ఈ రెండు పార్టీలు ఎప్పుడూ బుజ్జగింపు రాజకీయాలు చేస్తూ పబ్బం గడిపాయని.. ముస్లింల అభివృద్ధి కోసం పాటుపడలేదంటూ మండిపడ్డారు. ముస్లింల రాజకీయ, సామాజిక, ఆర్థిక అభ్యున్నతి కోసం నేను ఏనాడూ ఏమీ చేయలేదని అణగారిన ముస్లింల దుస్థితిపై చర్చిస్తే వారి వెంట్రుకలు నిక్కబొడుచుకుంటాయంటూ పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీ వారికి ఇచ్చే ఫలాలన్నింటిని లాక్కుందని.. ముస్లింలు దుర్భర పరిస్థితులలో జీవించవలసి వచ్చిందంటూ పేర్కొన్నారు. ట్రిపుల్ తలాఖ్ రద్దు చేసిన ముస్లిం మహిళలకు న్యాయం చేశామని మోదీ పేర్కొన్నారు. గత పది సంవత్సరాలలో ముస్లింల అభ్యున్నతికి పాటుపడ్డామని మోదీ గుర్తుచేశారు. ట్రిపుల్ తలాక్ బాధితులైన చాలా మంది కూతుళ్ల జీవితాలు నాశనమయ్యాయి. ఇప్పుడు ట్రిపుల్ తలాక్కు వ్యతిరేకంగా చట్టం చేసి వారి జీవితాలకు భద్రత కల్పించామన్నారు. నేడు, భారతదేశం హజ్ కోటా పెరగడమే కాకుండా వీసా నియమాలు కూడా సులభతరం చేశామన్నారు. పురుషుడు లేకుండా హజ్కు వెళ్లేందుకు కూడా ప్రభుత్వం మహిళలను అనుమతించిందన్నారు. ఈ రోజుల్లో నేను గత 10 సంవత్సరాలలో చేసినది కేవలం ట్రైలర్ మాత్రమేనని.. ఇంకా చాలా పని ఉందన్నారు. తాను ఇంత మాట్లాడినా.. ఎస్పీ, కాంగ్రెస్ వాళ్లకు ఏమీ అర్థం కావడం లేదంటూ దుయ్యబట్టారు. ఇప్పటికే.. ఇండియా కూటమి సభ్యులు చాలా నిరాశలో మునిగిపోయారని, వారికి భవిష్యత్తు వైపు చూసే ధైర్యం లేదని మోదీ పేర్కొన్నారు. అభివృద్ధి చెందిన భారతదేశం గురించి మోదీ ఎందుకు మాట్లాడతారు అంటున్నారు.. భారతదేశాన్ని మూడవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా మార్చడం గురించి ఎందుకు గుర్తుచేయరన్నారు. ఈ వ్యక్తులు తమ కుటుంబం, అధికారం కోసం దురాశతో ప్రజలను మోసగించడం తప్ప ఏమీ చేయరంటూ ఫైర్ అయ్యారు. కాగా, చొరబాటుదారులకు సంపదను పంచాలని కాంగ్రెస్ చూస్తోందని ముస్లింలను ఉద్దేశించి రాజస్థాన్లో మోదీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర రాజకీయ దుమారాన్ని రేపాయి.

# లోక్సభ ఎన్నికలలో బిజేపి బోణీ

- సూరత్ సీటు బీజేపీ అభ్యర్థి ఏకగ్రీవం
- కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్ తిరస్కరణ
- నామినేషన్లు ఉపసంహరించుకున్న స్వతంత్ర అభ్యర్థులు
- ముఖేష్ దలాల్ను విజేతగా ప్రకటించిన ఎన్నికల అధికారులు



లక్నో . .. ఎన్నికల ముందే బీజేపీ తొలి లోక్ సభ సీటు గెలుచుకొని సంచలనం సృష్టించింది.. ఇప్పటికే అరుణాచల్ ప్రదేశ్లోని ఐదు అసెంబ్లీ స్థానాలను ఏకగ్రీవంగా కైవసం చేసుకున్న కాషాయ పార్టీ.. తాజాగా.. లోక్ సభ ఎన్నికలు ముంగట ఒక స్థానాన్ని ఏకగ్రీవంగా గెలుచుకొని బోణి కొట్టింది. లోక్ సభ ఎన్నికల ఫలితాలకు ముందే.. సూరత్ లోక్సభ స్థానం చరిత్ర సృష్టించింది.. గుజరాత్లోని 26 లోక్ సభ స్థానాల్లో ఒకదానిని బీజేపీ కైవసం చేసుకుంది. ఎన్నికలకు ముందే సూరత్ సీటు బీజేపీ ఖాతాలో చేరింది. బీజేపీ అభ్యర్థి ముఖేష్ దలాల్ ఏకగ్రీవంగా విజయం సాధించారు. వాస్తవానికి, సూరత్లో కాంగ్రెస్ అభ్యర్థి నీలేష్ కుంభానీ సమర్పించిన బీ ఫారంను ఎలన్నికల సంఘం తిరస్కరించింది. ఆ తర్వాత స్వతంత్ర అభ్యర్థులందరూ సోమవారం తమ తమ నామినేషన్ ఫారమ్లను ఉపసంహరించుకున్నారు. దీంతో ఈ సీటును పోటీ లేనిదిగా ప్రకటించారు ఎన్నికల అధికారులు.. సూరత్లో బీజేపీకి వ్యతిరేకంగా పోటీ చేసే 8 మంది అభ్యర్థుల్లో 7 మంది తమ ఫారమ్లను ఉపసంహరించుకున్నారు. దీంతో బీజేపీకి చెందిన ముఖేష్ దలాల్ను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. చివరగా, బహుజన్ సమాజ్ పార్టీకి చెందిన ప్యారేలాల్ భారతి బీ ఫారమ్ను ఉపసంహరించుకున్నారు. ఆ తర్వాత ముఖేష్ దలాల్ను విజేతగా ప్రకటించారు. బీజేపీకి చెందిన ముఖేష్ దలాల్కు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సీఆర్ పాటిల్ అభినందనలు తెలిపారు. సూరత్ లోక్సభ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి నీలేష్ కుంభాని నామినేషన్ ఫారమ్ దాఖలు చేశారు.

అందులో ముగ్గురు ప్రతిపాదిత అభ్యర్థులతో సంతకాలు చేశారు. అయితే నామనేషన్ పత్రాల్లో పేర్కొన్న సంతకాలు తమవి కావంటూ జిల్లా ఎన్నికల అధికారికి మరో అఫిడవిట్ సమర్పించారు. ఈ నేపథ్యంలో ఫారమ్ దాఖలు చేసిన మూడు రోజుల వరకు హైడ్రామా నెలకొంది. కాంగ్రెస్ అభ్యర్థి నీలేష్ కుంభాని ప్రతిపాదకులుగా అతని బావమరిది జగదీష్ సవాలియా, అతని మేనల్లుడు ధ్రూవిన్ ధమేలియా, భాగస్వామి రమేష్ పొల్లారా అభ్యర్థనను కూడా ఎన్నికల అధికారి వీడియో రికార్డింగ్ చేశారు. ప్రతిపాదకుల వాదనను అనుసరించి, ఎన్నికల అధికారి కాంగ్రెస్ అభ్యర్థి నీలేష్ కుంభానీకి సమాధానం ఇవ్వడానికి ఒక రోజు సమయం ఇచ్చారు. ఎన్నికల అధికారికి సమాధానమివ్వడానికి కాంగ్రెస్ అభ్యర్థి నీలేష్ కుంభానీ తన న్యాయవాదితో వచ్చారు. అయితే ముగ్గురు ప్రతిపాదకులలో ఒక్కరు కూడా హాజరుకాలేదు. దీంతో అతని నామినేషన్ పత్రాలను తిరస్కరిస్తున్నట్లు రిటర్నింగ్ అధికారి ఎన్నికల అధికారికి అఫిడవిట్ సమర్పించారు. గుజరాత్లోని మొత్తం 26 లోక్సభ స్థానాలకు మూడో విడతలో భాగంగా మే 7వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పుడు సూరత్లో ముకేశ్ దలాల్ ఎన్నికను ఏకగ్రీవం కావడంతో . ఈ స్థానానికి పోలింగ్ నిర్వహించాల్సిన అవసరం లేదు.

## ఎన్నికల వ్యవస్థ తెచ్చిందే నెహ్రూ



తెలంగాణ బ్యూరోప్రతినిధిః రామాయణం.. మహాభారతం చరిత్ర ఎలాగా ఉందో.. స్వతంత్రము తర్వాత గాంధీ కుటుంబంది అలాంటి చరిత్ర అని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జగ్గారెడ్డి అన్నారు. సోమవారం గాంధీ భవన్లో మీడియాతో ఆయన మాట్లాడారు. గాంధీ... నెహ్రూలు రక్తపాతం లేకుండా శాంతి మార్గమే మంచి మార్గం అని నమ్మినవారు. నెహ్రూ 16 ఏండ్లు జైలు జీవితం గడిపారు. స్వాతంత్రం వచ్చిన తరువాత ఏకగ్రీవంగా నెహ్రూ మొదటి ప్రధానిని చేశారు ప్రజలు ఎన్నికల వ్యవస్థ తెచ్చిందే నెహ్రూ..బీజేపీ నేతలు కాదంటారా..? ఈ చరిత్రని కాదనే శక్తి బీజేపీ నేతలకు ఉందా..? ప్రధాని మోడీ..అమిత్ షా అప్పుడు వుట్టనే లేదు కిషన్ రెడ్డి.. బండి సంజయ్ నిన్న..మొన్న వుట్టినోళ్లే..! దేశంలో ఆకలి చావులు ఉండొద్దని.. ప్రాజెక్టులు కట్టిన చరిత్ర నెహ్రూదని చెప్పారు. నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టు లు కట్టింది నెహ్రూనే కేసీఆర్.. కేటీఆర్..హరీష్ మాట్లాడతరు.. కాంగ్రెస్ ఎం చేసింది అని ఇవన్నీ వాళ్లకు కనపడదా అని జగ్గారెడ్డి ప్రశ్నించారు.

## రాజ్యాంగంలో అందరికీ సమాన హక్కులు ఉంటాయి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః రాజ్యాంగంలో అందరికీ సమాన హక్కులు ఉంటాయని మాజీ పీసీసీ అధ్యక్షుడు వీ హన్మంతా రావు అన్నారు. సోమవారం ఆయన గాంధీ భవన్లో మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ సంపద ను,మహిళల వుస్తెలు.. ముస్లిం లకు పంచుతామనీ అంటున్నారు.

ముస్లిం ఓట్లు బీజేపీ పడవని ఇలా ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతున్నారు.పదేళ్లలో బీజేపీ ఏం చేశావో చెప్పు అని ప్రశ్నించారు. ధరలు పెంచినందుకు.. ఉద్యోగాలను ఇవ్వనందుకు బీజేపీ కి ఓటు వేయాలా..? అన్ని వర్గాలకు న్యాయం చేస్తామని రాహుల్ గాంధీ అంటున్నారు. ప్రధాని మోడీ ఎప్పుడైనా పేదల గురించి మాట్లడావా. రాముడి గుడితో సెంటిమెంట్ ఓట్లు తీసుకోవాలని బీజేపీ చూస్తుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నాం. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీలు తప్పక అమలు చేస్తామని వీహెచ్ స్పష్టం చేశారు.

## కాంగ్రెస్ అంటేనే కరువు, కరెంటు కోతలు

### మాజీ మంత్రి హరీశ్రావు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః కాంగ్రెస్ అంటేనే కరువు, కరెంట్ కోతలు, మంచినీళ్ల కష్టాలు, అవినీతి అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్రావు అన్నారు. సోమవారం నాడు కొండాపూర్లో బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో హరీష్ రావు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మీడియాతో హరీష్ మాట్లాడుతూ... ఆగస్టు 15 లోపు 39 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేయకపోతే రేవంత్ రెడ్డి రాజీనామా చేస్తావా అని సవాల్ విసిరారు. రైతు బంధు పూర్తిగా ఇంకా ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తా అంటూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గ్యారెంటీలే వారి పాలిట భస్మాసురహస్తం అవుతుందని విమర్శించారు.
సీఎం రేవంత్ రెడ్డి తమ అభ్యర్థులను ఎందుకు ఓడించాలో చెప్పాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ను ఓడించడానికి 100 కారణాలు ఉన్నాయన్నారు. రైతు రుణ మాఫీ, రైతు భరోసా, ధాన్యానికి బోనస్, ఆసరా పెన్షన్ పెంపు, మహిళలకు 2500 రూపాయల సహాయం, కల్యాణలక్ష్మికి తులం బంగారం, నిరుద్యోగ భృతిపై మాట తప్పినందుకు కాంగ్రెస్ని ఓడించాలని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి అంటే మాటల కోతలు.. కాంగ్రెస్ అంటే కరెంట్ కోతలని ఎద్దేవా చేశారు. నాలుగున్నర నెలల్లోనే ఏదేదో చేసినట్టు ఓటేయకపోతే పథకాలు బంద్ అవుతాయని ప్రజలను రేవంత్ బ్లాక్ మెయిల్ చేస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతుల ఆత్మహత్యలు మొదలయ్యాయని విమర్శించారు. 2014, 2019 ఎన్నికల్లో రెండు సార్లు దేశంలో కాంగ్రెస్కి ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదని.. ఈ పాలన వద్దని ప్రజలు అనుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు మోత్కుపల్లి నర్సింహులు, హనుమంతరావులే సీఎంని కలవట్లేదని అంటున్నారని చెప్పారు. సీఎం పదవికి అర్థం లేకుండా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని హరీశ్రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## బెంగళూరు చేరిన ఖమ్మం పంచాయితీ

### సీటు కోసం పట్టుబడుతున్న భట్టీ, పొంగులేటి



తెలంగాణ బ్యూరోప్రతినిధి: ఖమ్మం లోక్సభ టికెట్ పంచాయతీ బెంగుళూరు చేరింది. ఖమ్మం సీటు విషయంలో సస్పెన్స్ కొనసాగుతోంది. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం సీటు విషయంలో చాలా పట్టుదలతో ఉన్నారు. తన సోదరుడు ప్రసాద్ రెడ్డికి సీటు కావాలని పట్టుబడుతున్నారు. తన భార్య నందినికి కాకపోతే రాయల నాగేశ్వరరావుకు టికెట్ ఇవ్వాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పట్టుబడుతున్నారు. దీంతో ఈ పంచాయతీ కర్ణాటక డిప్యూటీ సీఎం, కాంగ్రెస్ ట్రబుల్ షూటర్ డీకే శివకుమార్ వద్దకు పంచాయతీ చేరింది. సాయంత్రం లోగా ఖమ్మం సీటు విషయంలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఖమ్మం సీటు విషయం ఎప్పటి నుంచో నలుగుతోంది. ముగ్గురు హేమాహేమీలు మాకంటే మాకు ఇవ్వాలంటూ పట్టుబడుతూ ఉండటంతో ఈ టికెట్ను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పెండింగ్ పెడుతూ వచ్చింది. ఇతర పార్టీల అభ్యర్థులు ఇప్పటికే జిల్లా అంతటా తిరుగుతూ ప్రచారంలో మునిగి తేలుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ప్రకటించేందుకే నానా తంటాలు పడుతోంది. దీనికి కారణంగా ఖమ్మం డిప్యూటీ సీఎం సహా మంత్రి పొంగులేటి తమ వారి కోసం సీటు కేటాయించాలంటూ పట్టుదలగా ఉండటమే. ఎవరికి కేటాయిస్తే ఎవరితో తంటానోనని కాంగ్రెస్ పార్టీ ఈ టికెట్ను పెండింగ్లో పెడుతూ వస్తోంది.



# చదువును కొనలేము

- ఫీజుల నియంత్రణ చట్టం తేవాలి
- కార్పొరేట్ కాలేజీల దోపిడీ కఠిన చర్యలు తీసుకోవాలి
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య

తెలంగాణ బ్యూరోప్రతినిధిః రాష్ట్రంలో కార్పొరేట్ విద్యా సంస్థల దోపిడీని అరికట్టేందుకు ఫీజుల నియంత్రణ చట్టం తేవాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తున్న ఆయా విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలన్నారు. సోమవారం తెలంగాణ సంక్షేమ భవన్లో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశంతో కృష్ణయ్య చర్చలు జరిపారు. సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీసీ నేతలు పెరిక సురేష్, నీలం వెంకటేష్, రామకృష్ణ, నందా గోపాల్, రాజేందర్, జయంతి, రాందేవ్ తదితరుల పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ ప్రైవేటు కార్పొరేట్ కాలేజీలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయని చెప్పారు. ప్రభుత్వం ఇంటర్ ఫస్ట్ ఇయర్ కు 17:50, ఇంటర్ సెకండియర్ కు 1940 ఫీజు రేటు నిర్ణయించింది. కానీ ఏ కాలేజీ కూడా ఈ ప్రభుత్వ ఫీజుకు లోబడి వసూలు చేయడం లేదు. కాలేజ్ కాలేజీకి ఒక రేటు ఉంది. కార్పొరేట్ కాలేజీల్లో ముఖ్యంగా శ్రీ చైతన్య నారాయణ తదితర కాలేజీలు విద్యలవిడిగా హద్దు వద్దు లేకుండా ఫీజాలు ప్రతి ఏటా పెండుతున్నాడు.

ప్రస్తుతం ఇంటర్ ఫస్టియర్ కు 3లక్షలు వసూలు చేస్తున్నారు. ఇంటర్ తో పాటు నీట్- లాంగ్ టర్మ్, పార్టీ టర్మ్యలకు ఇంకా అదరవు ఫీజులు వసూలు చేస్తున్నారు. ఒక కాలేజీకి పర్మిషన్ తీసుకొని హైదరాబాద్ రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో కాలేజీ వందల సంఖ్యలో బ్రాంచ్ లు పెంచి కాలేజీలను నడువుతున్నాడు.ఇంతకుముందు పర్మిషన్ యండి నడవలేని- సంఖ్యలోని కాలేజీలను తీసుకొని వాటి పేరు మీద నిర్మిషన్ తీసుకొనే పేరు మీద వేరే బోర్డు పెట్టి కాలేజీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. కాలేజీ అడ్మిషన్లకు ప్రభుత్వం నోటిఫికేషన్ షెడ్యూలు చేయలేదు.

కానీ కొన్ని కార్పొరేట్ కాలేజీలు. మధ్యలో బ్రోకర్లను పెట్టి 10వ తరగతిలో ఉన్న విద్యార్థుల అడ్రస్ తీసుకొని ఇంటికి వెళ్లి మాయమాటలు చెప్పి అడ్మిషన్లు తీసుకుంటున్నారు. సంవత్సరంలో ఉన్న పీజులు ఇప్పుడు లేవు. భారీగా పెంచారు.ఇంటర్ చదివే వారిలో అత్యధికులకు ఫీజులే ప్రధాన సమస్య కార్పొరేట్ కాలేజీల్లో ఫీజులు చెల్లించలేక అనేక మంది విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారు. ఫీజుల చెల్లించలేక అనేక మంది ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలు వెలుగుచూశాయి. ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించి కామన్ ఫీజు విధానాన్ని రూపొందించాలి. లేదంటే ఉద్యమిస్తామని కృష్ణయ్య హెచ్చరించారు.

## కార్యకర్తల త్యాగం వల్లే కాంగ్రెస్ అధికారంలోకి

### ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీలకు డిపాజిట్ రాదు : మంత్రి ఉత్తమ్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: హుజూర్నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ కార్యకర్తలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, అయినా మొక్కవోని దీక్షతో భారీ మెజారిటీతో నియోజకవర్గంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ను గెలిపించారన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. కేసులు, దాడులతో హింసకు గురైనప్పటికీ, కార్యకర్తల త్యాగం వల్లే ఇవాళ కాంగ్రెస్ అధికారంలో ఉందని చెప్పారు. ఆదివారం హుజూర్నగర్లో నిర్వహించిన కాంగ్రెస్ ఎన్నికల ప్రచార సభ లో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు.ఈ సందర్భంగా భారత దిశ దశను నిర్ణయించే ఎన్నికలు ఇప్పుడు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఓ వైపు పాసిస్ట్, నియంతృత్వ మోడీ పాలన ఉందని విమర్శించారు. మతం పేరుతో ప్రజలను నిలువునా చీలుస్తున్నారని మండిపడ్డారు. పదేళ్లు దేశానికి, తెలంగాణకు, నల్గొండ పార్లమెంట్కు మోడీ సర్కార్ ఏమి చేయలేదన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ అడ్రస్ లేకుండా పోతుందని అన్నారు.

**ఈ ఎన్నికల్లో ఇండియా కూటమి గెలవబోతుంది:**

పదేళ్లు రాష్ట్రంలో నిరంకుశ పాలన కొనసాగిందని, అందుకే శాసనసభ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పారని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఆ పార్టీ మనుగడ ప్రశ్నార్థకం కానుందని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల మొదటి విడతలో ఇండియా కూటమి అనుకూల వాతావరణం స్పష్టమైందన్నారు. ఈ ఎన్నికల్లో ఇండియా కూటమి గెలవబోతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జోస్యం చెప్పారు. రాహుల్ గాంధీనే ప్రధానమంత్రి కాబోతున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫ్రస్టేషన్లో, డిప్రెషన్లో పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీఆర్ఎస్తో టచ్లో ఉన్నారని చెప్పడం ఈ దశాబ్దం జోక్ అంటూ ఎద్దేవా చేశారు. కేసీఆర్ కుటుంబం మినహా బీఆర్ఎస్లో కింది నుంచి పైదాకా కాంగ్రెస్లో చేరడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీలకు డిపాజిట్ రాదన్నారు. హుజూర్నగర్లో భారీ మెజార్టీ అందించాలని మంత్రి ఉత్తమ్ ఆకాంక్షించారు.

**ఆ మూడు స్థానాల్లో బరిలో నిలిచేదెవరు?**

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల హీట్ తారాస్థాయికి చేరింది. అధికార కాంగ్రెస్ పార్టీ, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల అధిష్టానాలు రాష్ట్రంలో అత్యధిక నియోజకవర్గాల్లో విజయం సాధించేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. పోలింగ్ సమయం దగ్గర పడుతుండటంతో అధికార కాంగ్రెస్ పార్టీ ప్రచార పర్వంలో వేగం పెంచింది. సీఎం రేవంత్ రెడ్డి పార్లమెంట్ నియోజకవర్గాల వారిగా రోడ్ షోలు, సభలు నిర్వహిస్తూ కార్యకర్తల్లో మరింత జోష్ నింపుతున్నారు. రాష్ట్రంలో మొత్తం 17 నియోజకవర్గాలకుగాను 14కు పైగా పార్లమెంట్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ జెండాను ఎగురవేసేలా సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు ముందుకెళ్తున్నారు.కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఖమ్మం, కరీంనగర్, హైదరాబాద్ నియోజకవర్గాల్లో అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతుంది. ఈనెల 25వ తేదీ వరకు మాత్రమే నామినేషన్ల దాఖలుకు గడువు ఉంది. ఈ క్రమంలో పెండింగ్ లో ఉన్న మూడు నియోజకవర్గాలకు అభ్యర్థులను ఇవాళ సాయంత్రం ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. కరీంనగర్ లోక్ సభ అభ్యర్థిగా వెలిచాల రాజేందర్ రావు, హైదరాబాద్ లోక్ సభ అభ్యర్థిగా సమీరుల్లా పేర్లను అధిష్టానం ఖరారు చేసినట్లు, ఆదివారం సాయంత్రం వరకు వారి పేర్లను ప్రకటించనున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతుంది.ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు పలువురు నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో ఖమ్మం అభ్యర్థి విషయంలో అధిష్టానం ఆచితూచి అడుగులు వేస్తుంది. కమ్మ సామాజిక వర్గం నుంచి మండవ వెంకటేశ్వరరావు, రాయల నాగేశ్వరరావు పేర్లు వినిపిస్తున్నాయి. రెడ్డి సామాజిక వర్గం నుంచి పొంగులేటి ప్రసాద్ రెడ్డి, రామ సహాయం రఘురామిరెడ్డి పేర్లు వినిపిస్తున్నాయి. వీరిలో ఒకరికి టికెట్ ఫైనల్ అవుతుందని కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతుంది. నామినేషన్లకు రేపు మంచిరోజు కావడంతో ఇవాళ సాయంత్రం వరకు మూడు పెండింగ్ నియోజకవర్గాల్లో బరిలో నిలిచే అభ్యర్థుల పేర్లను అధిష్టానం ప్రకటించనున్నట్లు తెలుస్తోంది.

## లిక్కర్ కేసులో కవితకు బిగ్ షాక్

### బెయిల్ పిటిషన్స్పై విచారణ వాయిదా



న్యూఢిల్లీ... లిక్కర్ పాలసీ కేసులో అరెస్ట్ అయి ప్రస్తుతం జైలులో ఉన్న ఎమ్మెల్సీ కవితకు మరో బిగ్ షాక్ తగిలింది. లిక్కర్ పాలసీ ఈడీ కేసులో కవిత బెయిల్ పిటిషన్ పై విచారణను కోర్టు రేపటికి వాయిదా వేసింది. ఇరువురి వాదలను విన్న ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు తీర్పును రేపటికి వాయిదా వేస్తున్నట్లు వెల్లడించింది. కాగా, సీబీఐ కేసులో కూడా కవితకు తీవ్ర నిరాశ ఎదురైంది. లిక్కర్ పాలసీ కేసులో భాగంగా ఈడీ అరెస్ట్ లో తనకు బెయిల్ మంజూరు చేయాలంటూ కవిత ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్ విచారణలో భాగంగా కవిత తరవున న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి కోర్టులో తన వాదనలు వినిపించారు. విచారణకు సహకరిస్తున్న కవితను అరెస్ట్ చెయ్యాల్సిన అవసరం లేదని కోర్టులో కవిత తరవు న్యాయవాది వెల్లడించారు. అరుణ్ రామచంద్రన్ పిళ్ళై 10 స్టేట్మెంట్స్ ఇచ్చారు. అరుణ్ రామచంద్రన్ పిళ్ళై ను ఈడీ అరెస్ట్ చెయ్యలేదు. కవితకు వ్యతిరేకంగా ఎలాంటి ఆధారాలు లేవు. అనుమనితురాలిగా కూడా లేని కవితను నిందితురాలిగా మార్చారు. 5,6 గంటలు విచారణకు హాజరైన ఒక టెర్రరిస్టు, కరుడుగట్టిన నేరస్థులను ట్రీట్ చేసినట్లు చేశారు. మార్చి 15న చట్టవిరుద్ధంగా కవితను అరెస్ట్ చేశారు. కవిత– కేజ్రీవాల్ లను కలిపి విచారించడంలో ఈడీ విఫలం అయింది. విజయ్ నాయర్ సోషల్ మీడియా హ్యాండ్లర్, ఆయనతో సోషల్ మీడియా అంశం పైనే కవిత భేటి అయ్యింది. బుచ్చిబాబు నాలుగు స్టేట్మెంట్స్ ఇచ్చాడు. ఈడీ అనుకూలంగా స్టేట్మెంట్ ఇచ్చాక ఆయనకు బెయిల్ వచ్చింది. రాఘవ రెడ్డి బీజేపీ నుంచి పొత్తులో ఉన్న పార్టీ నుంచి పోటీలో ఉన్నాడు. బీజేపీకి ఎలాక్టోరల్ బాండ్లను శరత్ రెడ్డి కొనుగోలు చేసి అందించారు. వీళ్ళు ఇచ్చిన స్టేట్మెంట్స్ ఆధారంగా కవితను అరెస్ట్ చేశారు. కవిత ఆధారాలు ధ్వంసం చేశారు అంటున్నారు.. కానీ, ఆవిడ వాడిన ఫోన్లన్నీ ఈడీకి ఇచ్చారు అని కవిత తరవు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి కోర్టులో తన వాదనలు వినిపించారు. అయితే ఈడీ తరవున న్యాయవాది జోయబ్ హొస్సేన్ కోర్టులో కవితకు వ్యతిరేకంగా వాదనలు వినిపించారు. లిక్కర్ కేసులో భాగంగా ఈడీ కవితను ఫోన్లు అడిగిన తర్వాత ఆమె ఫోన్లను ఫార్మాట్ చేశారంటూ కోర్టు ముందు వెల్లడించారు. దీంతో ఇరు వర్గాల వాదనలు విన్న రౌస్ అవెన్యూ కోర్టు.. విచారణను రేపటికి వాయిదా వేస్తున్నట్లు తెలిపింది. మంగళవారం మధ్యాహ్న 2 గంటలకు ఈ పిటిషన్ పై మరోసారి విచారణ చేపట్టనున్నట్లు తెలిపింది.

## కాంగ్రెస్లో కరీంనగర్ సీటుపై గందరగోళం

తెలంగాణ బ్యూరోప్రతినిధిః కరీంనగర్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్తి నామినేషన్ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి దూరంగా ఉండనున్నారు. నేడు కాంగ్రెస్ తరుపున వెలిచాల రాజేందర్ రావు నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఆసక్తికర విషయం ఏంటంటే.. కరీంనగర్ సీటుపై అధిష్టానం ఎటూ తేల్చలేదు. రాజేందర్ రావే అభ్యర్థి అంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. దీంతో మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి సైలెంట్ అయ్యారు. సన్నాహక సమావేశాలకు సైతం ఆయన దూరంగా ఉంటూ వస్తున్నారు. గతంలో పొన్నం ప్రభాకర్ కోసం హుస్నాబాద్ అసెంబ్లీ సీటును ప్రవీణ్ రెడ్డి త్యాగం చేశారు. ఈ గందరగోళం మధ్య నామినేషన్ కార్యక్రమానికి సీఎం రేవంత్ దూరంగా ఉన్నారు. ప్రవీణ్ రెడ్డి వైపు అధిష్టానం, వెలిచాల రాజేందర్ వైపు పొన్నం.. మొత్తానికి కరీంనగర్ స్థానం విషయంలో గందరగోళం నెలకొంది.

## నెహ్రూ ప్రధానిగా ఉన్నప్పుడే శ్రీరాముడు పాలన మొదలైంది

తెలంగాణ బ్యూరోప్రతినిధిః నెహ్రూ ప్రధానిగా ఉన్నప్పుడే శ్రీరాముని పాలన మొదలయ్యిందని, అదే పునాది అని తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్ అన్నారు. సోమవారం గాంధీ భవన్లో ఆయన మీడియాతో మాట్లాడారు. రాహుల్ గాంధీ ముత్తాత నెహ్రూ బ్లడ్ లోనే త్యాగం ఉంది, నెహ్రూ పాలన తప్పు పట్టె వాళ్ళు .. నెహ్రూ ఉన్నప్పుడే మోడీ వుట్టి ఉంటే బాగుండేది.. మా తప్పు కాదు అని అన్నారు. శ్రీరాముడు కూడా దేశానికి మొదటి ప్రధాని నెహ్రూ కావాలి అని ఆయన్నే వుట్టించారు. గాంధీ..నెహ్రూ ల చరిత్ర పాఠ్య పుస్తకాల్లో చేర్చాలి.. సీఎం ని కలిసి చెప్తామని చెప్పారు.

# తెలంగాణలో భాజపా క్లీన్ స్వీప్

● ఎన్డీయే కూటమికి 400కు పైగా సీట్లు ● వికసిత్ భారతే లక్ష్యంగా పని చేస్తున్నాం ● బిబి పాటిల్‌ను భారీ మెజారిటీతో గెలిపించండి ● బిబి పాటిల్ నామినేషన్ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ లో బాజాపా క్లీన్ స్వీప్ చేస్తుందని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జహీరాబాద్ బిజెపి ఎంపీ అభ్యర్థి బిబి పాటిల్ నామినేషన్ దాఖలు చేశారు. అంతకు ముందు బిబి పాటిల్ గణేష్ దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నామినేషన్ అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. మహిళల కోలాటం, బోనాలు, డబ్బు చప్పులతో భారీ ర్యాలీ చేపట్టి సంగారెడ్డి లో పీఎస్ ఆర్ గార్డెన్ లో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కేంద్రమంత్రి పీయూష్ గోయల్, ఎంపి బిబి పాటిల్, జతీయ ఓబీసీ అధ్యక్షులు లక్ష్మణ్, ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీయూష్ గోయల్ మాట్లాడుతూ.. దేశంలో ఎన్డీయే కూటమి 400కు పైగా ఎంపీ సీట్లు సాధిస్తుందని వెల్లడించారు. ఇండియా కూటమిలోని పార్టీల్లో ఐకమత్యం లేదని, ఆ కూటమి ఇంటికి పోవటం ఖాయమని ఎద్దేవా చేశారు.దేశంలో మోడీ హవా నడుస్తోందని, ప్రధాన మంత్రి మోడీ పాలనలో ప్రతీ కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాయని, మూడోసారి మోడీ ప్రధాని అవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. వికసిత్ భారత్ లక్ష్యం గా పని చేస్తున్నామని చెప్పారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ను గత పదేళ్లుగా ఎంతో అభివృద్ధి చేసిన బిబి పాటిల్ ను భారీ మెజారిటీతో గెలిపించి మోడీ కి బహుమతిగా అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు అరుణ తార తదితరులు పాల్గొన్నారు.



# కేసీఆర్, మోడీ దొందూ దొందే

● కాంగ్రెస్ సర్కార్‌పై విషం చిమ్ముతారా ● రుణమాఫీని నిర్దిష్ట గడువులోగా పక్కాగా అమలు చేస్తాం ● నిజామాబాద్ అభివృద్ధే లక్ష్యం ● కుప్టి ప్రాజెక్టును పూర్తి చేసి ఆదిలాబాద్‌ను సస్యశ్యామలం చేస్తాం ● జన జాతర సభలో సీఎం రేవంత్ రెడ్డి





తెలంగాణ బ్యూరో ప్రతినిధి, హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టాలని మోదీ, కేసీఆర్ విషం కక్కుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీల్లో ఇప్పటికే 5 అమలు చేశామని తెలిపారు. ఆదిలాబాద్, నిజామాబాద్, మల్కాజిగిరి లలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన జన జాతర సభలలో ఆయన పాల్గొన్నారు. జిల్లాలో కొత్తగా విశ్వవిద్యాలయం ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ హయాంలోనే కుప్టి ప్రాజెక్టును పూర్తి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆ ప్రాజెక్ట్ ద్వారా ఆదిలాబాద్ను సస్యశ్యామలం చేస్తామని తెలిపారు. డప్పు వాయించి పార్టీ కార్యకర్తలను ఉత్సాహపరిచారు. తుమ్మిడిహట్టిలో ప్రాణహిత – చేవెళ్ల ప్రాజెక్టు కడతామని, ఆదిలాబాద్లో కొత్తగా విశ్వవిద్యాలయం ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. నాగోబా జాతరకు రూ.4 కోట్లు కేటాయించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. కాంగ్రెస్ హయాంలో ఆదిలాబాద్లో సిమెంట్ పరిశ్రమను నిర్మించామని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, మాజీ సీఎం కేసీఆర్ కలిసి సీసీఐ పరిశ్రమను మూసివేశారని ఆరోపించారు. త్వరలో ఆ పరిశ్రమను తెరిపిస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీల్లో ఇప్పటికే 5 అమలు చేశామని తెలిపారు. త్వరలోనే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని గుర్తు చేశారు. పేదల ఇంట్లో వెలుగులు చూసి మోదీ, కేసీఆర్ కడుపు మండుతుందని విమర్శించారు. నిధులన్నింటినీ మోదీ గుజరాత్కు తరలిస్తున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

కేసీఆర్ హయాంలో ఎవరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు రాలేదని సీఎం రేవంత్ అన్నారు. కేసీఆర్ మాత్రం వెయ్యి ఎకరాల్లో ఫామ్హౌజ్ కట్టుకున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టాలని మోదీ, కేసీఆర్ విషం కక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదేళ్లు పరిపాలించమని ప్రజలు తమకు అధికారం ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. పదేళ్లలో కేసీఆర్ ఉద్యోగాలు ఇవ్వకుంటే, కాంగ్రెస్ 3 నెలల్లోనే 30 వేల ఉద్యోగాలు ఇచ్చిందని తెలిపారు. బీసీ జనగణన చేయాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 24 గంటల్లోనే ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ప్రారంభించాం. ఇప్పటి వరకు 35 కోట్ల మంది మహిళలు బస్సుల్లో ఉచితంగా ప్రయాణించారు. రాజశేఖర్ రెడ్డి హయాంలో రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ప్రారంభించారు. కేసీఆర్ ప్రభుత్వం రాగానే రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని రద్దు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలగొట్టాలని మోదీ, కేసీఆర్ అంటున్నారు.మోదీ, కేసీఆర్ ఇద్దరూ తోడు దొంగలేనని సీఎం రేవంతడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. డిసెంబర్లో ఒక దొంగను ఓడగొట్టామని అన్నారు. పేదలకు అండగా నిలబడిన వారికి కాంగ్రెస్లో అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. మోదీ, కేసీఆర్ వచ్చాక గ్యాస్ సిలిండర్ ధర రూ.1200 అయిందని, కాంగ్రెస్ హయాంలో రూ.400కే గ్యాస్ సిలిండర్ అందించామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో రూ.500కే సిలిండర్ ఇస్తున్నామని చెప్పారు.

రూ.2 లక్షల రైతు రుణమాఫీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఎన్నికల కోడ్ ముగియగానే రుణమాఫీ ప్రక్రియ ప్రారంభమవుతుందని, పంద్రాగస్టులోవు రైతులకు రుణమాఫీ పూర్తిగా చేసి తీరుతామని వునరుద్ఘాటించారు. పసువు బోర్డు ఏర్పాటు చేయిస్తానని బాండ్ పేపర్ రాసిచ్చి బీజేపీ ఎంపీ మోసం చేశారని విమర్శించారు.రూ.2 లక్షల రైతు రుణమాఫీపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. సార్వత్రిక ఎన్నికల కోడ్ ముగియగానే రుణమాఫీ ప్రక్రియ ప్రారంభమవుతుందని, ఆగస్టు 15లోవు రైతులకు రుణమాఫీ పూర్తిగా చేసి తీరుతామని వునరుద్ఘాటించారు. నిజామాబాద్లో ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించిన సీఎం, అధికారంలోకి రాగానే చక్కెర పరిశ్రమల వునరుద్ధరణ చేస్తామని అన్నారు.అదేవిధంగా జీవన్ రెడ్డిని గెలిపిస్తే కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా నియమించే బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు.

ఈ క్రమంలోనే ప్రధాని మోదీ, కేసీఆర్పై రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. గతంలో పసువు బోర్డు ఏర్పాటు చేయిస్తానని బాండ్ పేపర్ రాసిచ్చి బీజేపీ ఎంపీ మోసం చేశారని ఆరోపించారు. ఈ బోర్డు ఏర్పాటుపై మోదీ ఇచ్చిన ప్రకటనలో ఎక్కడా నిజామాబాద్ అని లేదని చెప్పారు. ఎన్నికలు అయ్యాక బోర్డును ఎక్కడ ఏర్పాటు చేస్తారో తెలియదన్నారు.

# వెంకయ్య నాయుడుకు పద్మ విభూషణ్ ప్రదానం

## 67 మందికి పద్మ పురస్కారాలు అందజేత



న్యూఢిల్లీ ... భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పద్మ అవార్డు గ్రహీతలకు పురస్కారాలను అందించారు. సోమవారం (ఏప్రిల్ 22) సాయంత్రం 6 గంటలకు ఈ కార్యక్రమం రాష్ట్రపతి భవన్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుకు పద్మవిభూషణ్ పురస్కారాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అందజేశారు. ఇంకా సులభ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు బిందేశ్వర్ పాఠక్కు మరణానంతరం పద్మవిభూషణ్ లభించింది.

**నేడు సగం మందికే ప్రదానం:** నటుడు మిథున్ చక్రవర్తి, మాజీ గవర్నర్ రామ్ నాయక్, గాయని ఉషా ఉతుప్, పారిశ్రామికవేత్త సీతారాం జిందాల్లకు పద్మభూషణ్ ను రాష్ట్రపతి ప్రదానం చేశారు. దాదావు 67 మంది ప్రముఖులకు నేడు (ఏప్రిల్ 22) అవార్డులు అందజేశారు. మిగిలిన అవార్డులను వచ్చే వారం ప్రదానం చేసే అవకాశం ఉంది. ఈ వేడుకల్లో ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కడ్, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, విదేశాంగ మంత్రి ఎస్. జయశంకర్ తదితరులు పాల్గొన్నారు.

**9 మందికి మరణం తర్వాత:** దేశంలోని అత్యున్నత పౌర పురస్కారాలలో ఒకటైన పద్మ అవార్డులను మూడు రకాలుగా ఇచ్చే సంగతి తెలిసిందే. వీటిలో పద్మవిభూషణ్, పద్మభూషణ్, పద్మశ్రీ ఉన్నాయి. వివిధ రంగాలలో విశేషంగా పని చేసిన వారికి ఈ అవార్డులు ఇస్తుంటారు. వీటిలో కళలు, సోషల్ వర్క్, ప్రజా వ్యవహారాలు, సైన్స్, ఇంజనీరింగ్, బిజినెస్, పరిశ్రమలు, వైద్యం, సాహిత్యం, విద్య, క్రీడలు, పౌర సేవలు లాంటివి ఉంటాయి. ఈ ఏడాది పద్మ అవార్డులు అందుకోనున్న వ్యక్తుల జాబితాలో 30 మంది మహిళలు కూడా ఉన్నారు. అలాగే 9 మందికి మరణం తర్వాత పద్మ పురస్కారాలు లభించాయి. వీరి తరవున వారి వారసులు పురస్కారాన్ని రాష్ట్రపతి నుంచి స్వీకరిస్తారు. ఇంకా వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన 132 మంది వ్యక్తులకు గణతంత్ర దినం సందర్భంగా పద్మ అవార్డులను ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది జనవరి 25న ఈ జాబితాను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. వీరిలో ఐదుగురికి పద్మ విభూషణ్, 17 మందికి పద్మభూషణ్, 110 మందికి పద్మశ్రీ అవార్డులను ప్రకటించారు. పద్మ అవార్డులను అత్యున్నత పౌర పురస్కారాలలో ఒకటిగా భావిస్తారు.

## బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి దంపతుల ఆస్తులు

# రూ.4,300 కోట్లకు పైగా!

● భారీ ర్యాలీతో వెళ్లి నామినేషన్ దాఖలు చేసిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి
● తన పేరిట రూ.1178.72 కోట్ల ఆస్తులు ప్రకటించిన బీజేపీ ఎంపీ అభ్యర్థి
● భార్య పేరిట రూ.3,203.90 కోట్ల ఆస్తులను అఫిడవిట్‌లో పేర్కొన్న విశ్వేశ్వర్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: చేవెళ్ల లోక్ సభ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి తన అఫిడవిట్లో ఆస్తులను ప్రకటించారు. తన పేరిట, తన భార్య పేరిట ఉన్న ఆస్తులను ఆయన అఫిడవిట్లో పేర్కొన్నారు. తన పేరు మీద రూ.1178.72 కోట్ల ఆస్తులు ఉన్నట్లు వెల్లడించారు. అలాగే తన భార్య సంగీతారెడ్డి పేరు మీద రూ.3,203.90 కోట్ల ఆస్తులను ప్రకటించారు. తన భూములు, భవనాల విలువ రూ.71.35 కోట్లుగా ఉన్నట్లు అఫిడవిట్లో తెలిపారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి సోమవారం భారీ ర్యాలీగా వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో కేంద్రమంత్రి పీయూష్ గోయల్, రాజ్యసభ ఎంపీ డాక్టర్ కే లక్ష్మణ్, రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి తదితరులు ఉన్నారు.

**కరీంనగర్ నుంచి రాజేందర్, వరంగల్ నుంచి కడియం కావ్య నామినేషన్:** కరీంనగర్ లోక్ సభ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా వెలిచాల రాజేందర్ సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు సత్యనారాయణ, మేడిపల్లి సత్యం తదితరులు ఉన్నారు. ఈరోజు పలువురు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. వరంగల్ లోక్ సభ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా కడియం కావ్య నామినేషన్ దాఖలు చేశారు.

# కాంగ్రెస్ పార్టీ హామీలు ఎందుకు అమలు పరచడం లేదు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎందుకు అమలుపరచడం లేదని మల్కాజ్ గిరి బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ ప్రశ్నించారు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన సోమవారం మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం లోని పలు ప్రాంతాల్లో ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ది ఎలక్షన్ ఓరియెంటెడ్ ప్రోగ్రామ్ తప్ప పీపుల్ ఓరియెంటెడ్ ప్రోగ్రామ్స్ గురించి రేవంత్ రెడ్డి అలోచన చెయ్యలేదు. నాలుకకు నరం లేకుండా హామీలు ఇచ్చారు. ఆగస్ట్ లో రుణమాఫీ అమలు చేస్తా అని రేవంత్ చెవ్వున్నాడు. ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలుసినవాడిగా ఎలా నమ్మాలో అర్థం కావడం లేదు. లిక్కర్ అమ్మి వచ్చే ఆదాయం పాజిటివ్ ఆదాయం కాదని, పెరిగిన పెన్షన్ వల్ల – 44 లక్షల మందికి : 23 వేల కోట్లు. 2500 రూపాయల చొప్పున కోటిన్నరమందికి 40 వేల కోట్లు అవుతుంది. ఇచ్చిన హామీలకు లక్ష కోట్లు అవుతుంది. ఎలా సాధ్యమో మేధావులు వారు చర్చ పెట్టాలి. ఊరికే దండం పెట్టె కల్చర్ ఉన్నవాణ్ణి కాదు. సేవచేసే వాడిని. ఇందిరాపార్క్ దగ్గర వేసిన ప్రతి టెంట్ కింద నా గొంతుక వినిపించినవాన్ని. ఎవరు సేవకులు ఎవరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు అనేది తెలుసుకొని ఓటు వేయించండి. బాజప్తా మోడీ దగ్గరికి వెళ్లి పనులు చేయించే సత్తా ఉన్నవాడిని. మల్కాజిగిరి అభివృద్ధి నా భాద్యత అని అన్నారు. రాజకీయనాయకులు ఎన్నికల ముందు ఇచ్చే హామీలు ఎన్నికల తరువాత మర్చిపోతారని చాలామందికి ఎన్నికల మీద విముఖత వచ్చింది. కానీ మోదీగారి పదేళ్ళ పాలన చూసి ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ఓటు వేయడానికి ముందుకు వస్తున్నారు. డబ్బుకు, లిక్కరుకు, ప్రలోభాలకు ప్రజలు ఓటు వేస్తారని నేను నమ్మను. మొదటిసారి గెలవడం సులభం. కానీ రెండవసారి గెలవాలి అంటే ప్రజల ప్రేమ పొందాలి. మోదీ గారు ఎంత ప్రేమ పొందిఉంటే మూడవసారి కూడా గెలవబోతున్నారు అర్థం చేసుకోండి. 47 లక్షల కోట్ల బడ్జెట్ పెట్టే స్థితికి ఎదిగిన భారతదేశంలో ఇంకా గుడిసెల్లో బ్రతికేవారు ఉన్నారు. ఏదన్నా జబ్బువస్తే డబ్బులు లేక చచ్చిపోయే పరిస్థితి ఇంకా చూస్తున్నాం. దీనిని అడ్రస్ చేయాల్సిన అవసరం ఉంది. ఒన్ నేషన్ టాక్స్ మన్మోహన్ సింగ్ ప్రపోజల్ పెట్టినా ఐదు ఏళ్ళు అమలుచేయలేకపోయారు. మోదీగారు వచ్చాక అమలుచేసి చూపించారు. జీఎస్టీ మొదలు పెట్టిన సంవత్సరం 73 వేలకోట్ల ఆదాయం వస్తే.. ఇప్పుడు జీఎస్టీ ఆదాయం 1.85 కోట్లు. 11 వ ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారతదేశం మోదీగారి హయాంలో 5 వ ఆర్థిక వ్యవస్థగా ఎదిగింది. 3 వ స్థానంకి తీసుకురావడం మోదీ లక్ష్యం. ఒకప్పుడు వీసా రిజెక్ట్ చేసిన అమెరికా ఇప్పుడు మోడీ గారికి రెడ్ కార్పెట్ పరుస్తున్నారు. భరతజాతి ఆత్మగౌరవం పెరిగింది. 73 ఏళ్ళ మోదీకి ఒక్కనాడు జ్వరం వచ్చింది అని పడుకోలేదు. కమిట్మెంట్ ఉన్న లీడర్. దేశానికే స్ఫూర్తి. ఎలక్షన్ ఓరియెంటెడ్ ప్రోగ్రామ్ తప్ప.పీపుల్ ఓరియెంటెడ్ ప్రోగ్రామ్స్.గురించి రేవంత్ రెడ్డి అలోచన చెయ్యలేదు. నాలుకకు నరం లేకుండా హామీలు ఇచ్చారు. ఆగస్ట్ లో రుణమాఫీ అమలు చేస్తా అని రేవంత్ చెవ్వున్నాడు. ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలుసినవాడిగా ఎలా నమ్మాలో అర్థం కావడం లేదు. లిక్కర్ అమ్మి వచ్చే ఆదాయం పాజిటివ్ ఆదాయం కాదన్నారు. పెరిగిన పెన్షన్ వల్ల – 44 లక్షల మందికి : 23 వేల కోట్లు. 2500 రూపాయల చొప్పున కోటిన్నరమందికి 40 వేల కోట్లు అవుతుందన్నారు. ఇచ్చిన హామీలు లక్ష కోట్లు అవుతుంది. వీటిమీద మీలాంటి వారు చర్చ పెట్టాలి. నిధులు సవ్యంగా ఖర్చు కావాలి అంటే విజన్ ఉన్న నాయకుడు కావాలి. అందుకు మీలాంటి మేధావులు ఇన్వాల్వ్ కావాలి అని కోరుతున్న.ఊరికే దండం పెట్టె కల్చర్ ఉన్నవాణ్ణి కాదు. సేవచేసే వాడిని అని అన్నారు.



# అయిదేళ్లు రేవంత్ రెడ్డే ముఖ్యమంత్రిగా ఉంటారు

● తన టైమ్ బాగాలేదు కాబట్టి అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయానన్న జగ్గారెడ్డి
● ప్రభుత్వం పడిపోతుందనే బీజేపీ, బీఆర్ఎస్ కోరిక ఫెయిల్ అవుతుందని వ్యాఖ్య
● రేవంత్ రెడ్డిని విమర్శించింది నిజమే ● కానీ రాహుల్ గాంధీ చెప్పాక కాంగ్రెస్ లైన్‌లోనే ఉన్నానన్న జగ్గారెడ్డి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: అయిదేళ్లు రేవంత్ రెడ్డే ముఖ్యమంత్రిగా ఉంటారని, మంత్రులూ అలాగే ఉంటారన ఇందులో ఎలాంటి అనుమానం లేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. ఎన్టీవీ క్వశ్చన్ అవర్లో ఆయన మీడియా ప్రతినిధుల ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తాము మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు మా వ్యూహాలు మాకు ఉన్నాయన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ గేమ్స్ ఆడే ప్రయత్నం చేస్తున్నాయని కానీ మా గేమ్స్ ముందు వారు ఎంత? అన్నారు.తన టైమ్ బాగాలేదు కాబట్టి అసెంబ్లీ ఎన్నికల్లో సంగారెడ్డిలో ఓడిపోయానన్నారు. అధికారంలో ఉన్నా... లేకపోయినా తాను బలమైన వ్యక్తిని అన్నారు. రాజకీయ నాయకుడు అంటే ఓసారి గెలవవచ్చు... మరోసారి ఓడిపోవచ్చునన్నారు. అయితే అధికారంలో ఉన్నా.. ఎమ్మెల్యేగా గెలవక పోయినా అధికార కార్యక్రమానికి తనను పిలవాలని తాను చెప్పడం వెనుక ఇది కేసీఆర్ నేర్పిన విద్యయే అన్నారు. తాను మరో 40 ఏళ్లు రాజకీయాల్లోనే ఉంటానన్నారు. తాను గతంలో హరీశ్ రావుతో రాజకీయంగా పోరాడానని అదే సమయంలో అభివృద్ధి కోసం ఆయనను కలిశానన్నారు.

రాజకీయం వేరు అభివృద్ధి వేరు అన్నారు. హరీశ్ రావు తనను రాజకీయంగా తొక్కేయాలని చూశారని ఆరోపించారు. వ్యతిరేకత వల్లనే బీఆర్ఎస్ ఓడిపోయిందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటుందని తెలిపారు. తాము కలిసికట్టుగా పనిచేసి మెదక్ లోక్ సభ స్థానాన్ని గెలుచుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ కోరిక ఫెయిల్ అవుతుంది కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందనే బీజేపీ, బీఆర్ఎస్ కోరిక ఫెయిల్ అవుతుందన్నారు. రేవంత్ రెడ్డిని పీసీసీ అధ్యక్షుడిగా తొలగించాలని తాను డిమాండ్ చేసిన మాట వాస్తవమేనని... కానీ అది ముగిసిపోయిన ఎపిసోడ్ అన్నారు. తాను కాంగ్రెస్ లైన్లో వెళతానన్నారు. తాను రేవంత్ రెడ్డిపై మాట్లాడినప్పుడు రాహుల్ గాంధీ తనకు ఓ మాట చెప్పారని మనం అధికారంలోకి రాబోతున్నామని, ఎవరినీ ఏమీ అనవద్దని సూచించారని తెలిపారు. తాను కాంగ్రెస్ పార్టీకి నిబద్ధత కలిగిన కార్యకర్తను కాబట్టి మా పార్టీ నేత చెప్పింది విన్నానన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉండే స్వేచ్ఛ బీజేపీలో ఉండదన్నారు. ఆనాటి నుంచి తాను రేవంత్ రెడ్డిని ఏమీ అనలేదని తెలిపారు. అయినా అది మా కాంగ్రెస్ ఇంటి పంచాయతీ అని పేర్కొన్నారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చాం కాబట్టి హామీలు అమలు చేస్తూ మంచి పాలన అందిస్తామన్నారు. మా పార్టీలో మేం కొట్టుకుంటాం... తిట్టుకుంటాం... మా పైకి ఎవరైనా వస్తే మేమంతా కలిసి తిరగబడతామన్నారు. ఇదే కాంగ్రెస్ పద్ధతి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని కాపాడుకుంటామన్నారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చే అవకాశమే లేదన్నారు. వారికి వునాదులు, పిల్లర్లు లేవని వ్యాఖ్యానించారు. అయిదేళ్లు సుపరిపాలన అందించి ఆ తర్వాత మళ్లీ అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. మా పార్టీ నుంచి బీజేపీలోకి వెళ్లేవారు ఎవరూ ఉండరన్నారు. తన భార్య నిర్మలకు కాంగ్రెస్ కోటాలో రేవంత్ రెడ్డి కోటాలో నామినేటెడ్ పదవి వచ్చిందన్నారు. తన వద్ద ఏముందని తన ఫోన్ ట్యాపింగ్ చేస్తారని ఎద్దేవా చేశారు.

## సీఎం రేవంత్ రెడ్డి హెలిప్యాడ్ ప్రాంతంలో

# డ్రోన్ కలకలం

● అదిలాబాద్, నిజామాబాద్, మల్కాజ్‌గిరి నియోజకవర్గాల పరిధిలో సీఎం బహిరంగ సభలు ● సాయంత్రం మల్కాజ్‌గిరి సభలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి
● శామీర్‌పేటలో హెలిప్యాడ్ ప్రాంతంలో డ్రోన్ కలకలం ● హెలిప్యాడ్ ప్రాంతంలో డ్రోన్ ఎగురవేసిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెలిప్యాడ్ ప్రాంతంలో డ్రోన్ కలకలం చెలరేగింది. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థుల తరఫున జోరుగా ప్రచారం చేస్తున్నారు. ఈ రోజు ఆదిలాబాద్, నిజామాబాద్, మల్కాజ్గిరి లోక్ సభ నియోజకవర్గాల పరిధిలో బహిరంగ సభల్లో పాల్గొన్నారు. సాయంత్రం మల్కాజ్గిరి సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సమయంలో శామీర్పేటలో ఆయన హెలిప్యాడ్ ప్రాంతంలో డ్రోన్ కలకలం చెలరేగింది. ఓ వ్యక్తి డ్రోన్ను ఎగురవేశాడు. హెలిప్యాడ్ వద్ద డ్రోన్ను ఎగరవేసిన వ్యక్తిని పోలీసులు అదువులోకి తీసుకున్నారు.

## హిందువుల పార్టీ అని చెప్పుకునే బీజేపీ

# అగరబత్తిపై కూడా జీఎస్టీ వేసింది

● బీఆర్ఎస్‌ను ప్రజలు తిరస్కరించారు: మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: హిందువుల పార్టీ అని చెప్పుకునే బీజేపీ దేవుడిని వూజించే అగరబత్తులపై కూడా జీఎస్టీ వేసిందని తెలంగాణ మంత్రి సీతక్క విమర్శించారు. ఆదిలాబాద్ ఏర్పాటు చేసిన కాంగ్రెస్ జన జాతర సభలో ఆమె మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయకపోవడం వల్లే బీఆర్ఎస్ను తెలంగాణ ప్రజలు పక్కన పెట్టారన్నారు. లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వచ్చిన కొన్ని నెలల్లోనే వేలాది మందికి ఉద్యోగాలు ఇచ్చామని పేర్కొన్నారు. గ్యారెంటీలకే గ్యారెంటీ రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ కులాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. జీఎస్టీ తీసుకువచ్చి రూ.54 లక్షల కోట్లను పేదల నుంచి వసూలు చేశారని ఆరోపించారు. ప్రతి సంవత్సరం 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఎన్ని ఇచ్చారో చెప్పాలన్నారు. ప్రధాని మోదీ ఇచ్చిన హామీలు పదేళ్లలో కూడా నెరవేరలేదన్నారు. జన్ ధన్ ఖాతాలో డబ్బులు వేశారా? అని సీతక్క నిలదీశారు.

# పట్టు కోసం పకడ్బందీ వ్యూహం

● గెలుపు కోసం కాంగ్రెస్ తహతహ ● బహుముఖ వ్యూహాలతో కేడర్‌ను పరుగులు పెట్టిస్తున్న ముఖ్యమంత్రి ● ఓటర్ల నాడి మారుతుండడంతో కాంగ్రెస్‌లో ఆందోళన



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైదరాబాద్: రాష్ట్రంలో పార్లమెంటు ఎన్నికలు మలువులు తిరుగుతున్నాయి.తెలంగాణ రాష్ట్రంలో గడిచిన పది రోజులుగా ఓటర్ల నాడి మారుతుండడంతో కాంగ్రెస్ పార్టీ మరింత శ్రమించాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. చాలా చోట్ల సునాయాసంగా గెలుస్తారనుకున్న లోకసభ స్థానాలు సైతం గట్టి పోటీని ఇస్తుండడంతో రాష్ట్ర నాయకత్వం ప్రత్యేక దృష్టి సారించింది. పలు స్థానాల్లో త్రిముఖ పోటీ ఎదుర్కొనాల్సి వస్తున్నట్లు పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో 15 లోకసభ స్థానాలు కైవసం చేసుకోవాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం ముందుకు వెళ్తుంది. కాని నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకునేందుకు కాంగ్రెస్ నాయకులు, పార్టీ శ్రేణులు ప్రస్తుతం మారుతున్నరాజకీయ పరిణామాలతో మరింత శ్రమించాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నట్లు పార్టీ అంచనా వేస్తోంది. మాలమాదిగలకు టికెట్ల కేటాయింవులో సమన్యాయం పాటించకపోవడం, బీఆర్ఎస్, బీజేపీ ముందు నుంచి విస్తృతంగా ప్రచారం చేస్తుండడం కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ మూడు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించలేకపోవడం లాంటివి కాంగ్రెస్ కొంత కలిసి రాని అంశాలుగా చెప్పవచ్చు.మార్చిలో నిర్వహించిన సర్వేలో అభ్యర్థులతో సంబంధం లేకుండానే 12 లోకసభ స్థానాలల్లో కాంగ్రెస్ విజయానికి అవకాశాలు ఉన్నట్లు వెల్లడైంది. కాని గడిచిన పది రోజులుగా క్షేత్రస్థాయిలో ఓటర్ల నాడి మారుతున్నట్లు అంచనా వేస్తున్నపార్టీ దానిని అధికమించేందుకు సత్వర చర్యలు చేపడుతోంది. పలు నియోజకవర్గాల్లో అభ్యర్థులు ఆశించిన స్థాయిలో ప్రచారం చేయడం లేదని భావిస్తున్నరాష్ట్ర నాయకత్వం ఆలాంటి నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి సారించనుంది. నల్గొండ, భువనగిరి, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, పెద్దపల్లి, నాగర్కర్నూల్, మహబూబ్నగర్ నియోజకవర్గాలు కాంగ్రెస్కు అనుకూలంగా ఉన్నట్లు కాంగ్రెస్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఆదిలాబాద్, కరీంనగర్, మల్కాజ్గిరి, సికింద్రాబాద్, నిజామాబాద్ నియోజకవర్గాల్లో బీజేపీకి సానుకూలంగా ఉన్నట్లు క్షేత్రస్థాయి పరిస్థితులు వెల్లడిస్తున్నాయి. హైదరాబాద్ స్థానం ఎంఐఎంకు వదిలి పెడితే మిగిలిన చేవెళ్ల, జహీరాబాద్, మెదక్ నియోజకవర్గాలు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ల మధ్య త్రిముఖ పోటీ ఉన్నట్లు కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి.

రాష్ట్ర రాజధాని హైదరాబాద్లో కాంగ్రెస్ పార్టీకి పట్టు లేకపోవడంతో చేరికలను ప్రోత్సహించి పార్టీని బలోపేతం చేసుకునే దిశలో చొరవ చూవుతోంది. అయినా కూడా ఆశించిన స్థాయిలో మార్పు కనిపించలేదన్న ఆందోళన పార్టీలో వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో మల్కాజ్గిరి, సికింద్రాబాద్, చేవెళ్ల లోకసభ స్థానాలపై కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం ప్రత్యేక దృష్టి సారించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. మల్కాజిగిరిలో బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ను దీటుగా ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డి మరింత శ్రమించాల్సి వస్తోంది. అదేవిధంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని ఎదుర్కొనేందుకు దానం నాగేందర్ను బరిలోదించినప్పటికీ ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి మారతారని విస్తృతంగా ప్రచారం జరగడం ఆశించిన స్థాయిలో ప్రచారం జరగడం లేదన్నభావనతో వెనుకబడి ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. చేవెళ్లలో రంజిత్ రెడ్డి సిట్టింగ్ ఎంపీ అయినప్పటికీ బీజేపీ నుంచి విశ్వేశ్వర రెడ్డి గట్టి పోటీ ఇస్తున్నట్లు పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. దీంతో ఈ మూడు నియోజకవర్గాల పరిధిలో ఓటర్లను ప్రసన్నం చేసుకోడానికి కాంగ్రెస్ పార్టీ మరింత శ్రమించాల్సి వస్తోంది.సాధారణంగానే ఇక్కడ ఉన్నత వర్గాలు ఓట్లు వేసే శాతం చాలా తక్కువ ఉంటున్నందున మధ్య తరగతి, దిగువ మధ్య తరగతి ఓట్లపై దృష్టి పెట్టాల్సి ఉంది. ఆయా వర్గాలను ప్రసన్నం చేసుకునేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా ఏయే ప్రాంతాల్లో ఏయే సామాజిక వర్గాల ప్రజలు ఉన్నారు వారిని పార్టీ వైవు తిప్పుకోడానికి ఉన్న అవకాశాలపై కూడా ఆరా తీస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను కూడా గడపగడపకు తీసుకెళ్లేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తోంది.

## తులం బంగారం హామీ

# ఎప్పుడు నెరవేరుస్తారు

● అందుకే మీరు దేవుళ్ల మీద ప్రమాణం చేస్తున్నారు
● సీఎంకు ఏలేటి మహేశ్వర్ రెడ్డి బహిరంగ లేఖ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తన మాట లను ప్రజలు నమ్మడం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవుళ్ల మీద ప్రమాణం చేస్తున్నారని బీజేపీ శాసన సభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. తాను వివిధ అంశాలపై ముఖ్యమంత్రికి బహిరంగ లేఖ పంపిస్తున్నానని పేర్కొన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్రంలో కరవు కాటకాలు తీవ్రంగా ఉన్నాయన్నారు. వరి ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కౌలు రైతులు సహా రాష్ట్ర రైతాంగానికి రూ.90వేల కోట్లు ఖర్చు పెట్టే స్తోమత ప్రభుత్వానికి ఉందా? అని నిలదీశారు. రైతాంగానికి చేసే ఖర్చుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తాము అధికారంలోకి వస్తే పెళ్లి అయితే అమ్మాయికి తులం బంగారం, లక్ష రూపాయలు ఇస్తామని చెప్పారని... ఈ హామీలు ఎప్పుడు నెరవేరుస్తారు? అని ముఖ్యమంత్రిని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఎమ్మెల్యేలను కాపాడుకోవడానికే తమతో ఇతర పార్టీల ప్రజాప్రతినిధులు టచ్లో ఉన్నారని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారని ఎద్దేవా చేశారు.



# తెలంగాణ రాజకీయం

# రసవత్తరం

## 14 సీట్లే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రచారం
## పడిలేచిన కెరటంలా కేసీఆర్ జనం ముందుకు
## క్లీన్ స్వీప్ తో సత్తా చూపిస్తామంటున్న కమలనాథులు



**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ నేతలను ఏకతాటిపైకి తెచ్చి కాంగ్రెస్ ప్రచారానికి బలమైన ప్రాంతీయ వాదాన్ని తెరమీదికి తీసుకొచ్చారు. అయితే ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఆ పరిస్థితి లేదు. ఇక్కడ కాంగ్రెస్ పునరుజ్జీవనం పొందడంతో పాటు బిజెపి భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్), బీజేపీ పార్టీల నుండి కాంగ్రెస్ లోకి చేరికలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఏడాది క్రితం జనవరి 2023లో, తెలంగాణ రాష్ట్ర సమితిని భారత రాష్ట్ర సమితిగా అని నామకరణం చేసిన తర్వాత ఆపార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కేసీఆర్ జాతీయ స్థాయిలోని నేతలు అరవింద్ కేజ్రీవాల్, భగవంత్ మాన్, పినరయి విజయన్, అఖిలేష్ యాదవ్ తదితరులను ఆహ్వానించి భారీ బహిరంగ సభ నిర్వహించారు. జాతీయ నాయకుడిగా, బీజేపీ, కాంగ్రెస్‌లకు ప్రత్యామ్నాయంగా కేసీఆర్ తన శక్తులను జాతీయస్థాయిలో ఏకతాటిపైకి తెచ్చేందుకు ఈ సమావేశం వేదికగా మారింది. అయితే 2023 నవంబరులో జరిగిన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు తారుమారు కావడంతో బీఆర్ఎస్ గ్రాఫ్ పడిపోయింది.**

ఆర్థికంగా పురోగతిని సాధించిన తెలంగాణ రాష్ట్రంలో, రియల్ ఎస్టేట్ తో పాటు ఇతర వ్యాపార ప్రయోజనాల వంటి అనేక లావాదేవీల సమీకరణాలు ఈ ఫిరాయింపుల వెనుక ఉన్నాయనే వాదన కూడా బలంగా వినిపిస్తోంది. అధికాంలో ఉన్న పార్టీ తమను చట్టపరమైన చర్యల నుండి రక్షణ కల్పించగలదని భావించడం వల్లే ఫిరాయింపులు పెద్దసంఖ్యలో చోటు చేసుకుంటున్నాయి. ఈ వ్యవహారం బిజెపికి సహాయపడిందనే వాదన కూడా ఉంది. బహుజన్ సమాజ్ పార్టీతో సంకీర్ణ ప్రకటనలో బీఆర్ఎస్ నిరాశ స్పష్టంగా కనిపించింది. ఇటీవలి వరకు, బీఎస్పీ నాయకుడు, మాజీ ఐపీఎస్ అధికారి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ కేసీఆర్ మధ్య తీవ్ర వాదోపవాదనలు జరిగాయి. అలాగే కేసీఆర్ వ్యవహారశైలిని ప్రవీణ్‌కుమార్ తీవ్రస్థాయిలో వ్యతిరేకించారు. ప్రవీణ్ కుమార్ ప్రస్తుతం నాగర్‌కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్నారు.

ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీ తరపున అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన నాయకులంతా... తమ నియోజకవర్గ ప్రజల అభిప్రాయానికి అనుగుణంగా పార్టీ మారుతున్నామంటూ... కాంగ్రెస్ కండువా కప్పుకుంటున్నారు. పంచాయితీ స్థాయి నుండి ఎంపీల స్థాయి వరకూ ఇదే తంతు కొనసాగుతుండటంతో ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీ డోలాయమానంలో పడింది. దీనికి తోడు లిక్కర్ స్కాంలో కేసీఆర్ తనయ ఎమ్మెల్సీ కవిత ఆరోపణలు ఎదుర్కొంటూ..ఈడీ అరెస్టు చేసి ఢిల్లీలోని తీహార్ జైలుకు పంపడంతో పార్టీలో అంతర్మథనం ప్రారంభమైంది. ఒకవైపు పార్టీని



కాపాడుకోవడం... మరోవైపు తన కుమార్తెపై వచ్చిన అవినీతి ఆరోపణల మచ్చను తొలగించుకోవడానికి కేసీఆర్ నానా తంటాలు పడుతున్నారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. బిజెపి తన తెలంగాణ జాబితాను చాలా వరకు ప్రకటించగా మరియు కాంగ్రెస్ తన అభ్యర్థులను నిశితంగా ఖరారు చేస్తోంది. బీఆర్ఎస్ నాయకత్వం ఇంకా గెలిచే అభ్యర్థుల కోసం వేట కొనసాగిస్తోంది. గతంలో కేసీఆర్ పెద్ద ఎత్తున ఫిరాయింపులకు పాల్పడ్డారని కొందరు రాజకీయ విశ్లేషకులు ఇప్పుడు గుర్తు చేస్తున్నారు. తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలను కాంగ్రెస్, బీజేపీల మధ్య పోరుగా ఎన్నికల పరిశీలకులు అభివర్ణిస్తున్నారు, బీఆర్ఎస్ మరింత పరాభవం నుంచి కాపాడుకునే ప్రయత్నం చేస్తోంది.

### జాతీయస్థాయి నేతలు ప్రచారం

బిజెపి లోక్‌సభ ప్రచారానికి ప్రధాని మోడీతో పాటు ఇతర జాతీయస్థాయి నేతలు ప్రచారంలో పాల్గొనేందుకు సిద్ధమయ్యారు. మార్చిలో, హెూం మంత్రి అమిత్ షా సికింద్రాబాద్‌లో సోషల్ మీడియా వాలంటీర్ల సమావేశంలో పాల్గొని దిశనిర్దేశం చేశారు. అలాగే పార్టీ సందేశాన్ని వ్యాప్తి చేయడం యొక్క ప్రాముఖ్యత గురించి వారికి నొక్కి చెప్పారు. 17 లోక్‌సభ స్థానాల్లో 10 నుంచి 12 స్థానాలు గెలుచుకోవడమే తమ లక్ష్యమని బీజేపీ నేతలు ప్రకటించారు.

### 14 ఎంపీ సీట్లు కోసం కాంగ్రెస్ వ్యూహం

కాంగ్రెస్ 14 ఎంపీ సీట్లు గెలుచుకుంటుందని రేవంత్ రెడ్డి ప్రకటించారు. కేంద్రంలో బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని తూట్లు పొడుస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆరోపించారు. సూర్యాపేట జిల్లా మేళ్లచెరువులో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన



పాల్గొన్నారు. బీఆర్ఎస్కు 15 ఎంపీ స్థానాలలో డిపాజిట్లు కూడా దక్కవవు అంటూ మంత్రి జోస్యం చెప్పారు. గత పదేళ్లలో బీజేపీ మతతత్వ రాజకీయం చేసి మతాల మధ్య చిచ్చుపెడుతోందని విమర్శించారు. 'తెలంగాణలో బీజేపీ ప్రజల్ని మత పరంగా విభజించి రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తోంది. అభివృద్ధి పనులు ఏమీ చేయలేదు. బీఆర్ఎస్ పార్టీ అయితే కుప్పకూలిపోయింది. ఎన్నికల తర్వాత వాళ్ల మనుగడ నాకైతే ప్రశ్నార్థకమే. బీజేపీ రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని, అప్పుల పాలు చేసింది. ఇండియా కూటమిలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కాబోతున్నారు.

**- వి.వి.వెంకటేశ్వరరావు, ఫ్రీలాన్స్ జర్నలిస్టు. 63008 66637.**

## ఎన్నికల ప్రచారం ముమ్మరం

ఇప్పటికే కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. అయితే వీటిలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు తొలి వరుసలో స్థానం సంపాధించగా... బీఆర్ఎస్ మాత్రం ఇంకా తన పరాజయ పరిస్థితుల నుండి పూర్తిగా కోలుకొని ముందుకు రాలేకపోతోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కేంద్రంలో కాంగ్రెస్, బీజేపీలు ఒకరిపై మరొకరు విమర్శనాస్త్రాలు సంధించుకుంటూ... కేంద్రంలో అధికారం తమదంటే ... తమదని పోటీ

పడుతున్నారు. అయితే 2024 ఎన్నికల్లో మాత్రం బీజేపీ తిరిగి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని పలువురు చెబుతున్నారు. దీనికి కారణం కూడా లేకపోలేదు. కాంగ్రెస్ పార్టీలో నాయకత్వపు లక్షణాల కంటే.. పదువులను చేజిక్కించుకుకోవాలన్న తపనతో ఉండే వారే ఎక్కువ మంది ఉన్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. దీంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన దగ్గరనుండీ కుర్చీ కోసం కొట్టుకోవడమే సరిపోతుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

## ఫిరాయింపులను అరికట్టేందుకు బీఆర్ఎస్ కష్టపడుతోంది..!



2023 డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైన తర్వాత తన పార్టీ నుండి కొనసాగుతున్న ఫిరాయింపులను అరికట్టేందుకు ఈరోజు కేసీఆర్ కష్టపడుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల నేతలు, మాజీ ఎమ్మెల్యేల నుంచి కొంతమంది ఎంపీల వరకు కూడా బీఆర్ఎస్ చాలా మంది నేతలను కోల్పోయింది. బీజేపీ, కాంగ్రెస్. ఇద్దరు బీఆర్ఎస్ ఎంపీల (నాగర్‌కర్నూల్, జహీరాబాద్) పార్టీ ఫిరాయింపు బీజేపీ అవకాశాలను మెరుగు పరచింది. 15 మంది బిఆర్ఎస్ నాయకులు బిజెపిలో ఐదుగురు ఫిబ్రవరి, మార్చిలో పార్టీలో చేరారు. చేవెళ్ల నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ ఎంపీ జి. రంజిత్ రెడ్డి తన అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసేందుకు జరిగిన పార్టీ సమావేశానికి గైర్హాజరైయ్యారు. రంజిత్ కాంగ్రెస్ తీర్థం తీసుకున్నారు. వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్‌ను బీఆర్ఎస్‌ను వీడకుండా నిరోధించేందుకు మార్చి 13న పార్టీ కార్యకర్తలు బీజేపీ కార్యకర్తలతో ఘర్షణకు దిగడంతో వలసలను ఆపడానికి బీఆర్ఎస్ చేస్తున్న పోరాటం బహిరంగ ప్రదర్శనగా మారింది.



## హైదరాబాద్ పార్లమెంట్ స్థానంపై జాతీయ స్థాయిలో చర్చ... !

మునుపెన్నడూ లేని విధంగా ఈ సారి హైదరాబాద్ పార్లమెంట్ స్థానంపై జాతీయ స్థాయిలో చర్చకు దారి తీసింది. ఇక్కడి నుండి ఎంఐఎం పార్టీకి చెందిన అసదుద్దీన్ ఓవైసీ 1994లో చార్మినార్ అసెంబ్లీ స్థానం నుండి పోటీ చేసి విజయం సాధించినప్పటి నుండి వరుసగా ప్రజాప్రతినిధిగా కొనసాగుతూనే ఉన్నారు. రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన 2004 నుండి 2024 వరకూ పార్లమెంట్ సభ్యుడిగా కొనసాగుతూ వస్తున్నారు. అయితే ఆయన చరిత్రను తిరగరాయడానికి విరించి హాస్పటల్స్ చైర్‌పర్సన్ మాధవీలతను ఇప్పుడు బీజేపీ పోటీకి నిలబెట్టింది. అసలు మాధవీలత ఎవరన్నది గత ఏడాది వరకూ ఎవ్వరికీ పరిచయం లేని వ్యక్తి. 2023లో హిందూ సాంప్రదాయబద్ధమైన సిద్ధాంతాలకు అనుగుణంగా... ఒక నిరుపేద బ్రాహ్మణ కుటుంబం నుండి వచ్చిన మాదవీలత అనూహ్యంగా బీజేపీ తెరమీదికి వచ్చారు. గత ఏడాది కాలంగా ఆమె పలు హిందూ సిద్ధాంతాలపై... ఆచార వ్యవహారాలపై తనదైనశైలిలో చేసిన వ్యాఖ్యలు సోషల్‌మీడియాలో వైరల్ కావడంతో బీజేపీ నేతలు మాధవిని తమ పార్టీ అభ్యర్థిగా ఎంపిక చేయడానికి కీలక భూమిక పోషించిందనే చెప్పాలి.

అయితే ఇప్పుడు ప్రచారంలోనూ ఆమె అందరికంటే.. ముందు వరుసలో ఉన్నారనే వార్తలు అందుతున్నాయి. చిన్నారుల నుండి వృద్ధుల వరకూ ఆమె అందరినీ కలుపుకుంటూ ముందు వెళుతున్నారంటే మాధవీలత ప్రచారం ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రధానంగా హైదరాబాద్ పార్లమెంట్ స్థానంలోని అసెంబ్లీ స్థానాల్లోనూ మాధవీలత బీజేపీ అభ్యర్థుల విజయానికి కీలక భూమిక పోషించే వీలుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మాధవీలతను పార్లమెంట్ సభ్యురాలిగా గెలిపించేందుకు కేంద్రంలోని బీజేపీ పెద్దలు త్వరలో హైదరాబాద్ లో ప్రచారం చేసేందుకు వస్తున్నట్లు తెలుస్తోంది. హిందూత్వవాదిగా మాధవీలత గెలిచినా... ఓడినా... ఒక సీనియర్ పొలిటీషియన్‌పై ధైర్యంగా పోటీకి నిలబడిన వ్యక్తిగా ఆమె ఒక చరిత్రను సృష్టించనున్నారు. ఇప్పటి వరకూ అసదుద్దీన్ ఓవైసీ పై ఏ ఒక్క మహిళా పోటీ చేసిన దాఖలాలు లేవు. దీంతో ఓవైసీపై పోటీకి చేస్తున్న మహిళగా మాధవీలత రికార్డును సొంతం చేసుకోనున్నారు. ఒకవేళ ఆమె హైదరాబాద్ ఎంపీగా విజయం సాధిస్తే... కేంద్రంలో మంత్రిపదవిని చేపట్టే అవకాశాలు కూడా ఉన్నాయంటున్నారు. మాధవీలత అనర్గళంగా ఐదు భాషల్లో మాట్లాడగలరు.. రాయగలరు.. చదవ గలరు కూడా... ఆమె చమత్కారమైన మాటలు ఒక మంత్రాల్లా అనిపిస్తాయని హిందూవాదులు చెబుతున్నారు.

సూర్య
విజయవాడ
మంగళవారం
23 ఏప్రిల్ 2024




# కేకేఆర్ చేతిలో ఆర్‌సిబి ఓటమి

ఐపీఎల్ 2024 సీజన్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) పేలవ ప్రదర్శన కొనసాగుతోంది. ఈ టోర్నీలో నిలవాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్లోనూ ఆర్సీబీ ఓటమిపాలైంది. దురదృష్టానికి బ్రాండ్ అంబాసిడర్గా మారిన ఆర్సీబీ వరుసగా ఆరో పరాజయాన్ని మూటగట్టుకుంది. కోల్కతా నైట్రైడర్స్తో ఆదివారం ఆఖరి బంతి వరకు ఉత్కంఠగా సాగిన మ్యాచ్లో ఒక్క పరుగు తేడాతో ఓటమిపాలైంది. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన కేకేఆర్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 222 పరుగులు చేసింది. ఫిల్ సాల్ట్(14 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్సతో 48), ఆండ్రీ రస్సెల్(20 బంతుల్లో 4 ఫోర్లతో 27 నాటౌట్) విధ్వంసకర బ్యాటింగ్తో చెలరేగారు. శ్రేయస్ అయ్యర్(36 బంతుల్లో 7 ఫోర్లు, సిక్స్తో 50) హాఫ్ సెంచరీతో రాణించగా.. రమణ్దీప్ సింగ్(9 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సతో 24 నాటౌట్) మెరుపులు మెరిపించాడు. ఆర్సీబీ బౌలర్లలో యశ్ దయాల్ (2/56), కామెరూన్ గ్రీన్(2/35) రెండేసి వికెట్లు తీయగా.. మహమ్మద్ సిరాజ్(1/40), లాకీ ఫెర్గూసన్(1/47) తలో వికెట్ తీసారు. అనంతరం లక్ష్యచేధనకు దిగిన ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 221 పరుగులకు ఆలౌటైంది. విల్ జాక్స్(32 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్సతో 55), రజత్ పటీదార్(23 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్సతో 52) హాఫ్ సెంచరీలతో రాణించారు. దినేశ్ కార్తీక్(18 బంతుల్లో 3 ఫోర్లతో 24), కర్ణ్ శర్మ(7 బంతుల్లో 3 సిక్సతో 20) మెరుపులు మెరిపించారు. కేకేఆర్ బౌలర్లలో ఆండ్రీ రస్సెల్(3/25) మూడు వికెట్లు తీయగా.. సునీల్ నరైన్, హర్షిత్ రాణా రెండేసి వికెట్లు పడగొట్టారు. మిచెల్ స్టార్క్, వరుణ్ చక్రవర్తి తలో వికెట్ తీసారు.

**ప్లే ఆఫ్స్ చేరాలంటే..?**

ఈ పరాజయంతో ప్లే ఆఫ్స్ రేసు నుంచి ఆర్సీబీ తప్పుకుంది. అద్భుతాలు జరిగితే తప్ప ఆ జట్టు టోర్నీలో ముందడుగు వేయలేని పరిస్థితి.

## ముంబయి ఇండియన్స్‌ని హడలెత్తించిన సందీప్ శర్మ



- టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన ముంబయి
- 20 ఓవర్లలో 9 వికెట్లకు 179 పరుగులు
- రాణించిన తిలక్ వర్మ, వధేరా
- 5 వికెట్లు తీసిన సందీప్ శర్మ

రాజస్థాన్ రాయల్స్ తో పోరులో మొదట బ్యాటింగ్ చేసిన ముంబయి ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 179 పరుగులు చేసింది. రాజస్థాన్ రాయల్స్ మీడియం పేసర్ సందీప్ శర్మ ధాటికి ముంబయి ఇండియన్స్ కకావికలం కాగా... తెలుగుతేజం తిలక్ వర్మ, నేహాల్ వధేరా రాణించడంతో ఆ మాత్రం స్కోరైనా వచ్చింది. సందీప్ శర్మ 18 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టడం విశేషం. ముంబయి ఇండియన్స్ 52 పరుగులకే 4 వికెట్లు కోల్పోయింది. రోహిత్ శర్మ 6 పరుగులకే అవుట్ కాగా, మరో ఓపెనర్ ఇషాన్ కిషన్ (0) డకౌట్ అయ్యాడు. సూర్యకుమార్ యాదవ్ (10) కూడా విఫలమయ్యాడు. మహ్మద్ నబీ (17 బంతుల్లో 23) దూకుడుగా ఆడే ప్రయత్నం చేసినా, చహల్ బౌలింగ్ లో అతడికే క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు.

ఈ దశలో తిలక్ వర్మ, వధేరా జోడీ అద్భుతంగా ఆడి ముంబయి స్కోరును ముందుకు నడిపించింది. వీరిద్దరూ ఐదో వికెట్ కు 99 పరుగులు జోడించి ముంబయికి గౌరవప్రదమైన స్కోరును అందించారు. తిలక్ వర్మ 45 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సర్లతో 65 పరుగులు చేశాడు. వధేరా 24 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సులతో 49 పరుగులు సాధించాడు. కెప్టెన్ హార్దిక్ పాండ్యా 10 పరుగులకే వెనుదిరగ్గా, టిమ్ డేవిడ్ (3) సైతం అదే బాటలో నడిచాడు. చివర్లో 7 పరుగుల తేడాతో 4 వికెట్లు చేజార్చుకున్న ముంబయి పెద్దగా పరుగులు చేయలేకపోయింది. రాజస్థాన్ బౌలర్లలో సందీప్ శర్మ 5, ట్రెంట్ బౌల్ట్ 2, అవేష్ ఖాన్ 1, చహల్ 1 వికెట్ తీశారు.



## చరిత్ర సృష్టించిన యుజ్వేంద్ర చాహల్

రాజస్థాన్ రాయల్స్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ చరిత్ర సృష్టించాడు. ఐపీఎల్ చరిత్రలోనే 200 వికెట్లు తీసిన తొలి బౌలర్గా చరిత్రకెక్కాడు. ఐపీఎల్ 2024 సీజన్లో భాగంగా ముంబై ఇండియన్స్తో సోమవారం జరిగిన మ్యాచ్లో యుజ్వేంద్ర చాహల్ ఈ ఫీట్ సాధించాడు. మహమ్మద్ నబీని రిటర్న్ క్యాచ్గా పెవిలియన్ చేర్చడం ద్వారా ఐపీఎల్లో 200 వికెట్ల మైలు రాయిని అందుకున్నాడు. 17 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో మొట్టమొదటగా ఆర్పీ సింగ్ 50 వికెట్ల ఘనతను అందుకోగా.. లసిత్ మలింగా 100 వికెట్లు, 150 వికెట్ల మైలురాయిని అందుకున్నాడు. 2010లో ఆర్పీ సింగ్ 50 వికెట్ల ఫీట్ సాధిస్తే.. మలింగా 2013లో 100, 2017లో 150 వికెట్ల ఫీట్ను పూర్తి చేశాడు. తాజా మ్యాచ్లో చాహల్ 200 వికెట్ల ఘనతను అందుకున్నాడు. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 179 పరుగులు చేసింది. తెలుగు తేజం తిలక్ వర్మ(45 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సతో 65) హాఫ్ సెంచరీతో రాణించగా.. యువ ప్లేయర్ నెహాల్ వదేరా(24 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సతో 49) సత్తా చాటాడు. రాజస్థాన్ రాయల్స్ బౌలర్లలో సందీప్ శర్మ 5 వికెట్లతో రాజస్థాన్ రాయల్స్ పతనాన్ని శాసించగా.. ట్రెంట్ బౌల్ట్ రెండు వికెట్లు తీసాడు. అశ్విన్, చాహల్ తలో వికెట్ పడగొట్టారు.

## చరిత్ర సృష్టించిన దొమ్మరాజు గుకేష్



భారత చెస్ ప్లేయర్ గుకేష్ దొమ్మరాజు.. చరిత్ర సృష్టించాడు. ప్రఖ్యాత ప్రపంచ చెస్ ఫెడరేషన్ టోర్నమెంట్లో విజయం సాధించాడు. అతి పిన్న వయస్సులో ఈ టైటిల్ను గెలుచుకున్న రెండో ఆటగాడు అతనే. గతంలో భారత్కే చెందిన గ్రాండ్ మాస్టర్ విశ్వనాథన్ ఆనంద్ ఘనతను సాధించాడు. ఫిడె క్యాండిడేట్స్ చెస్ టోర్నమెంట్ 2024 ఫైనల్ రౌండ్స్ కెనడాలోని టోరంటోలో ఏర్పాటయ్యాయి. రెండు గేమ్లుగా ఫైనల్ రౌండ్ సాగింది. ఫైనల్ రౌండ్లో అమెరికాకు చెందిన హికారు నకమురాను నిలువరించగలిగాడు గుకేష్. వారిద్దరి మధ్య జరిగిన గేమ్ డ్రాగా ముగిసింది. రష్యాకు చెందిన ఇయాన్ నెపోమ్నియాచ్చి- ఫ్యాబియానో కరువానా మధ్య జరిగిన మరో గేమ్ కూడా డ్రా అయింది. అప్పటికే గుకేష్ తొమ్మిది పాయింట్లతో ముందంజలో ఉండటంతో అతన్ని విజేతగా ప్రకటించింది ఫిడె. ఇందులో గెలవాలంటే 14 పాయింట్లను సాధించాల్సి ఉంటుంది. ఎవరికీ అన్ని పాయింట్లు దక్కలేదు.

ఫైనల్ రౌండ్కు చెందిన నలుగురు ప్లేయర్లల్లో అత్యధికంగా తొమ్మిది పాయింట్లతో గుకేష్ మొదటిస్థానంలో నిలిచాడు. ఈ విజయంతో వరల్డ్ చెస్ ఛాంపియన్షిప్ టోర్నమెంట్లో ఆడే అవకాశం లభించిందతనికి. ఈ టోర్నమెంట్లో చైనాకు చెందిన వరల్డ్ చెస్ ఛాంపియన్ గ్రాండ్ మాస్టర్ డింగ్ లైరెన్తో తలపడనున్నాడు. గ ఏడాది హాంగౌలో జరిగిన ఆసియా క్రీడోత్సవాల్లో చెస్ టోర్నీలో రజత పతకం సాధించాడు గుకేష్. ఫిడె క్యాండిడేట్స్ టోర్నమెంట్ 2024ను గెలిచిన గుకేష్పై ప్రశంసల వర్షం కురుస్తోంది. విశ్వనాథన్ ఆనంద్, వ్లాదిమిర్ క్రామ్నిక్, కోనేరు హంపి, డేవిడ్ హావెల్, తాన్యా సచ్దేవ్, హాన్స్ నీమన్, దేశీయ పారిశ్రామిక దిగ్గజం ఆనంద్ మహీంద్ర వంటి ప్రముఖులు గుకేష్ను అభినందించారు.

## తక్కువ పరుగులు చేయడమే మా ఓటమిని శాసించింది



బ్యాటింగ్లో 10-15 పరుగులు తక్కువ చేయడం తమ ఓటమిని శాసించిందని పంజాబ్ కింగ్స్ కెప్టెన్ సామ్ కరణ్ తెలిపాడు. ఐపీఎల్ 2024 సీజన్లో భాగంగా గుజరాత్ టైటాన్స్తో ఆదివారం జరిగిన మ్యాచ్లో పంజాబ్ కింగ్స్ 3 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 142 పరుగులకు కుప్పకూలింది. ప్రభ్సిమ్రాన్ సింగ్(21 బంతుల్లో 3 ఫోర్లతో 35), హర్ప్రీత్ బ్రార్(12 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్తో 29), సామ్ కరణ్(19 బంతుల్లో 2 ఫోర్లతో 20) టాప్ స్కోరర్లుగా నిలిచారు. గుజరాత్ టైటాన్స్ బౌలర్లలో సాయికిషోర్ నాలుగు వికెట్లు పడగొట్టగా.. మోహిత్ శర్మ, నూర్ అహ్మద్ రెండేసి వికెట్లు తీయగా.. రషీద్ ఖాన్ ఓ వికెట్ పడగొట్టాడు. అనంతరం లక్ష్యచేధనకు దిగిన గుజరాత్ టైటాన్స్ 19.1 ఓవర్లలో 7 వికెట్లకు 146 పరుగులు చేసి 5 బంతులు మిగిలి ఉండగానే గెలుపొందింది.

శుభ్మన్ గిల్(29 బంతుల్లో 5 ఫోర్లతో 35), సాయి సుదర్శన్(34 బంతుల్లో 3 ఫోర్లతో 31) టాప్ స్కోరర్లుగా నిలవగా.. రాహుల్ తెవాటియా(18 బంతుల్లో 7 ఫోర్లతో 36 నాటౌట్) మెరుపులు మెరిపించాడు. పంజాబ్ బౌలర్లలో హర్షల్ పటేల్ మూడు వికెట్లు తీయగా.. లియామ్ లివింగ్ స్టోన్ రెండు వికెట్లు పడగొట్టాడు. అర్ష్దీప్ సింగ్కు ఓ వికెట్ దక్కింది. ఈ మ్యాచ్ అనంతరం తమ ఓటమిపై స్పందించిన సామ్ కరణ్.. బ్యాటింగ్లో మరో 15 పరుగులు చేసుంటే ఫలితం మరోలా ఉండేదని చెప్పాడు.

'బ్యాటింగ్లో మేం 10-15 పరుగులు తక్కువ చేశాం. అయినా బంతితో అద్భుత ప్రదర్శన కనబర్చాం. విజయం కోసం మే పోరాడిన తీరు... మా కమిట్మెంట్ అద్భుతం. కానీ ఈ పోరాటం సరిపోలేదు. అఫ్గానిస్థాన్ స్పిన్నర్లు వరల్డ్ క్లాస్ బౌలర్లు. సాయికిషోర్ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ఈ ముగ్గురే అసాధారణ ప్రదర్శనతో మా విజయవకాశాలను దెబ్బతీసారు. ఈ పిచ్ను ఉపయోగించుకోవడం మూడో సారి. 160 పరుగులు చేసుంటే ఫలితం మరోలా ఉండేది. పవర్ ప్లేలో ప్రభ్సిమ్రాన్ అద్భుతంగా ఆడాడు.

కానీ దురదృష్టవశాత్తు అతని వికెట్ తర్వాత మేం వరుసగా వికెట్లు కోల్పోయాం. టోర్నీలో నిలవాలంటే ఇప్పుడేం చేయాలో మాకు తెలుసు. ప్రతీ మ్యాచ్ గెలవాల్సిందే.'అని సామ్ కరణ్ చెప్పుకొచ్చాడు.

### రూ.24.75 కోట్ల స్టార్క్ ఫెయిల్యూర్స్‌పై తొలిసారి స్పందించిన ఫ్రాంచైజీ



ఐపీఎల్ 2024 సీజన్లో కోల్కత నైట్ రైడర్స్ తన విజయాల పరంపరను కొనసాగిస్తోంది. తన సొంత గడ్డపై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్ను కూడా కాపాడుకోగలిగింది. పరాజయం అంచుల వరకూ వెళ్లినా మడమ తిప్పలేదు. ఒక పరుగు తేడాతో విజయాన్ని అందుకోగలిగింది కోల్కత నైట్రైడర్స్. ఆదివారం మధ్యాహ్నం ఈడెన్ గార్డెన్స్లో జరిగిన మ్యాచ్లో తొలుత బ్యాటింగ్కు దిగిన నైట్ రైడర్స్ నిర్ణీత 20 ఓవర్లల్లో ఆరు వికెట్ల నష్టానికి 222 పరుగులు చేసింది. ఒకరిద్దరు తప్ప మిగిలిన బ్యాటర్లు మొత్తం సత్తా చాటారు. స్కోర్ బోర్డుపై భారీగా పరుగులను జమ చేయడానికి కృషి చేశారు. ఫిల్ సాల్ట్- 48, శ్రేయాస్ అయ్యర్- 50, రింకూసింగ్- 24, ఆండ్రీ రస్సెల్- 26 (నాటౌట్), రమణ్దీప్ సింగ్ ధాటిగా ఆడటం వల్ల స్కోర్ 220 పరుగులను దాటింది. ఆ టార్గెట్ను ఛేదించడానికి చిట్టచివరి వరకూ పోరాడింది ఆర్సీబీ. 20 ఓవర్లల్లో 221 పరుగుల వద్ద ఆలౌట్ అయింది. ఒక్క పరుగు తేడాతో ఓడింది. ఈ మ్యాచ్లో చివరి ఓవర్ సంధించిన మిచెల్ స్టార్క్.. కేకేఆర్ టీమ్తో పాటు అభిమానులనూ టెన్షన్ పెట్టించిన విషయం తెలిసిందే. చివరి ఆరు బంతుల్లో 21 పరుగులు చేయాల్సిన దశలో బౌలింగ్కు దిగాడు స్టార్క్. 1, 3,4 బంతులను సిక్సర్లుగా మలిచాడు కర్ణ్ శర్మ. దీనితో ఈక్వేషన్లు రెండు బంతుల్లో మూడు పరుగులుగా మారింది. నాలుగో బంతిని లాంగ్ ఆన్ దిశగా భారీ షాట్ ఆడబోయాడు కర్ణ్ శర్మ. అతని బ్యాట్ నుంచి బుల్లెట్ వేగంతో దూసుకొచ్చిన బంతిని సక్సెస్ఫుల్గా అందుకున్నాడు స్టార్క్.

చివరి బంతికి లోకీ ఫెర్గూసన్ రనౌట్ కావడంతో ఆర్సీబీ ఇన్నింగ్కు తెర పడింది. ఈ మ్యాచ్లో మిఛెల్ స్టార్క్ మూడు ఓవర్లల్లో 55 పరుగులు ఇచ్చి ఒక్క వికెట్ మాత్రమే పడగొట్టాడు. ఈ సీజన్ మొత్తానికి కూడా అతను అంచనాలకు తగ్గట్టుగా ఆడట్లేదు. వికెట్లను పడగొట్టలేకపోతున్నాడు. ఇప్పటివరకు ఏడు మ్యాచ్లను స్టార్క్ ఆరు వికెట్లు మాత్రమే తీసుకున్నాడు. 287 పరుగులు ఇచ్చుకున్నాడు. అతని బెస్ట్ బౌలింగ్ ఫిగర్ 3/28. స్టార్క్ను 24.75 కోట్ల రూపాయలు పెట్టి హైర్ చేసుకుంది కేకేఆర్. ఆ స్థాయిలో మాత్రం అతను ఆడట్లేదనేది ఈ లెక్కలను బట్టి ఇట్టే చెప్పేయొచ్చు. అయినప్పటికీ- అతనిపై కోల్కత నైట్ రైడర్స్ ఫ్రాంఛైజీ గట్టి నమ్మకాన్నే పెట్టుకుంది. స్టార్క్ ఫెయిల్యూర్స్పై తొలిసారిగా కేకేఆర్ సీఈఓ వెంకీ మైసూర్ స్పందించారు. స్టార్క్ను ఓ సూపర్ స్టార్గా, క్వాలిటీ ప్లేయర్గా అభివర్ణించారు. అతన్ని పెట్టుబడి రూపంలో చూడలేమని వ్యాఖ్యానించారు. మెగా ఆక్షన్ సందర్భంగా ఎలాంటి ప్లేయర్ను తీసుకోవాలనేది ముందుగానే ప్లాన్ చేసుకుంటామని, అతని ఆటతీరు ఎలా ఉంటుందనేది అన్ ప్లాన్డా ఉంటుందని పేర్కొన్నారు. స్టార్క్ వంటి ప్లేయర్ ఉంటే జట్టుకు అదనపు బలం అవుతుందని వెంకీ మైసూర్ అన్నారు. గెలుపోటములు లేదా ప్లేయర్ ఫామ్ను కోల్పోవటం సర్వసాధారణమేనని చెప్పారు. ఫామ్లోకి వచ్చినప్పుడు స్టార్క్ గేమ్ ఎలా ఉంటుందో అందరికీ తెలిసిందేనని అన్నారు. అతన్ని జట్టులోకి తీసుకోవడం పట్ల ఫ్రాంఛైజీ సూపర్ హ్యాపీగా ఉందని పేర్కొన్నారు.

# గోల్డెన్ ఛాన్స్ మిస్...

## టీ20 ప్రపంచకప్ టీమ్ నుంచి దినేశ కార్తీక్ ఔట్!



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) వెటరన్ వికెట్ కీపర్ దినేశ్ కార్తీక్ బంగారం లాంటి అవకాశాన్ని చేజార్చుకున్నాడు. కెరీర్ చివరి దశలో ఉన్న దినేశ్ కార్తీక్.. ఐపీఎల్ 2024 సీజన్లో విధ్వంసకర బ్యాటింగ్తో చెలరేగుతున్నాడు. తనదైన హిట్టింగ్తో ఆర్సీబీకి మంచి ఫినిషర్గా మారాడు. నిలకడగా రాణిస్తూ.. టీ20 ప్రపంచకప్ జట్టు రేసులో నిలిచాడు. అసాధారణ ప్రదర్శనతో అతను సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించాడు. క్రికెట్ ఎక్స్పర్ట్స్ సైతం దినేశ్ కార్తీక్ను ఎంపిక చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే కోల్కతా నైట్రైడర్స్(కేకేఆర్)తో ఆదివారం జరిగిన మ్యాచ్లో దినేశ్ కార్తీక్ ఘోర తప్పిదం చేశాడు. అతను చేసిన ఈ మిస్టేక్ ఆర్సీబీ విజయవకాశాలను దెబ్బతీయడంతో పాటు వరల్డ్ కప్ రేసు నుంచి తప్పుకునేలా చేసింది. ఆర్సీబీ విజయానికి 12 బంతుల్లో 31 పరుగులు కావాల్సిన సమయంలో దినేశ్ కార్తీక్ బ్లండర్ మిస్టేక్ చేశాడు. 19వ ఓవర్లో దినేశ్ కార్తీక్ ఓ సిక్సర్, బౌండరీ బాదాడు. కానీ ఆ తర్వాతి మూడు బంతులను డాట్ చేయడంతో ఔటయ్యాడు. సింగిల్ తీసే ప్రయత్నం కూడా చేయలేదు. ఆఖరి ఓవర్లో ఆర్సీబీ విజయానికి 21 పరుగులు అవసరమవ్వగా.. కర్ణ్ శర్మ మూడు సిక్సు బాది ఆశలు రేకెత్తించాడు. కానీ 2 బంతుల్లో 3 పరుగులు చేయాల్సిన స్థితిలో అతను ఔటవ్వడంతో కేకేఆర్ ఒక్క పరుగుతో గెలిచింది. దాంతో దినేశ్ కార్తీక్ సింగిల్ తీసి కర్ణ్ శర్మకు బ్యాటింగ్ ఇచ్చి ఉంటే ఫలితం మరోలా ఉండేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ క్రమంలోనే దినేశ్ కార్తీక్పై విమర్శల వర్షం కురుస్తోంది. పరిస్థితులకు తగ్గట్లు ఆడలేని దినేశ్ కార్తీక్ను టీ20 ప్రపంచకప్ జట్టును ఎంపిక చేయకపోవడమే ఉత్తమమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఏది ఏమైనా కేకేఆర్పై ఆర్సీబీని దినేశ్ కార్తీక్ గెలిపించి ఉంటే అతన్ని ప్రపంచకప్ జట్టులోకి తీసుకునే అవకాశాలు మెరుగయ్యేవి. ఈ సీజన్లో 8 మ్యాచ్లు ఆడిన ఆర్సీబీ ఏడింటిలో ఓడి ప్లే ఆఫ్స్ రేసు నుంచి తప్పుకుంది. టోర్నీలో మిగిలిన 6 మ్యాచ్లకు ఆరు గెలిచినా ఆర్సీబీ ప్లే ఆఫ్స్ చేరే అవకాశం లేదు.

## గట్టిగా తిట్టాలని ఉంది.. కానీ: సునీల్ గవాస్కర్ ఫైర్



ఐపీఎల్ 2024 సీజన్ అంచనాలకు అందట్లేదు. అనూహ్యంగా భారీ స్కోర్లు నమోదవుతున్నాయి. 50- ఓవర్ల ఫార్మట్ తరహాలో మ్యాచ్లు సాగుతున్నాయి. ప్రత్యేకించి.. సన్రైజర్స్ హైదరాబాద్. ఈ జట్టు ఆటతీరుకు హద్దులు ఉండట్లేదు. టీ20 గేమ్లో ఉండే హద్దులన్నింటినీ చెరిపేసింది. ఈ జట్టు 260కి పైగా స్కోర్ను నమోదు చేస్తోందంటే నమ్మశక్యం కావట్లేదు క్రికెట్ పండితులకు. తొలుత ముంబై ఇండియన్స్పై 277 పరుగుల టార్గెట్ పెట్టింది. అనంతరం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుపై ఏకంగా 287 పరుగులు చేసింది. తన 277 పరుగుల రికార్డును తానే తిరగరాసింది ఎస్ఆర్హెచ్. అక్కడితో ఆరెంజ్ ఆర్మీ స్పీడుకు బ్రేకులు పడలేదు. ఢిల్లీ కేపిటల్స్పైనా తన ప్రతాపాన్ని చూపింది. 266 పరుగుల స్కోర్ చేసింది. ఇదంతా కూడా ఒకే ఒక్క సీజన్లోనే కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. గతంలో ఓ మోస్తరు స్కోర్ చేయడానికి కూడా ఆపసోపాల పడే సన్రైజర్స్ మూడుసార్లు 260కి పైగా స్కోర్లు బాదడం అంటే మాటలు కాదు. కోల్కత నైట్రైడర్స్- రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మ్యాచ్లోనూ స్కోర్ 220ని దాటేసింది. రెండు జట్లు కూడా 220ని అధిగమించాయి ఆ మ్యాచ్లో. అంతకుముందు రాజస్థాన్ రాయల్స్ సైతం భారీ స్కోర్ను సాధించిన విషయం తెలిసిందే. కోల్కత నైట్రైడర్స్ నిర్దేశించిన 223 పరుగులను రాయల్ ఛాలెంజర్స్ ఛేదించింది. ఈ పరిణామాలన్నీ కూడా బౌలర్లకు చుక్కలు చూపెడుతున్నాయి. వారి కేరీర్పై సైతం తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. బౌలర్ ధారాళంగా పరుగులను ఇచ్చుకున్నాడనే కారణంతో తుదిజట్టులో తీసుకోవడానికి వెనుకాడుతోండటమే దీనికి నిదర్శనంగా చెప్పుకోవచ్చు. కేకేఆర్పై మ్యాచ్లో రీస్ టోప్లేకు ఛాన్స్ ఇవ్వలేదు ఆర్సీబీ. దీనిపై సునీల్ గవాస్కర్ స్పందించారు. బౌలర్లను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. దీనికోసం భారత క్రికెట్ కంట్రోల్ బోర్డ్ తక్షణ చర్యలకు దిగాలని అభిప్రాయపడ్డారు. బౌండరీ లైన్ను ఇంకొంత పెంచాలని బీసీసీఐకి సూచించారాయన. బౌండరీ రోప్, దాని వెనక ఉండే అడ్వర్టయిజ్మెంట్ ఎల్ఈడీ బోర్డులను రెండు మూడు మీటర్లు వెనక్కి జరపాలని అన్నారు.

అలా చేస్తే గానీ బౌలర్లను కాపాడుకోలేమని గవాస్కర్ అన్నారు. బౌండరీ రోప్ను పెంచడం వల్ల సిక్సా వెళ్లాల్సిన బంతి క్యాచ్గా మారుతుందని పేర్కొన్నారు. బ్యాటర్లు, బౌలర్ల మధ్య ఉండే తేడా చెరిగిపోవడం క్రికెట్కు ఏ మాత్రం మంచిది కాదని సునీల్ గవాస్కర్ అన్నారు. ఈ తేడా లేనప్పుడు మ్యాచ్లన్నీ బోరింగ్గా మారుతాయని వ్యాఖ్యానించారు.



## నరైన్ నయా రికార్డు

ఐపీఎల్ 2024 సీజన్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మరో పరాజయాన్ని మూటగట్టుకుంది. కోల్కత నైట్రైడర్స్పై ఓడిపోయింది. ఆ జట్టుకు ఇది వరుసగా ఆరో ఓటమి. ఇప్పటివరకు ఆడిన ఎనిమిది మ్యాచ్లల్లో ఆర్సీబీ గెలిచింది ఒక్కటే. ఈ వరుస ఓటముల తరువాత ప్లేఆఫ్స్ చేరుకునే అవకాశాలను దాదాపుగా కోల్పోయినట్టయింది. ఆదివారం మధ్యాహ్నం కోల్కత ఈడెన్ గార్డెన్స్లో జరిగిన మ్యాచ్లో ఒక పరుగు తేడాతో ఓడిపోయింది ఆర్సీబీ. తొలుత బ్యాటింగ్కు దిగిన నైట్ రైడర్స్ నిర్ణీత 20 ఓవర్లల్లో ఆరు వికెట్ల నష్టానికి 226 పరుగులు చేసింది.

ఈ టార్గెట్ను ఛేదించడానికి చిట్టచివరి వరకూ పోరాడింది ఆర్సీబీ. 20 ఓవర్లల్లో 221 పరుగుల వద్ద ఆలౌట్ అయింది. 222 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ప్రారంభ ఓవర్లల్లో ధాటిగా ఆడింది ఆర్సీబీ. ఓపెనర్లతో పాటు మిడిలార్డర్ బ్యాటర్లు విఫలం కావడం జట్టు పరాజయానికి దారి తీసింది. టాప్ ఆర్డర్లో విల్ జాక్స్- 55, రజత్ పటిదార్- 52 తరువాత ఈ స్థాయిలో ఎవరూ భారీ స్కోర్ గానీ, భాగస్వామ్యాన్ని గానీ నమోదు చేయలేకపోయారు. ఈ మ్యాచ్లో బ్యాటింగ్లో విఫలమైన కోల్కత నైట్ రైడర్స్ ఆల్రౌండర్ సునీల్ నరైన్.. బంతితో రాణించాడు. కీలక వికెట్ల పడగొట్టాడు. తన నాలుగు ఓవర్ల కోటాలో 34 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు తీసుకున్నాడు. కామెరాన్ గ్రీన్, మహిపాల్ లోమ్రార్ను పెవిలియన్ దారి పట్టించాడు. ఈ రెండు వికెట్లను తీసుకోవడంతో ఓ సరికొత్త చరిత్రను సునీల్ నరైన్ సృష్టించినట్టయింది. ఐపీఎల్లో ఒకే ఫ్రాంఛైజీ తరఫున ఆడుతూ అత్యధిక వికెట్లను పడగొట్టిన బౌలర్గా నిలిచాడు. 169 మ్యాచ్లల్లో 172 వికెట్లు పడగొట్టాడు సునీల్ నరైన్. అతని బెస్ట్ బౌలింగ్ ఫీగర్.. 5/19. గతంలో ఈ రికార్డు లసిత్ మలింగ పేరు మీద ఉండేది. ముంబై ఇండియన్స్ తరఫున ఐపీఎల్ మ్యాచ్లను ఆడిన శ్రీలంక లెజెండరీ ఫాస్ట్ బౌలర్ మలింగ.. 122 మ్యాచ్లల్లో 170 వికెట్లను తీసుకున్నాడు.

దీన్ని బ్రేక్ చేశాడు సునీల్. తన వికెట్ల సంఖ్యను 172కు పెంచుకోగలిగాడు. సింగిల్ ఫ్రాంఛైజీ తరఫున అత్యధిక వికెట్లను పడగొట్టిన బౌలర్ల జాబితాలో జస్ప్రీత్ బుమ్రా- 158 (ముంబై ఇండియన్స్), భువనేశ్వర్ కుమార్- 150 (సన్రైజర్స్ హైదరాబాద్), డ్వేన్ బ్రావో- 140 (చెన్నై సూపర్ కింగ్స్) ఉన్నారు. బుమ్రా, భువనేశ్వర్ కుమార్ ఇంకా మ్యాచ్లను ఆడుతున్న నేపథ్యంలో వీరిద్దరిలో ఎవరో ఒకరు ఈ రికార్డును చేరుకునే అవకాశం ఉంది.

# సూర్య సినిమా




## ఆ ఒక్కటీ అడక్కు ట్రైలర్‌ని ఎంజాయ్ చేశాను- నాని

నేచురల్ స్టార్ నాని లాంచ్ చేసిన అల్లరి నరేష్, మల్లి అంకం, రాజీవ్ చిలక, చిలక ప్రొడక్షన్స్ ఆ ఒక్కటీ అడక్కు హిలేరియస్ ట్రైలర్ కామెడీ కింగ్ అల్లరి నరేష్ ఔట్ అండ్ ఔట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'ఆ ఒక్కటీ అడక్కు' తో రాబోతున్నారు. మల్లి అంకం దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రాన్ని చిలక ప్రొడక్షన్స్ బ్యానర్పై రాజీవ్ చిలక నిర్మిస్తున్నారు. అల్లరి నరేష్ చాలా కాలం తర్వాత చేస్తున్న కామెడీ ఎంటర్ టైనర్ కావడంతో ఈ సినిమాపై ప్రత్యేక ఆసక్తి నెలకొంది. ఈ సినిమా టీజర్కి కూడా పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్ను నేచురల్ స్టార్ నాని లాంచ్ చేశారు. నేచురల్ స్టార్ నాని మాట్లాడుతూ.. ఈ వేడుకకు రావడం చాలా సంతోషంగా వుంది. నరేష్ ఇలాంటి వేడుకలకు రమ్మని సాధారణంగా నన్ను అడగరు. అడిగారంటేనే ఈ సినిమా తన మనసుకు ఎంత దగ్గరైయిందో అర్థమౌతుంది. ఆ ఒక్కటీ అడక్కు.. నరేష్ నాన్న గారు డైరెక్ట్ చేసిన టైటిల్ వాడటం వలన స్పెషల్ కనెక్షన్ వుందని అనుకుంటున్నాను. నరేష్ అద్భుతమైన నటుడు. తను బ్యాక్ టు బ్యాక్ కామెడీ సినిమాలు చేస్తుంటే వాటికి కొంచెం బ్రేక్ ఇవ్వమని నేనే కోరాను. కానీ ఈ ట్రైలర్ చూస్తుంటే ఈ బ్రేక్‌లో తన కామెడీ మిస్ అయ్యానని అనిపించింది. ఇందులో పెళ్లి కంటెంట్ అందరూ రిలేట్ అయ్యేలా వుంది. అందరూ హాయిగా ఎంజాయ్ చేసే సినిమా అని ట్రైలర్ చూస్తుంటే అర్థమౌతున్నాను. ట్రైలర్ ని చాలా ఎంజాయ్ చేశాను. మే 3న నరేష్ తో కలసి సినిమాని ఎంజాయ్ చేయడానికి ఎదురుచూస్తున్నాను. 'ఆ ఒక్కటీ అడక్కు'తనని మరో మెట్టు ముందుకు తీసుకువెళ్లాలని కోరుకుంటున్నాను. ఫారియా అందమైన చిరునవ్వు గల నటి. దర్శకుడు మల్లి గారికి ఆల్ ది బెస్ట్. చాలా మంచి టీంతో కలసి ఈ సినిమా చేస్తున్నారు. కంటెంట్ ప్రామెసింగ్ అండ్ ఫ్రెష్ గా వుంది. ఈవీవీ గారి ఆశీర్వాదం కూడా టీం అందరికీ వుంటుంది. తప్పకుండా సినిమా బ్లాక్ బస్టర్ కావాలని కోరుకుంటున్నాను' అన్నారు.

## మే 17న 'క్వీన్ ఆఫ్ మాసెస్' సత్యభామ



క్వీన్ ఆఫ్ మాసెస్ కాజల్ అగర్వాల్ లీడ్ రోల్‌లో నటిస్తున్న సత్యభామ సినిమా రిలీజ్ డేట్ ను అనౌన్స్ చేశారు మేకర్స్. మే 17న ఈ సినిమాను గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నట్లు ఇవాళ ప్రకటించారు. సత్యభామ సినిమాలో కాజల్ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ క్యారెక్టర్ లో నటిస్తోంది. నవీన్ చంద్ర అమరేందర్ అనే కీలక పాత్రను పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని అవురమ్ ఆర్ట్స్ పతాకంపై బాబీ తిక్క, శ్రీనివాస రావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు. మేజర్ చిత్ర దర్శకుడు శశికిరణ్ తిక్క సమర్పకులుగా వ్యవహరిస్తూ స్క్రీన్ ప్లే అందించారు. క్రైమ్ థ్రిల్లర్ కథతో దర్శకుడు సుమన్ చిక్కాల రూపొందించారు. సత్యభామ సినిమా రిలీజ్ డేట్ అనౌన్స్ మెంట్ కోసం డిజైన్ చేసిన వీడియో క్రియేటివ్ గా ఉంది. క్రైమ్ సీన్ నుంచి రికవరీ చేసిన గన్ విడి పార్ట్స్ లోడ్ చేసి కాజల్ షూట్ చేయగా..అది క్యాలెండర్ లో మే 17 డేట్ ను టార్గెట్ చేస్తూ దూసుకెళ్తుంది. మే 17న సత్యభామ సినిమా రిలీజ్ ను ఇలా ఇన్నోవేటివ్ గా అనౌన్స్ చేశారు మేకర్స్. ఈ సినిమా నుంచి ఇప్పటిదాకా రిలీజ్ చేసిన కంటెంట్ కు ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇప్పటికే క్రియేట్ అయిన బజ్ తో సత్యభామ సినిమా సూపర్ హిట్ అవుతుందనే అంచనాలు ఏర్పడుతున్నాయి.

## పూజా కార్యక్రమాలతో బ్యూటీ ప్రారంభం

డైరెక్టర్ మారుతి టీమ్ ప్రోడక్ట్ మరియు వానరా సెల్యూలాయిడ్ సంయుక్త నిర్మాణంలో రావు రమేష్ ప్రధాన పాత్రలో అంకిత్ కొయ్య, విశాఖ ధిమన్ హీరో హీరోయిన్లుగా బాల సుబ్రహ్మణ్యమ్ దర్శకత్వంలో ఎ.విజయ్ పాల్ రెడ్డి నిర్మాతగా ప్రకాష్ రౌతు ఎగ్జిక్యూటివ్



ప్రొడ్యూసర్ గా తెరకెక్కుతున్న చిత్రం బ్యూటీ. ఈ చిత్ర పూజా కార్యక్రమాలు హైదరాబాద్ లోని ఫిలింనగర్ దైవ సన్నిధానంలో జరిగాయి, దర్శకుడు మారుతి క్లాప్ కొట్టగా, మరో దర్శకుడు బుచ్చిబాబు కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ఈ కార్యక్రమంలో దర్శకులు వీర శంకర్, సుబ్బు మంగాదేవి, డార్లింగ్ స్వామి తదితరులు పాల్గొన్నారు. లవ్ అండ్ ఫ్యామిలీ ఎమోషనల్‌గా తెరకెక్కబోతున్న బ్యూటీ చిత్రం మే రెండు నుండి హైదరాబాద్ పరిసర పాంతాల్లో షూటింగ్ జరుపుకోనుంది. విజయ్ బుల్గానిన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాకు సిద్ధం మనోహర్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. మార్తాండ్ కె వెంకటేష్ ఈ చిత్రానికి ఎడిటర్‌గా వర్క్ చేస్తున్న ఈ సినిమాకు సురేష్ భీమగాని ఆర్ట్ డైరెక్టర్.

## స్టైలిష్ చైన్ చాటున శ్రద్ధ స్టన్నింగ్ షో



తెలుగు ఆడియన్స్ లో ఈమెకు స్పెషల్ ఫ్యాన్ బేస్ ఉన్న విషయం తెలిసిందే. యాక్టింగ్ కంటే తనదైన గ్లామర్ తో ప్రేక్షకులను ఫిదా చేసింది ఈ అమ్మడు. అల్లరి నరేష్ హీరోగా నటించిన సిద్ధూ ఫ్రమ్ శ్రీకాకుళం సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది శ్రద్ధాదాస్. ఈ చిత్రంతో కెరీర్ పరంగా భారీ సక్సెస్ అందుకోకపోయినా.. అందాల భామగా ప్రేక్షకుల గుండెల్లో చోటు సంపాదించుకుంది. ఆ తర్వాత ఆర్య-2తో పాపులర్ అయింది ఈ బ్యూటీ. అల్లు అర్జున్, సుకుమార్ కాంబినేషన్‌లో వచ్చిన ఆర్య సినిమా తర్వాత శ్రద్ధకు వరుస అవకాశాలు వచ్చాయి. కానీ స్టార్ హీరో యిన్ మాత్రం కాలేకపోయింది. ఈ సీని యర్ బ్యూటీ.. తెలుగు సినిమాలతో పాటు హిందీ చిత్రాల్లో కూడా మెరిసింది. లాహోర్, దిల్‌తో బచ్చా హై, తీన్ పహే లియా వంటి సినిమాల్లో నటించింది. ఇటీవల నిరీక్షణ మూవీతో అలరించిన శ్రద్ధ.. పారిజాత పర్వంతో తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. త్వరలో ఆ ఎ ం నటించిన తెలుగు సినిమా అర్థం విడుదల కానుంది. బెంగాలీ, కన్నడ, హిందీలో కూడా వరుసగా అవకాశాలు దక్కించుకుంటోంది. మరోవైపు వెబ్ సిరీసులతో కూడా దూసుకుపోతోంది శ్రద్ధా దాస్. ఓటీటీ ఫ్లాట్ ఫామ్స్ లో వరుసగా ఛాన్సులు కొట్టేస్తోంది. ఖాకీ బీహార్ ఛాప్టర్ వెబ్ సిరీస్ లో శ్రద్ధ పాత్రకు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇప్పటి వరకు దాదాపు 40కు పైగా చిత్రాల్లో యాక్ట్ చేసి అలరించింది శ్రద్ధా దాస్. పెళ్లి కోసం నరేష్ అల్లరి ఆవేదన.. ఇక సోషల్ మీడియాలో అయితే.. శ్రద్ధ రూటే వేరు. గ్లామర్ గేట్లు ఎత్తేసి నెటిజన్లను అలరిస్తుంటోంది. కుర్రకారుకు మైకం తెప్పించే స్టిల్స్ ను పోస్ట్ చేస్తుంటోంది. కెమెరా ముందు రొమాంటిక్ ఫోజు లిస్తూ సెగలు పుట్టిస్తుం టోంది. తన అందాలతో పరేషాన్ చేస్తుంటోంది. నెట్టింట ఎప్పుడూ శ్రద్ధ పిక్స్ వైరల్ అవుతూనే ఉంటాయి. తాజాగా మరోసారి గ్లామర్ ట్రీట్ ఇచ్చింది శ్రద్ధా దాస్. రెడ్‌బ్లౌజ్, లాంగ్ మిడ్డీలో దిగిన పిక్స్ షేర్ చేసింది.

## వీర ధీర శూరన్‌లో సిద్ధికీ

విలక్షణ నటుడు చియాన్ విక్రమ్ హీరోగా హెచ్.ఆర్.పిక్చర్స్ బ్యానర్పై ఎస్.యు.అరుణ్ కుమార్ దర్శకత్వంలో రియా శిబు నిర్మిస్తోన్న భారీ చిత్రం వీర ధీర శూరన్. విక్రమ్ 62వ చిత్రంగా తెరకెక్కుతోన్న ఈ సినిమా శరవేగంగా చిత్రీకరణను జరుపుకుంటోంది. విక్రమ్ బర్త్ డే సందర్భంగా విడుదల చేసిన టైటిల్ టీజర్కు ఎక్స్ట్రార్డినరీ రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాలో మలయాళ వెర్సటైల్ యాక్టర్ సిద్ధికీ కీలక పాత్రలో నటించబోతున్నారు. ఈ విషయాన్ని చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటిస్తూ ఆయన పోస్టర్ను విడుదల చేసింది. మలయాళ నటుడు సిద్ధికీ గురించి ప్రత్యేకమైన పరిచయం అక్కర్లేదు. తెలుగు, తమిళ, మలయాళ చిత్రాలతో పాటు పలు హిందీ చిత్రాల్లో నటించి మెప్పించారు. తెలుగులో అంతిమ తీర్పు, నా బంగారు తల్లి, అగ్ని నక్షత్రం వంటి చిత్రాల్లో మెప్పించారు. రీసెంట్గా విక్రమ్ పాత్రను రివీల్ చేస్తూ విడుదల చేసిన టైటిల్ టీజర్తో ప్రేక్షకుల్లో వీర ధీర శూరన్పై క్యూరియాసిటీ పెరిగింది.



## కాజల్ వయసు తగ్గిందే



గ్లామరస్ బ్యూటీగా తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును సొంతం చేసుకున్న కాజల్ అగర్వాల్ పెళ్లి తర్వాత సినిమాల విషయంలో చాలా డిఫరెంట్ గానే ఆలోచిస్తోంది. రెగ్యులర్ కమర్షియల్ సినిమాలు మాత్రమే కాకుండా మంచి కంటెంట్ ఉన్న లేడీ ఓరియంటెడ్ సినిమాలు చేయడానికి కూడా ఆమె ఆసక్తిని చూపిస్తోంది. చిన్న సినిమాలు పెద్ద సినిమాలు అని తేడా లేకుండా నటిగా తనను తాను సరికొత్తగా ప్రజెంట్ చేసుకుంటుంది. కాజల్ అగర్వాల్ సినిమాలు చేస్తున్నా చేయకపోయినా కూడా ఆమెకు ఉండే ఫ్యాన్ ఫాలోయింగ్ అయితే ఎప్పటికీ తగ్గలేదు. ముఖ్యంగా సోషల్ మీడియాలో ఎలాంటి పోస్ట్ పెట్టిన కూడా నిమిషాల్లోనే ట్రెండింగ్ లిస్టులో చేరిపోతాయి. ఇక ఆమె కాస్త గ్లామర్ టచ్ ఇచ్చినా కూడా కుర్రాళ్ళు ప్రేమతో కామెంట్ బాక్స్ ను నింపేస్తారు. ఇక రీసెంట్ గా ఈ బ్యూటీ ఆకాశం నుంచి దిగి వచ్చిన అందాల దేవతల తన గ్లామర్ తో ఎంతగానో అట్రాక్ట్ చేసింది. వైట్ క్రీమ్ కలర్ఫుల్ డ్రెస్ లో అమ్మడు గతంలో ఎప్పుడూ లేనంత అందంగా కనిపించింది. అంతేకాకుండా ఆమె వయసు కూడా కొంతవరకు తగ్గింది అంటూ నెటిజన్లు చాలా పాజిటివ్ గా కామెంట్స్ చేస్తున్నారు. ఇక కాజల్ అగర్వాల్ సినిమాల విషయానికి వస్తే కెరీర్ మొదట్లోనే అగ్ర హీరోలతో వరుసగా సినిమాలు చేసి తనకంటూ ఒక ప్రత్యేకమైన స్టార్ ఇమేజ్ ను క్రియేట్ చేసుకుంది. ముఖ్యంగా రెండు తరాల హీరోలతో కూడా ఆమె స్క్రీన్ షేర్ చేసుకోవడం విశేషం. కంటెంట్ బాగుంటే చాలు కాజల్ అగర్వాల్ రెమ్యునరేషన్ కూడా పెద్దగా పట్టించుకోకుండా పాత్రలో లీనమై నటిస్తూ ఉంటుంది. ఇక ఆమె అందానికి ఇండస్ట్రీలో చాలా రకాల క్యాప్షన్స్ అయితే ఉన్నాయి. ముఖ్యంగా చందమామ అనే ట్యాగ్ అభిమానులలో బలంగా స్థిరపడిపోయింది.

## విశ్వంభర మ్యాసీవ్ ఇంటర్వెల్ స్టంట్ సీక్వెన్స్






మెగాస్టార్ చిరంజీవి మాగ్నమ్ ఓపస్ 'విశ్వంభర'. వశిష్ట దర్శకత్వంలో ఫాంటసీ ప్రపంచంలోని కథాంశంతో అత్యాధునిక వీఎఫ్ఎక్స్తో రూపొందుతున్న ఈ చిత్రం సంక్రాంతికి విడుదలకు షెడ్యూల్ ప్రకారం జరుగుతోంది. యూవీ క్రియేషన్స్ అత్యంత భారీ బడ్జెట్తో నిర్మిస్తున్న ఈ చిత్రంలో చిరంజీవి సరసన త్రిష కృష్ణన్ కథానాయిక. ప్రస్తుతం టీమ్, టాలీవుడ్ ప్రముఖ ప్రొడక్షన్ డిజైనర్ ప్రకాష్ నిర్మించిన 54 అడుగుల హనుమాన్ విగ్రహంతో కూడిన హ్యూజ్ సెట్లో మ్యాసీవ్ స్టంట్ సీక్వెన్స్ను అత్యద్భుతంగా చిత్రీకరిస్తోంది. రామ్-లక్ష్మణ్ మాస్టర్స్ ఈ యాక్షన్ సీక్వెన్స్ ని పర్యవేక్షిస్తున్నారు. చిరంజీవి, ఫైటర్స్ మధ్య ఉత్కంఠభరితంగా రూపొందించిన ఈ ఫైట్తో ఇంటర్వెల్ బ్లాక్ బ్యాంగ్-ఆన్ కానుంది. ఈ సీక్వెన్స్ ఇండియన్ సినిమాలో మునుపెన్నడూ లేని విధంగా 26 వర్కింగ్ డేస్లో చిత్రీకరించబడింది. మెగాస్టార్ ఒక్క ఫైట్ సీక్వెన్స్ కోసం ఇన్ని వర్కింగ్ డేస్ కేటాయించడం ఇదే అత్యధికం. ఈ సీక్వెన్స్ షూటింగ్ నేటితో పూర్తవుతుంది. ఈ హైవోల్టేజ్ యూనిక్ యాక్షన్ బ్లాక్ అభిమానులు, మాసెస్‌ను థియేటర్లలో మెస్మరైజ్ చేయనుంది. విక్రమ్, వంశీ, ప్రమోద్ ఈ ఫాంటసీ యాక్షన్ అడ్వెంచర్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి సంగీతం అందించగా, ప్రముఖ డీవోపీ చోటా కె నాయుడు సినిమాటోగ్రాఫర్.

## కల్కి 2898 ఎడి లో అశ్వత్థామగా అమితాబ్ బచ్చన్



ఫిల్మ్ మేకర్ నాగ్ అశ్విన్ అప్ కమింగ్ మైథాలజీ సైన్స్ ఫిక్షన్ ఎపిక్ మాగ్నమ్ ఓపస్ 'కల్కి 2898 ఎడి' హ్యూజ్ బజ్ ని క్రియేట్ చేస్తోంది. 'కల్కి 2898 ఎడి'లో మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ పాత్రను అశ్వత్థామగా మధ్యప్రదేశ్లోని పవిత్ర నగరమైన నెమావార్లో మాసీవ్ ప్రొజెక్షన్ ద్వారా లాంచ్ చేశారు. అభిమానులు, స్థానికులు, మీడియా నుండి అపారమైన ప్రేమ, అద్భుతమైన స్పందన లభించింది. అమితాబ్ బచ్చన్ పాత్ర లాంచ్‌కు లొకేషన్గా నెమావర్ను ఎంచుకోవడం దాని ప్రాముఖ్యతను మరింత గొప్పగా చాటింది. ఎందుకంటే అశ్వత్థామ ఇప్పటికీ నెమవార్లో నడుస్తున్నాడని నమ్ముతారు. అమితాబ్ బచ్చన్ తన పాత్ర గ్లింప్స్ ని సోషల్ మీడియాలో షేర్ చేస్తూ అత్యాధునిక సాంకేతికతతో రూపొందిన ఈ చిత్రం మరెవ్వరికీ లేని అనుభవాన్ని తనకు పంచింది'అంటూ ట్వీట్ చేశారు. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, ప్రభాస్, దీపికా పదుకొణె, దిశా పటానీ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న కల్కి 2898 ఎడి గత సంవత్సరం శాన్ డియాగో కామిక్-కాన్లో గ్లింప్స్ ని లాంచ్ చేసి ప్రపంచవ్యాప్త ప్రశంసలు అందుకుంది.

## నా చెయ్యి పట్టుకోవే పాట విడుదల



వెర్సటైల్ ఆర్టిస్ట్ వరలక్ష్మి శరత్ కుమార్ ప్రధాన పాత్రలో నటించిన సినిమా 'శబరి'. ఈ చిత్రాన్ని మహర్షి కూండ్ల సమర్పణలో మహా మూవీస్ పతాకంపై మహేంద్రనాథ్ కూండ్ల నిర్మించారు. అనిల్ కాట్జ్ దర్శకుడు. తెలుగుతో పాటు తమిళ, మలయాళ, హిందీ, కన్నడ భాషల్లో మే 3న సినిమా విడుదల అవుతోంది. ఈ సందర్భంగా ప్రచార కార్యక్రమాలు ముమ్మ రం చేశారు. తాజాగా 'నా చెయ్యి పట్టుకోవే...' పాటను విడుదల చేశారు. 'శబరి'ని పాన్ ఇండియా రిలీజ్ చేస్తున్న విషయం ప్రేక్షకులకు తెలిసిందే. ఈ పాటను సైతం తెలుగుతో పాటు హిందీ, కన్నడ, తమిళం, మలయాళం... ఐదు భాషల్లో విడుదల చేశారు. 'శబరి'కి గోపీసుం దర్ సంగీతం అందిస్తున్నారు. ఆయన స్వరపరిచిన బాణీకి తెలుగులో రహమాన్ సాహిత్యం అందించారు. ఈ పాటను అమృాఎతా సురేష్ పాడారు. 'శబరి మ్యూజిక్' ఛానల్ ద్వారా సాంగ్ విడుదలైంది. వరలక్ష్మి శరత్ కుమార్, సినిమాలో ఆమె కుమార్తెగా నటించిన నివేక్ష మీద ఈ పాటను తెరకెక్కించారు. కొడైకెనాల్ కొండల్లో అందమైన ప్రదేశాల్లో ఈ పాట చిత్రీకరణ చేశారు. తల్లీ కూతుళ్లు ఇద్దరూ విహార యాత్రకు వెళ్లే సమయంలో పాట వస్తుందని విజువల్స్ చూస్తుంటే అర్థం అవుతోంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044